ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 335 పేజీలు : 10+4 వెల : 6.50


43 నగరాల నుంచి అయోధ్యకు నేరుగా రైళ్లు 3లో

మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన కాంగ్రెస్ 5లో






# 17 సీట్లపై కాంగ్రెస్ గురి

## 12కు తగ్గకుండా పార్లమెంటు సీట్లు గెలవాలని పిసిసి విస్తృత సమావేశంలో వ్యూహం

### తెలంగాణలో సోనియా పోటీ కోసం పిసిసి ఏకగ్రీవ తీర్మానం

### ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టుల భర్తీ

### 20 తర్వాత నుంచి క్షేత్ర స్థాయి పర్యటనల్లో పాల్గొంటా

### ఎన్నికల్లో బొర్లాపడి బొక్కలు విరిగినా బిఆర్ఎస్‌కు బుద్ధిరాలేదు

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవనాల నిర్మాణం కోసం స్థలం

### లోక్‌సభ ఎన్నికలపై టిపిసిసి సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి తదితరులు

**హైదరాబాద్, జనవరి 3,ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించే లక్ష్యంగా కసరత్తును ప్రారంభిందచింది. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది. బుధవారం గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నూతనంగా నియమితులైన ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ. ఏఐసిసి కార్యదర్శులు, మంత్రులు, ప్రదేశ్ ఎన్నికల, రాజకీయ వ్యవహారాల కమటీ సభ్యులు డిసిసి అధ్యక్షులు పార్టీ అనుబంధసంఘాల అధ్యక్షులు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అందరూ మద్దతు తెలిపారు. పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని అభినందిస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరితో సమన్వయంతో పనిచేసిన మానిక్‌రావ్‌ఠాక్రేను కూడా అభినందిస్తూ రెండో తీర్మానం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని రేవంత్ ఈ సందర్భంగా ప్రకటించారు. కనిష్టంగా 12 సీట్లపై గురి పెట్టాలని గరిష్ఠంగా 17 సీట్లు సాధించేలా కార్యచరణ ఉండాలని టిపిసిసి కీలక చర్చలు జరిపింది. కాంగ్రెస్ జిల్లా కార్యాలయా భవనాల నిర్మాణం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో స్థల సేకరణ చేయాలని పిసిసి నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో ఏఐసిసి సూచన మేరకు నిర్ణయం తీసుకోవాలని పిసిసి స్పష్టం చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బిఆర్ఎస్ విమర్శలను ధీటుగా ≫2



స్మితా సబర్వాల్, రాహుల్ బొజ్జా, వెంకటేశం, రఘునందన్‌రావు

# 26 మంది ఐఎఎస్‌ల బదిలీ

## మళ్లీ భారీగా మార్పులు

### ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సబర్వాల్

### నీటిపారుదల శాఖ కార్యదర్శిగా రాహుల్ బొజ్జా

### నలుగురు కలెక్టర్లకు స్థానచలనం, వెంకటేశంకు బిసి సంక్షేమం అదనం

### ప్రజావాణి నోడల్ అధికారిగా దివ్య, జిఎడిలోకి రఘునందన్‌రావు

### సిఎం కార్యదర్శిగా ఐఎఫ్ఎస్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** రాష్ట్రంలో మరో 26మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. గతప్రభుత్వంలో ముఖ్యమంత్రి కార్యదర్శితో పాటు నీటిపారుదల, ≫2



# ఐఎఎస్, ఐపిఎస్ కేటాయింపులపై క్యాట్ ఉత్తర్వులు కొట్టివేత

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** గడచిన కొన్నేళ్లుగా సాగుతున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల కేటాయింపుల వివాదాన్ని ఎట్టకేలకు హైకోర్టు పరిష్కరించింది. ఏడేళ్లుగా వాయిదాలపై వాయిదాలతో జరిగిన విచారణకు ముగింపు పలికింది. కేటాయింపులపై సెంట్రల్ అడ్మినిస్ట్రేవ్ ట్రిబ్యునల్ (క్యాట్) జారీ చేసిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఎపి,తెలంగాణ రాష్ట్రాల విభజన సందర్భంగా అఖిల భారత సర్వీసుల (ఎఐఎస్)ఉద్యోగుల కేటాయింపులపై కేంద్రం ఏర్పాటు చేసిన ప్రత్యూష్ ≫2

# కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరుగుతోంది..



బుధవారం తెలంగాణభవన్‌లో కెటిఆర్

### వారిచ్చిన వాగ్దానాలు '420'

### రాష్ట్ర హక్కుల కోసం కాంగ్రెస్, బిజెపిలు కొట్లాడలేవు

### ఎంపి సీట్లు గెలవకపోతే తెలంగాణ అనామకం

### ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేయలేకపోతే కాంగ్రెస్‌ను బొంద పెట్టడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీ సన్నాహక సమావేశాలను బిఆర్ఎస్ ప్రారంభించింది.తెలంగాణ భవన్‌లో బుధవారం ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో ప్రజలకు చెబుతామని స్పష్టంచేశారు. బిఆర్ఎస్ ఎంపీలు ≫2



బాధ్యతలు స్వీకరించిన బలరాం

# సింగరేణి అగ్రగామి

## ప్రభుత్వ సహకారంతో గనుల విస్తరణ

### బాధ్యతలు స్వీకరించిన సంస్థ కొత్త ఛైర్మన్ ఎన్. బలరాం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం బుధవారం సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామిగా సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్‌ను ≫2


## రాష్ట్రంలో రూ. 9,500 కోట్ల అమర్‌రాజా

# పెట్టుబడులు

### ఇవి, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు

### 4500 మందికి ఉద్యోగావకాశాలు

### సిఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ఛైర్మన్ గల్లా జయదేవ్ భేటీ



బుధవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన అమర్‌రాజా సంస్థ ఛైర్మన్ గల్లా జయదేవ్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో అమర్‌రాజా కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర్‌రాజా ఎనర్జీ, మొబలిటీ (గతంలో అమర్‌రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్‌బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టును నెలకొల్పబోతుంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి, పరిశ్రమల మంత్రి శ్రీదర్‌బాబు, గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో ≫2



# రైతు మెడకు 'తరుగు' కోత!

### రూ.900 కోట్ల మేర నష్టపోతున్న అన్నదాతలు

### బస్తాకు సగటున 2 కిలోల వరకూ కోత

### యద్దేచ్ఛగా పక్కదారి పడుతున్న ధాన్యం

### కేంద్రాల నిర్వహకులు, మిల్లర్ల కుమ్మక్కు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరులో కోత పెడుతుండడంతో దాదాపు 900 కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటి నుండి రైతుల దోపిడీ యద్దేచ్ఛగా కొనసాగుతోంది. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై ధాన్యం కొనుగోళ్లలో చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టుకుని ధాన్యాన్ని తీసుకురాగానే తేమ, తాలు, తప్ప పేరుతో తూకంలో కోత పెడుతున్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ఎకరానికి 2.33 టన్నుల చొప్పున లెక్కించినా రాష్ట్రం మొత్తం మీద 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. కాగా కొనుగోళ్ల ప్రారంభమైనప్పటి నుండి మిల్లర్లు, కేంద్రాల నిర్వహకులు ఏకమై దోపిడీకి శ్రీకారం చుట్టారు. ధాన్యం వచ్చిన తరువాత బస్తాకు 5 లేక 6 కిలోల ధాన్యాలు తాలు, తప్ప పేరుతో మిల్లర్లు తగ్గించి వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో బస్తాకు 3 నుండి 4 కిలోల వరకూ తరుగు పేరుతో కోత పెడుతున్నారు. ఇక మారుమూల ప్రాంతాల్లో అయితే ఈ దోపిడీకి అంతుపొంతూ లేకుండా పోతోందనే విమర్శలు ఉన్నాయి. ఈ లెక్కన రాష్ట్రం మొత్తం మీద సగటున బస్తాకు 4 నుండి 5 కిలోల వరకూ ధాన్యాన్ని తరుగు కింద తీసేసే మద్దతు ధర ప్రకారం సుమారు 900 కోట్ల రూపాయల మేర కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్ల పరం అయినట్లేనని లెక్క కడుతున్నారు. ఈ మేరకు నిర్వహకులు, రైస్ మిల్లర్లు అదనంగా లబ్ధి పొందుతుండగా, ఎండ, వాన లేకుండా ఇంటిల్లిపాతి కష్టించి పనిచేసి పండించిన రైతులు మాత్రం నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎందుకు ≫2

# డిస్కంలకు రూ.3 వేల కోట్ల రుణానికి గ్రీన్ సిగ్నల్

### గ్యారంటీ ఇచ్చేందుకు అంగీకరించిన రాష్ట్ర సర్కార్

### ఆదాయం, వ్యయం మధ్య నెల నెలా రూ.1,390 కోట్ల లోటు

7లో

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి



### కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్ /న్యూఢిల్లీ జనవరి3, ప్రభాతవార్త:** అల్పపీడనం కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. అరేబియా సముద్రంతో నెమ్మదిగా కదులుతూ వాయువ్యం వైపుగా వెళుతూ క్రమంగా మధ్య అరేబియా సముద్రం వైపు పయనిస్తున్న అల్పపీడనం బలమైన గాలులు వీచేలా చేస్తోంది. బంగ్లాదేశ్ వైపు నుండి బంగాళాఖాతం మీదుగా వచ్చే గాలులన్నింటినీ తనవైపును లాక్కుంటున్న ఈ అల్పపీడనం వాటిని తిరిగి భారత పశ్చిమం వైపు నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దక్షిణ రాష్ట్రాల్లోకి పంపుతోంది. ఫలితంగా ఈ రెండు రాష్ట్రాల్లోనూ చలి గాలులు బాగా పెరిగాయని భాత వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో గాలుల వేగం గంటకు 29 కిలోమీటర్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో గరిష్టంగా గంటకు 15 కిలో మీటర్లు, తెలంగాణలో 13 కిలో మీటర్ల మేర గాలులు వీచే చాన్స్ ఉంది. రాయలసీమతో పోల్చితే ≫2



బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో మర్యాద పూర్వకంగా భేటీ అయిన 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

## డిప్యూటీ సిఎం భట్టితో గిరీష్ సంఘీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి3:** వార్త దినపత్రిక సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ప్రజాభవన్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించారు.

# 17 సీట్లపై కాంగ్రెస్ గురి

≫ తిప్పికొట్టాలని రేవంత్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చెరుకు తోటల్లో పడిన అడవి పందుల్లా తెలంగాణను బిఆర్‌ఎస్ దోచుకుంది అని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో బోర్లాపడి బొక్కలు విరిగినా బిఆర్‌ఎస్‌కు బుద్ధిరాలేదు. నెల రోజులు గడవకముందే కాంగ్రెస్ హామిలపై పుస్తకాలు విడుదల చేస్తున్నారని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికలు అతి త్వరలో ఉన్నాయని ఇది కాంగ్రెస్ పార్టీకే కాదు దేశ సంక్షేమం కోసం అతి ముఖ్యమైన ఎన్నిక అని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో 17కు తగ్గకుండా ఎంపి సీట్లు పొందేలా ప్రతి బూత్ లెవల్ కార్యకర్త నుంచి నా వరకు అందరం ఒక జట్టుగా ఒకే ఆలోచనతో పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కనిష్ఠంగా 12 సీట్లు ఎలాగైనా పొందాలని ఆయన లక్ష్యం నిర్దేశించారు. ఈనెల 8న, ఐదు జిల్లాలు, 9న ఐదు జిల్లాల నేతలతో సమీక్ష చేస్తానని ఆయన తెలిపారు. ఈనెల 10 నుంచి 12 వరకు పార్లమెంట్ ఇంచార్జీలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామని ఆయన కార్యాచరణను ప్రకటించారు. జనవరి 20 తరువాత నుంచి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.రాబోయే ఎన్నికలలో సోనియాగాంధీ తెలంగాణలో పోటీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపై సిఎం రేవంత్ విమర్శలు చేశారు. కిషన్‌రెడ్డికి ఆదాయం తగ్గినట్లు ఉందని, అందుకే కాళేశ్వరంపై సిబిఐ ఎంక్వయిరీ కోరుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాడు తాను స్వయంగా సిబిఐ ఎంక్వయిరీ కోరినప్పుడు ఏం చేశారని దుయ్యబట్టారు. దొంగను గజదొంగకు పట్టించాలని కిషన్‌రెడ్డి అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అవినీతిపై తాము జ్యుడీషియల్ విచారణ చేసి తీరుతామని స్పష్టం చేశారు. బిజెపి,బిఆర్ఎస్ తోడు దొంగలు ఇద్దరూ కలిసి కాళేశ్వరం పేరుతో దోచుకున్నారని, పాలమూరు ఎత్తిపోతలకు అన్యాయం చేశారని ఆరోపించారు.

**-టీమ్‌వర్క్ కార్యాచరణతో లోక్‌సభ ఎన్నికల్లో విజయం: దీపాదాస్‌మున్షీ**

తెలంగాణలో బోగస్‌ఓట్లు అధికంగా ఉన్నాయని వాటిని గుర్తించి తొలగించేందుకు బూత్ లెవల్ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధతీసుకొనేలా ప్రోత్సహించాలని ఏఐసిసి రాష్ట్రఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. బుధవారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు గెలుచుకొనే అవకాశాలు వున్నాయని బూత్ లెవల్ కార్యకర్తతో పాటు శాసనసభ్యులు అసెంబ్లీ ఇంచార్జీలు మండల ప్రసిడెంట్స్ ఇతర సంస్థాగత నిర్మాణ నాయకులు ఒక టీమ్‌వర్క్‌గా పనిచేయాలని ఆమె ఉద్బోదించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుండటంతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతోంది అని ఆమె అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మరింత ఎక్కువ శ్రమించాలని ఆమె కోరారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మనం తెలంగాణ ఇస్తూ నిర్ణయం ఇచ్చారని అన్నారు. తెలంగాణ ప్రజల సుదీర్ఘ ఆకాంక్షలను మనం నెరవేర్చాము అని ఆమె చెప్పారు. తెలంగాణలో గత పదేళ్ళుగా కార్యకర్తలు అనేక కష్టనష్టాలకు గురైనారని కార్యకర్తను అలక్ష్యం చేయవద్దని ఆమె రేవంత్ ప్రభుత్వానికి హితవు చెప్పారు.

## వ్యతిరేకత పెరుగుతోంది..

≫ గెలువకపోతే పార్లమెంట్‌లో తెలంగాణ అనే పేరు అనామకంగా అవుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు 420 అని తెలిపారు. వాళ్లు యూత్ డిక్లరేషన్, ఎస్సీ డిక్లరేషన్‌లలో ఏమి చెప్పారో తదితర విషయాలతో కూడిన' కాంగ్రెస్ 420 హామీలు' అనే పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని విడుదల చేశారు. తెలంగాణ బలం... తెలంగాణ గళం...తెలంగాణ దళం పార్లమెంట్‌లో ఉండాలి అంటే... తెలంగాణ అన్న మాట ధైర్యంగా ఉచ్చరించబడాలంటే తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసరమైతే నిలబడాలని, కేంద్ర ప్రభుత్వంతో కలబడాలంటే అది సాధ్యమయ్యేది బిఆర్‌ఎస్‌కేనని తెలిపారు. కాంగ్రెస్,బిజెపి ఎంత మాత్రంకాదని, తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష కాదని బిఆర్ఎస్ అని తెలిపారు. బంగాల్ అనగానే గుర్తుకు వచ్చేది మమతా బెనర్జీ, తమిళనాడు అనగానే గుర్తుకు వచ్చేది డిఎంకె స్టాలిన్, లేదంటే అన్నా డిఎంకె పార్టీ గుర్తుకు వస్తుందని, ఏపీ అంటే గుర్తుకు వచ్చేది జగన్, చంద్రబాబునాయుడు అక్కడ రెండు పార్టీలదే అక్కడ ప్రభావం ఉన్నదని, ఒడిశా అనగానే గుర్తుకు వచేనచది నవీన్ పట్నాయక్,బిహార్ అంటే గుర్తుకు వచ్చేది నితీశ్‌కుమార్, తేజస్వీయాదవ్, మహారాష్ట్ర అనగానే గుర్తుకు వచ్చేది శరద్ పవార్,ఉద్ధవ్ ఠాక్రే, తెలంగాణ అంటే గుర్తుకు వచ్చేది భారత దేశమంతా వెంటనే స్ఫురించే పేరు,గుర్తుకువచ్చే రూపం కెసిఆర్,బిఆర్ ఎస్ అని తెలిపారు. తెలంగాణ గురించి పార్లమెంట్‌లో రాహుల్,మోదీ ఎప్పుడైనా మాట్లాడారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ డిమాండ్లను కాంగ్రెస్,బిజెపి ఎంపీలు ఎప్పుడూ ప్రస్తావించలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎంపీలు లేకపోతే తెలంగాణ అనే పదమే మాయం అయ్యే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:220 | DAY - KUIL SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 637739 | 1st Prize Rs.100000/- 247265 |
| 2nd Prize Rs.7000/- 23185 | 2nd Prize Rs.7000/- 74184 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04289 04639 10084 11258 12214 | 06789 19725 20962 31794 33276 |
| 30594 52517 71744 73821 89000 | 41401 49242 68543 69646 74049 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3658 3989 5223 5571 6697 7260 7426 | 0292 1133 1385 2361 5091 5764 6266 |
| 8639 8977 9141 | 6532 7229 9773 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0467 0570 2687 4690 4734 5692 6265 | 0329 0339 1543 2008 2256 2818 2890 |
| 6281 8182 9407 | 3085 3307 6118 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1893 3153 4843 5944 7927 9269 | 0031 1772 3128 4859 5853 7430 9113 |
| 0079 1979 3245 4910 6033 7953 9273 | 0174 1942 3407 4875 5854 7531 9146 |
| 0136 2195 3315 5334 6071 8253 9370 | 0299 1994 3520 4949 5933 7634 9149 |
| 0161 2301 3323 5408 6297 8321 9433 | 0307 2042 3554 5120 6041 7689 9150 |
| 0354 2321 3415 5460 6448 8638 9587 | 0338 2098 3640 5209 6042 7735 9183 |
| 0491 2398 3636 5465 6586 8668 9664 | 0433 2260 3647 5251 6104 8119 9376 |
| 0607 2452 3638 5466 6824 8732 9742 | 0462 2342 3827 5284 6253 8359 9483 |
| 0741 2459 3685 5569 7067 8839 9812 | 0615 2404 3890 5302 6386 8384 9565 |
| 0913 2466 3696 5576 7221 8845 9898 | 0701 2545 4048 5308 6645 8580 9844 |
| 0933 2607 3867 5604 7244 8895 9954 | 0942 2632 4145 5339 6718 8581 9922 |
| 0978 2673 4120 5608 7425 8909 | 0983 2636 4262 5356 6969 8720 |
| 1030 2765 4155 5640 7471 8974 | 1018 2960 4306 5414 7020 8739 |
| 1305 2818 4157 5708 7578 9107 | 1306 2964 4327 5562 7033 8755 |
| 1374 2889 4214 5846 7654 9110 | 1442 3008 4571 5608 7064 8883 |
| 1836 2964 4809 5916 7867 9264 | 1655 3045 4734 5797 7253 8922 |

| ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:220 | DAY - DEAR SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 142171 | 1st Prize Rs.100000/- 475572 |
| 2nd Prize Rs.7000/- 30637 | 2nd Prize Rs.7000/- 62364 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04911 09854 21889 35037 43485 | 29394 30756 37589 39379 41337 |
| 54945 67853 79618 82210 89946 | 62965 88087 90003 90514 96623 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1732 2918 4247 4501 5470 6261 6405 | 0973 2919 4758 7195 7854 7880 8649 |
| 6908 7767 9595 | 8761 9845 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1878 3184 4349 4609 5158 5773 6318 | 3849 4122 5210 5755 6087 6565 6780 |
| 6818 7019 7930 | 6790 6946 9841 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1139 2573 3993 5190 6726 8375 | 0291 1224 2762 4721 6166 7675 8875 |
| 0184 1453 2625 4253 5257 6762 8460 | 0372 1352 2869 4786 6213 7709 8974 |
| 0236 1570 2881 4324 5386 6777 8548 | 0372 1375 2871 4879 6246 7721 9207 |
| 0248 1639 2898 4387 5438 6813 8658 | 0374 1467 2876 5231 6272 7901 9553 |
| 0341 1655 2961 4413 5594 6855 8804 | 0386 1509 2903 5358 6458 7917 9587 |
| 0396 1684 2970 4446 5754 6872 9025 | 0411 1836 3531 5385 6591 7943 9680 |
| 0448 1688 3038 4545 6046 6961 9315 | 0598 1859 3532 5390 6593 8115 9777 |
| 0512 1777 3069 4702 6091 7226 9560 | 0612 1907 3610 5467 6769 8159 9870 |
| 0612 2109 3284 4724 6287 7261 9808 | 0630 1938 3924 5615 6909 8328 9930 |
| 0617 2327 3466 4760 6297 7320 9908 | 0685 2008 3943 5644 6949 8609 9966 |
| 0630 2349 3544 4930 6412 7322 | 0752 2211 3993 5651 7181 8625 |
| 0849 2402 3607 4965 6451 7746 | 0767 2240 4157 5719 7280 8667 |
| 1029 2460 3740 4973 6522 7961 | 0803 2293 4302 5923 7595 8748 |
| 1066 2488 3929 5003 6653 8178 | 0913 2360 4371 5987 7596 8786 |
| 1091 2532 3967 5137 6673 8183 | 1183 2735 4398 6122 7612 8830 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:220 | DAY - VAIRAM SERIES Dr No:79 |
| 1st Prize Rs.100000/- 754234 | 1st Prize Rs.50000/- 984601 |
| 2nd Prize Rs.7000/- 43323 | 2nd Prize Rs.7000/- 88990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00063 03054 11749 14949 22191 | 10492 27592 42682 52414 55601 |
| 45594 46962 82043 89681 98523 | 68087 74812 88292 96593 97473 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0525 1065 1190 2374 2534 3938 4382 | 0013 0585 1233 1814 4227 4642 5109 |
| 5144 6133 9353 | 5731 6321 6499 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0854 0868 1000 1679 3095 3273 3296 | 0758 3267 5425 5677 7243 7342 8372 |
| 5550 5969 6094 | 8477 8479 8840 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1465 3407 5054 5919 7805 9011 | 0010 1907 4290 5496 6840 8396 9421 |
| 0051 1560 3409 5110 5997 7885 9315 | 0090 1915 4313 5576 6902 8416 9441 |
| 0149 1741 3632 5160 6129 7913 9398 | 0182 2031 4414 5603 7143 8426 9499 |
| 0267 1883 3676 5188 6280 8100 9403 | 0302 2275 4423 5674 7170 8442 9609 |
| 0277 1897 3769 5238 6393 8102 9488 | 0372 2696 4453 5787 7272 8510 9610 |
| 0420 1957 3808 5245 6395 8116 9518 | 0573 2741 4457 5893 7281 8636 9634 |
| 0446 2138 3956 5299 6503 8173 9860 | 0866 2852 4563 5911 7442 8690 9651 |
| 0621 2327 4011 5305 6538 8189 9885 | 0947 2906 4631 5970 7637 8775 9720 |
| 0644 2505 4278 5560 6576 8408 9886 | 1190 3131 4712 6190 7906 8887 9858 |
| 0793 2530 4298 5562 6605 8431 9999 | 1242 3149 4792 6311 7911 8904 9955 |
| 0858 2605 4735 5630 6898 8531 | 1364 3332 4797 6420 7937 8911 |
| 0890 2657 4794 5638 7038 8555 | 1481 3351 5002 6496 8040 9084 |
| 0910 2748 4929 5878 7221 8579 | 1601 3377 5240 6588 8206 9101 |
| 1116 3218 4948 5905 7388 8663 | 1825 3584 5270 6691 8233 9148 |
| 1289 3358 5035 5906 7752 8671 | 1845 4011 5335 6796 8235 9212 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:220 | DAY - MANI SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 551393 | 1st Prize Rs.50000/- 351416 |
| 2nd Prize Rs.7000/- 90263 | 2nd Prize Rs.7000/- 10979 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01068 03493 03753 14137 56417 | 00148 12614 17604 19172 40815 |
| 75423 86734 86809 87086 95702 | 41138 75581 77346 85183 97478 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0244 3397 4338 4463 4574 6588 8547 | 0856 2095 2663 3197 4174 4966 6295 |
| 8902 9131 9972 | 6393 7716 8517 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1757 3225 3476 4278 4568 4783 5574 | 1307 2892 4578 5661 5713 5920 8224 |
| 5742 6389 9430 | 8447 8879 9220 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1772 3295 5024 6172 7694 9165 | 0091 1220 2863 4024 5822 7235 8658 |
| 0259 1832 3538 5086 6181 7736 9283 | 0265 1362 2945 4374 5946 7273 8704 |
| 0299 1975 3965 5151 6313 7809 9406 | 0401 1447 2968 4421 5953 7430 9144 |
| 0343 2050 3970 5164 6360 7962 9427 | 0623 1465 3116 4433 5996 7448 9409 |
| 0387 2183 4060 5206 6533 7977 9438 | 0634 1514 3139 4442 6098 7750 9430 |
| 0409 2211 4108 5240 6790 8016 9539 | 0729 1529 3157 4476 6228 7752 9432 |
| 0416 2287 4159 5272 6852 8049 9570 | 0743 1626 3182 4626 6276 7760 9480 |
| 0527 2291 4394 5419 6865 8067 9619 | 0827 1698 3193 4662 6642 7850 9558 |
| 1002 2640 4407 5431 6867 8069 9759 | 0850 1904 3547 4682 6689 7893 9862 |
| 1024 2714 4427 5575 6965 8079 9921 | 0876 1927 3811 4928 6756 7930 9977 |
| 1065 2864 4523 5585 7193 8702 | 0902 1937 3820 4993 6792 8035 |
| 1125 2943 4548 5618 7236 8880 | 1037 2194 3905 5244 6821 8266 |
| 1182 3106 4580 5681 7267 8976 | 1072 2320 3920 5423 6915 8271 |
| 1394 3223 4582 5976 7547 9107 | 1083 2423 3932 5732 7070 8462 |
| 1612 3242 5013 5981 7692 9133 | 1124 2752 4014 5779 7144 8475 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:220 | DAY - VISHNU SERIES Dr No:220 |
| 1st Prize Rs.50000/- 882617 | 1st Prize Rs.50000/- 153444 |
| 2nd Prize Rs.7000/- 63314 | 2nd Prize Rs.7000/- 38143 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05683 06358 17523 27231 31520 | 16603 24212 36374 43005 59964 |
| 42132 48771 54152 74335 90492 | 63813 66699 70542 83969 87003 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0631 0651 0807 1825 2614 3948 5022 | 4601 4619 5240 5409 5949 6261 6304 |
| 8189 9303 9749 | 6519 7106 7740 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0439 1221 1863 3504 4315 5119 6192 | 0089 0588 1209 3747 4892 4963 7631 |
| 8387 9506 9899 | 8445 8600 9377 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1592 2731 4098 5607 7281 9205 | 0051 2516 3821 5536 6376 7776 8753 |
| 0253 1640 2736 4115 5962 7336 9234 | 0093 2534 3836 5589 6564 7920 8803 |
| 0255 1674 2766 4426 5974 7399 9260 | 0174 2570 4144 5647 6641 8086 8956 |
| 0301 1707 2959 4489 6033 7439 9331 | 0192 2601 4277 5679 6734 8089 8999 |
| 0401 1751 2993 4599 6085 7583 9408 | 0252 2643 4746 5720 6851 8114 9138 |
| 0601 1808 3018 4652 6188 7759 9435 | 0294 2669 4821 5793 6856 8174 9218 |
| 0646 1839 3033 4705 6262 7788 9460 | 0491 3133 4849 5806 7045 8226 9258 |
| 0722 2166 3134 4756 6300 7837 9575 | 0531 3170 4866 5812 7233 8324 9474 |
| 0723 2174 3304 4963 6422 8468 9854 | 0578 3340 4974 5835 7317 8475 9502 |
| 0940 2213 3315 5029 6507 8511 9995 | 0794 3532 5089 5839 7381 8522 9882 |
| 1024 2299 3334 5100 6718 8590 | 1318 3625 5226 5885 7529 8527 |
| 1137 2388 3443 5305 6827 8591 | 1888 3674 5254 6014 7625 8547 |
| 1165 2552 3643 5370 6837 8883 | 2188 3724 5313 6122 7628 8561 |
| 1324 2569 3794 5376 7229 8903 | 2381 3752 5354 6166 7685 8625 |
| 1516 2634 4018 5602 7263 9053 | 2423 3782 5518 6362 7738 8679 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:03/01/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:220 | DAY - LION SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 574343 | 1st Prize Rs.50000/- 638855 |
| 2nd Prize Rs.7000/- 96550 | 2nd Prize Rs.7000/- 73802 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17513 28441 39366 41458 52986 | 16394 16581 27724 38249 49956 |
| 63370 74954 85270 85831 96441 | 51670 62980 73217 84231 84905 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0395 0517 2644 2728 3488 4153 5076 | 0319 1105 2327 2825 3475 3792 6527 |
| 6372 8753 8790 | 7998 9781 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1012 2310 4265 4765 4953 5484 5700 | 0171 1118 2745 3587 4127 5238 5361 |
| 5923 7862 9158 | 7340 7741 8293 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 2087 3073 4412 5505 7104 9070 | 0105 1747 3397 4683 6913 7771 9071 |
| 0141 2191 3082 4431 5600 7112 9122 | 0118 1974 3410 4798 6956 7805 9152 |
| 0146 2386 3408 4505 5672 7245 9172 | 0259 2022 3481 4859 7174 7993 9222 |
| 0282 2416 3551 4540 5771 7430 9337 | 0411 2071 3700 5065 7196 8035 9486 |
| 0482 2430 3599 4632 5826 7526 9347 | 0447 2197 3775 5108 7216 8061 9526 |
| 0569 2469 3614 4702 5925 7670 9372 | 0520 2237 3780 5367 7266 8233 9551 |
| 0656 2534 3826 4947 6523 7680 9497 | 0854 2380 3913 5402 7311 8465 9604 |
| 0734 2595 3839 4989 6671 7762 9649 | 0957 2446 4117 5460 7394 8696 9675 |
| 0739 2732 3956 5034 6684 7942 9727 | 1107 2504 4133 5587 7461 8702 9685 |
| 0852 2877 4047 5046 6693 8105 9742 | 1177 2518 4247 5831 7535 8710 9886 |
| 0887 2916 4067 5069 6772 8357 | 1393 2609 4399 5846 7549 8742 |
| 0971 2984 4127 5122 6784 8591 | 1456 2713 4447 5974 7671 8877 |
| 1085 2987 4296 5368 6813 8657 | 1494 2741 4455 6084 7683 8922 |
| 1754 3022 4329 5388 6828 8748 | 1542 2999 4500 6284 7695 8967 |
| 1786 3051 4345 5479 7088 8788 | 1632 3252 4641 6627 7736 9040 |

# రూ.9,500 కోట్ల అమర్‌రాజా పెట్టుబడులు

≫ చర్చించారు. అమర్‌రాజా ఎనర్జీ, మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి, పారిశ్రామిక, ఆటోమోటీవ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలతో అతిపెద్ద కంపెనీగా ఉంది. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశ పెట్టేందుకు మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్డ్ కెమిస్ట్రీసెల్ లిథియం-ఆయాన్ బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్కు, బ్యాటరీ ఫ్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్‌లోని ఇ పాజిటీవ్ ఎనర్జీ ల్యాబ్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9500కోట్లు పెట్టుబడులకు కంపెనీ ముందుకు వచ్చింది. దాదాపు 4500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర్‌రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్‌గిగా ఫ్యాక్టరీ, ఫ్యాక్ అసెంబ్లీ, ఇ పాజిటీవ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్ర అత్యంత ప్రాధాన్యతతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర్‌రాజా ఎనర్జీ, మొబిలిటీ ఛైర్మన్, ఎండి జయదేవ్‌గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# 26 మంది ఐఎఎస్‌ల బదలీ

≫ పంచాయతీరాజ్ శాఖల ముఖ్యకార్యదర్శిగా కీలక బాధ్యతలు పోషించిన స్మితా సభర్వాల్‌ను ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర ఆర్థిక సంస్థ సభ్య కార్యదర్శిగా నియమించింది. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వీసీ,ఎండీ జి.చంద్రశేఖర్‌రెడ్డిని సిఎం కార్యదర్శిగా నియమించారు. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కుమార్తె,టిఎస్ ఫుడ్స్ ఎండీ ఎస్.సంగీత సత్యనారాయణను ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖలో జాయింట్ ఐజీగా ఉన్న వేముల శ్రీనివాసులు సిఎం ఓఎస్డీగా నియమితులయ్యారు. బిఎండీ ఎక్కాను ఎంసీహెచ్ఆర్డీ అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతల నుంచి బదిలీ చేసి గనులు, భూగర్భ వనరుల శాఖ ముఖ్యకార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. కార్మిక శాఖ కమిషనర్‌గా ఉన్న అహ్మద్ నదీం ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఇంతకు ముందు వరకు ఇక్కడ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అదనపు బాధ్యతలు నిర్వహించారు. జిఏడీ కార్యదర్శిగా ఉన్న రాహుల్ బొజ్జా సాగునీటి పారుదల శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌ను బదిలీ చేసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డి.దివ్యకు మున్సిపల్ శాఖ డైరెక్టర్‌తో పాటు ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా బాధ్యతలు కేటాయించారు. నల్లగొండ కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రంగారెడ్డి కలెక్టర్‌గా ఇటీవల బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వని భారతీ హోళీకేరిని పురావస్తు శాఖ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. మహబూబాబాద్ కలెక్టర్ కె.శశాంకను రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. కేంద్ర సర్వీసుల్లో డిప్యూటేషన్ నుంచి వచ్చిన అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. పోస్టింగ్ కోసం వేచి ఉన్న చిట్టె లక్ష్మీని రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమితులయ్యారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా ఉన్న ఎస్.కృష్ణ ఆదిత్య కార్మిక శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మైనారిటీ గురుకులాల కార్యదర్శి షఫీయుల్లాను బదిలీ చేసిన ప్రభుత్వం ఆ స్థానంలో పంచాయతీరాజ్ సంయుక్త కార్యదర్శి అయిషా మస్రత్ ఖానన్‌ను నియమించింది. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. టిఎస్‌పిఎస్సీ పరీక్ష విభాగం కంట్రోలర్ బి.ఎం.సంతోష్‌ను జోగులాంబ గద్వాల కలెక్టర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం చూస్తున్న అభిలాష అభినవ్‌ను జిహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల నియమించిన పి.ఖదీరవన్‌ను హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశంకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు. పంచాయతీ,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావుకు జిఏడీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీశాఖ అదనపు కార్యదర్శి ఎం.ప్రశాంతికి ఆయుష్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి డి.కృష్ణ భాష్కర్‌కు ఆర్థిక,ప్రణాళిక శాఖల ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించాఉరు. ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్ టిఎస్ఎంఐడిసి ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి ఎం.హరితకు సహకార శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించింది. జిహెచ్ఎంసీ అదనపు కమిషనర్ జె.శంకరయ్యను రాష్ట్ర సాంకేతిక సర్వీసులు ఎండీగా ప్రభుత్వం నియమించింది.



బుధవారం లక్షద్వీప్‌లో విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందజేస్తున్న ప్రధాని మోడీ

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

≫ ఉత్తరాంధ్ర, కోస్తాలో గాలుల వేగం తక్కువగా ఉంటుంది. అలాగే దక్షిణ తెలంగాణలో కంటే ఉత్తర తెలంగాణలో గాలుల వేగం తక్కువగా ఉంటుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే దిగువకు పడిపోతున్నాయి. ఉత్తర, ఈశాన్య దిశల నుండి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 10 నుండి 15 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.

**ఉత్తరాదిలో మైనస్ డిగ్రీలు..** ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తోంది. తెల్లవారుఝామునుంచే విపరీతంగా మంచుకురుస్తుండటంతోప్రజలు చలిమంటలతోనే కాలక్షేపంచేస్తున్నారు. మంచుకారణంగా కొన్ని రాష్ట్రాల హైవేలపై రాకపోకలు తెలియక ఘోర ప్రమాదాలుసైతం చోటుచేసుకుంటున్నాయి. తాజాగా దేశరాజధాని ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చలి వణికిస్తోంది. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలతో మధ్యాహ్నం 12 గంటలు దాటినా కూడా చలి ఛాయలు తగ్గడంలేదు. దీనితోప్రజలు ఇళ్లకేపరిమితం అయిపోతున్నారు.

## ఐఎఎస్, ఐపిఎస్ కేటాయింపులపై క్యాట్ ఉత్తర్వులు కొట్టివేత

≫ సిన్హా కమిటీ సిఫార్సుల మేరకే కేటాయింపులు జరగాలని బుధవారం తుది తీర్పు వెలువరించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ అభినందకుమార్ షావిలీ, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం తీర్పు ప్రకటించింది. అధికారుల అభ్యంతరాలు , అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని తీర్పులో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ (డిఓపిటి ) 14 మంది సివిల్ సర్వీసెస్‌కు చెందిన అధికారులను ఇరు రాష్ట్రాలకు కేటాయించింది. డిఓపిటి ఉత్తర్వులను సవాల్ చేస్తూ అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ అధికారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ 2016 లో డిఓపిటి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా తెలంగాణ సిఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్‌ను ఎపికి వెళ్లాలని ఆదేశిస్తూ ఏడాది క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు సోమేష్‌కుమార్ ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత విఆర్ఎస్ తీసుకున్నారు. మిగతా 13 మంది అధికారుల కేటాయింపుల బ్యాచ్ పిటిషన్లపై సుదీర్ఘ వాదనలు విన్న న్యాయస్థానం తుది తీర్పు ప్రకటించింది. ఏడు సంవత్సరాలుగా కొనసాగుతున్న విచారణకు ముగింపు పలికింది. క్యాట్ ఉత్తర్వులను కొట్టివేసింది. ఎఐఎస్ అధికారుల కేటాయింపు అధికారం డిఓపిటిదేనని తేల్చిచెప్పింది. డిఓపిటి, అధికారులు ఏంచేయాలో తీర్పులో వెలువరించింది. క్యాడర్ కేటాయింపుపై అధికారులు కేంద్రానికి తమ వినతిని సమర్పించాలి.అవసరమైతే అధికారులు కోర్టును ఆశ్రయించే వెసులుబాటును కల్పించింది. ఒక్కో అధికారి వినతిని కేంద్రం విడివిడిగా పరిశీలించాలి. 10 సంవత్సరాల సీనియారిటీని గుర్తించాలి. అవసరమైతే న్యాయపరంగా కోర్టుకు వెళ్లే వెసులుబాటును కల్పించింది. ఉద్యోగుల సర్వీసు, సీనియారిటితో పాటు స్థానికతను కూడా పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని డిఓపిటికి సూచించింది. అంతేగాక వివాదం పరిష్కారమయ్యే వరకు ప్రస్తుతం పనిచేస్తున్న రాష్ట్రాలలోనే అధికారులను కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. ఐఎఎస్ అధికారులు రోనాల్డ్ రోస్, ప్రశాంతి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, హరికిరణ్, శ్రీజ, శివశంకర్, అనంతరాములు ,ఐపిఎస్ అధికారులు అంజనీకుమార్,అభిలాష్ బిస్త్,సంతోష్ మెహ్రా, రంగనాథ్, అభిషేక్ మహంతి ఈ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 04-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి రా.10.05, హస్త సా.5.33
వ.రా.2.18-4.03, దు.ఉ.10.28-11.12
2) మ.2.55-3.39
శుభసమయం లేదు, ఉత్తరాషాఢ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృషభం :** సంతానం నూతన ఉద్యోగ విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కర్కాటకం :** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం :** వృత్తి,వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు, చికాకులు తొలగిపోతాయి. వస్తులాభం.

**కన్య :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల :** సంతానం చేసే నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** విద్యార్థులు సాంకేతిక విద్యావకాశాలు పటందుతారు. ఇంటాబయటా మీదే పైచేయి.

**ధనుస్సు :** వివాహ ప్రయత్నాలు కొంతవరకు కలిసివస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## 'తరుగు' కోత!

≫ ఇవ్వాలని ఎవరైనా రైతులు అడిగితే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాలు, మట్టిబెడ్డలు, తేమ ఉన్నాయని తిరస్కరిస్తున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం ఉన్నా మద్దతు ధరలు ఇవ్వకుండా వాటిల్లో కోత పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాగా గతంలో వరి కోతలు, కుప్పలు, నూర్పిడులు కూలీలు చేయడంతో ధాన్యంలో తాలు, మట్టిబెడ్డలు వంటివి ఉండేవి. అయితే కొన్నేళ్లుగా కూలీల కొరతతో పాటు, వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది. ఈ విధంగా ప్రస్తుతం రాష్ట్రం మొత్తం మీద వరి కోతలను యంత్రాలతో చేస్తుండడంతో ధాన్యంలోకి మట్టి బెడ్డలు వచ్చే అవకాశం ఎంత మాత్రం లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. దీనికి తగినట్లుగా ధాన్యంలో తాలు గింజలు లేకుండా ఉండేందుకుగాను భారీ ఫ్యాన్లతో తూర్పార పడుతున్నారు. ఇందుకుగాను గంటకు 2 వేల రూపాయల చొప్పున కిరాయిని సైతం రైతులు చెల్లిస్తున్నారు. అలాగే తూర్పారబెట్టే మనుషులకు గంటకు 250 రూపాయల చొప్పున చెల్లించి ధాన్యంలో మట్టి బెడ్డలు, తాలు గింజలు, నాణ్యత లేని గింజలు లేకుండా జాగ్రత్తలు పడి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తుండగా, అక్కడ అన్యాయంగా రైతులను దోపిడీ చేస్తున్నారని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళితే అందులో తేమ ఉందని తిరస్కరిస్తున్నారు. దీంతో సంబంధిత రైతులు మళ్లీ అక్కడే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఈ విధంగా ధాన్యాన్ని అమ్ముకోవాలంటే కోట్లాది రూపాయలను నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి అగ్రగామి

≫ మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికి గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గ కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనుకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరాం తెలిపారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

# ప్రధాని మోడీ పాలనలో ఆర్థిక స్వావలంబన సాధించిన భారత్

## ప్రపంచంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా నిలిచిన దేశం: కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



మేడ్చల్ మండలంలోని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్‌ను బుధవారం పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**మేడ్చల్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్థపాలన ఫలితంగానే బలమైన 5వ ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా నేడు భారత్ దేశం నిలిచిందని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. మేడ్చల్ జిల్లాలోని రావల్‌కోల్, సైదోనిగడ్డ తండాలో బుధవారం నిర్వహించిన వికసిత భారత సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని వీక్షించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, ప్రతి పేద వాడికి ఆర్థికమైన ఫలాలు అందాలన్నదే కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన పలు అనూహ్యమైన పథకాలు, వాటిని లబ్ధి పొందిన లబ్ధిదారుల విజయగాథనే వికసిత భారత సంకల్ప యాత్ర తెలుపుతుందని ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పథకాల ప్రయోజనాలను పొందని వారికి అందజేయడమే ఈ డిజిటల్ వాహన ఉద్దేశ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో రూ.2.5 లక్షల కోట్లుఇవ్వడం జరిగిందని, రహదారుల అభివృద్ధికి రూ.93వేల కోట్లు, అదేవిధంగా రైల్వేల అభివృద్ధికి గాను గత 5 సంవత్సరాల్లో రూ 45 వేల కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక పిఎం ఉజ్వలయోజన ద్వారా గడిచిన 10 ఏండ్లలో 9.5 కోట్ల గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా ఇవ్వడం జరిగిందని, దీని వల్ల దేశంలో పొగరహిత వంటిళ్లను చూస్తున్నామన్నారు. మన వద్ద గ్యాస్ ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పటికినీ ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని కేవలం రూ 600లకే మోదీ ప్రభుత్వం పిఎం ఉజ్వల ద్వారా గ్యాస్ అందజేస్తున్నదని అన్నారు. ఇది కేవలం ప్రధాని మోదీ ద్వారానే సాధ్యమైందని, ఇతర ఏ దేశాల్లో కూడ సాధ్యం కాలేదని అన్నారు. గ్రామాలల్లో నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ, రాష్ట్ర ప్రభుత్వాలదే కానీ ప్రతి గ్రామానికి నీరు చేరుకోవాలని జల్ జీవన్ మిషన్ ద్వారా హర్ గర్ నల్ జల్ పేరుతో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటుచేశామన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ప్రతి నెల 5 కిలోల బియ్యం ఐదు సంవత్సరాల క్రితమే ప్రారంభమైందన్నారు. చిన్నతరహా వ్యాపారం నడిపే వారికి ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు ఇస్తున్నామని, వీది వర్తకు లకు పిఎం స్వానిధి ద్వారా రుణాలు మంజూరి చేసి వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి, ప్రతి ఒక్కరు లబ్ది పొందాలనె ఉద్దేశ్యంతోనె మోదీ గ్యారంటీ వ్యాన్ వికసిత భాతర సంకల్ప యాత్ర ప్రతి గ్రామానికి చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటీరియల్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌లు మహేందర్, సుజాత కిషన్‌నాయక్, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపిజిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి, అర్బన్ అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 'వ్యూహం' సినిమా వివాదాన్ని సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోండి: హైకోర్టు

**హైదరాబాద్, జనవరి3, ప్రభాతవార్త:** 'వ్యూహం' సినిమా వివాదాన్ని సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా విడుదలపై హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వ్యూహం చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు ఇలా ఉన్నాయి. చిత్రం విడుదలను నిలిపి వేయడం వల్ల రూ. కోట్లు నష్టం వచ్చిందని. అంతేగాక సంబంధం లేని వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారని నివేదించారు. వ్యూహం సినిమా విచారణను ఈ నెల 11 కి వాయిదా వేసిందని, సినిమా విడుదలకు తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు నివేదించారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ సినిమా వివాదంపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై ఈ దశలో జోక్యం చేసుకోలేమని, సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని చెబుతూ పిటిషన్‌ను పరిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా మరోమారు పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.

11వ తేదీకి విచారణ వాయిదా ఉన్నదని, జాప్యం పెరగడం వల్ల నష్టం కూడా పెరుగుతుందని అందువల్ల 8 వ తేదీకివిచారణ వాయిదా వేయాలని అభ్యర్థిం చారు. పిటిషనర్ అభ్యర్థన మేరకు మెరిట్స్ ఆధా రంగా తుది తీర్పును 8వ తేదీ ప్రకటించాలని సింగిల్ బెంచ్‌కు సూచిస్తూ పిటిషన్‌ను పరిష్కరిస్తున్నట్టు హైకోర్టు ప్రకటించింది. ఇదిలా ఉండగా, తెలుగుదేశంపార్టీతోపాటు ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబును టార్గెట్ చేసుకుని నిర్మించిన 'వ్యూహం' సినిమాకు జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరుతూ టిడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ లిక్కర్ స్కాం: అభిషేక్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరు నెలలుగా తీహార్ జైల్లో నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి బోయినపల్లి అభిషేక్ బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అభిషేక్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం వాదనలు జరగాల్సి వుండగా సర్కారు తరపున వాదనలు వినిపించాల్సిన అదనపు సోలిసిటర్ జనరల్ కోర్టుకు రాకపోవడం, గడువు కావాలని ఆయన కోరడంతో దీనిని పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు ఈ కేసు విచారణను ఈ నెల 29వ తేదకి వాయిదా వేసింది. కాగా అభిషేక్ బెయిల్ పిటిషన్ వాయిదా పడడంపై ఆయన తరపు న్యాయవాది ముకుల్ రోహిత్గి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఈడీ తాజాగా 50 వేల పేజీలతో ఆరు ఛార్జిషీట్లను దాఖలు చేసింది. ఇందులో 50 మంది నిందితులు, 400 మందికి పైగా సాక్షులను విచారించినట్లు పొందుపరిచారు.

# 2023లో రికార్డు స్థాయి లిక్కర్ విక్రయాలు

### ప్రభుత్వ ఖజానాకు రూ.36వేల కోట్ల ఆదాయం

### గతేడాదితో పోలిస్తే రూ.2 వేల కోట్లు అదనం

### అగ్రస్థానంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా



**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏడాదికేడాది మద్యం విక్రయాలు జోరందుకుంటున్నాయి. ప్రభుత్వానికి వాణిజ్య పన్నుల శాఖ తరువాత అత్యధికంగా ఆదాయాన్ని తెచ్చి పెట్టే శాఖగా ఆబ్కారీ శాఖ నిలిచింది. గత ఏడాది రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.36,151 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఇది అంతకు ముందు ఏడాది అంటే 2022తో పోలిస్తే దాదాపు రూ. 2 వేల కోట్లు ఎక్కువ. మద్యం విక్రయాల ద్వారా అత్యధిక ఆదాయం పొందిన జిల్లాలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో రూ.8 వేల 899.44 కోట్ల ఆదాయం లభించింది. ఆ తరువాతి స్థానాల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రూ.3 వేల 758.46 కోట్లు, వరంగల్‌లో రూ.3 వేల 549.41 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఆబ్కారీ శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, 2023లో 3.58 కోట్ల కేసులకు పైగా లిక్కర్‌తో పాటు 5.34 కోట్ల కేసులకు పైగా బీర్‌ను మందుబాబులు తాగేశారు. 2022లో కంటే దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన మద్యాన్ని అధికంగా మద్యం ప్రియులు తాగారు. గత ఏడాది జనవరి నెల నుంచి డిసెంబర్ వరకు అంటే జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ నెలల్లో మాత్రం సరాసరి రూ.3 వేల కోట్ల కంటే తక్కువ విలువ చేసే మద్యం అమ్ముడు పోగా మిగిలిన 5 నెలలోనే రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో ఏడాది మొత్తం జరిగిన మద్యం విక్రయాలు ఒక ఎత్తు కాగా డిసెంబర్‌లో జరిగిన విక్రయాలు మరో ఎత్తుగా చెప్పుకోవాలి. రాష్ట్రంలో ఈ ఒక్క నెలలోనే భారీ ఎత్తున మద్యం విక్రయాలు జరుగగా నూతన సంవత్సరం కూడా కలసి రావడంతో నెల రోజుల్లో ఏకంగా రూ.4 వేల 297 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. గత నెల 28 నుంచి 31 వరకు అంటే కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రూ.777 కోట్లు విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో రూ.రూ.4297 కోట్ల విలువైన 43.60 లక్షల కేసుల లిక్కర్, 46.22 లక్షల కేసులు బీరు విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈఆర్థిక సంవత్సరం మద్యంద్వారా మరింత భారీగా ఆదాయం సమకూరే అవకాశంఉందని ప్రభుత్వవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఈఏడాది లోక్‌సభతో పాటు స్థానిక సంస్థలఎన్నికలు జరుగనున్నాయి.

# రాజీనామా చేయకుంటే..తొలగింపే

### తాజాగా అధికార భాషా సంఘం చైర్మన్ శ్రీదేవికి ఉద్వాసన

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమించిన నామినేటెడ్ పదవుల చైర్మన్ల తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తూనే ఉంది. ప్రభుత్వం మారగానే పలు కార్పొరేషన్లకు చెందిన చైర్మన్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి తమ పదవుల నుంచి వైదొలిగారు. కాగా, ఇంకా అవే పదవుల్లో కొనసాగుతున్న వారిని ప్రభుత్వం తొలగిస్తోంది. తాజాగారాష్ట్ర అధికారభాషా సంఘంచైర్‌పర్సన్ మంత్రి శ్రీదేవిని ప్రభుత్వం తొలగించింది. ఈమేరకు ఆమె పదవిని రద్దు చేస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. 2022 జూన్ 30న శ్రీదేవిని బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించింది. తాజాగాకాంగ్రెస్‌ప్రభుత్వం ఆమె నియామకాన్ని రద్దు చేయడంతోపాటు ఆమె కోసం అప్పట్లో నియమితులైన సిబ్బందిని సైతంవారి మాతృశాఖకు పంపుతూ ఆదేశాలు జారీ చేసింది.


FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER- I/II, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad- 500 001
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961
RC/308/2023 16-12-2023
ICICI BANK LIMITED
Versus
MUDDADA LOKESH MR AND ANOTHER

To,
(CD 1) MUDDADA LOKESH MR
S/O RAMBABU MUDDADA, RO. 3 3 238, CHAPPLA BAZAR KACHIGUDA, NEAR VEERAPPA YADAV MARG, HYDERABAD.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/325/2022 an amount of Rs 2253550 (Rupees Twenty Two Lakhs Fifty Three Thousands Five Hundred Fifty Only) along with pendentellite and future interest @ 13% Simple Interest Yearly w.e.f. 24/05/2022 till realization and costs of Rs 55000 (Rupees Fifty Five Thousands Only) has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 12/01/2024 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 16/12/2023.

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)


# సంగారెడ్డిలో ఇక పోటీ చేయను

### ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్‌ను కలిసిన జగ్గారెడ్డి

**హైదరాబాద్,జనవరి3,ప్రభాతవార్త:** సంగారెడ్డిలో మరో మారు నేను ఎన్నికల్లో పోటీ చేయను అంటూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. నేను సంగారెడ్డిలో ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసుకున్నాను. బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నన్ను ఓడించేందుకు 60కోట్ల రూపాయలు ఖర్చుచేశారు అని ఆయన ఆవేదన చెందారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని ఆయన కలిసి అభినందించారు. జగ్గారెడ్డితో పాటు ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడద్డి వైస్‌ప్రెసిడెంట్ తాహేర్ బిన్ హమ్దన్ తదితరులు వున్నారు.

# ప్రజా పాలనలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి

### సిపిఐ (మావోయిస్టు) కార్యదర్శి ఆజాద్

**భద్రాచలం, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజాపాలన సభలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తుందని, మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలన్న ఆ పార్టీ నినాదంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టి ఉండొచ్చునని భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతా రామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లే కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయని, వాస్తవానికి పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్ళు, నిధులు, నియామకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అంతకంటే ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసి ప్రజలను నిస్సహాయక స్థితిలోకి నెట్టిందని పేర్కొన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారాకై పెద్ద మొత్తంలో ధరఖాస్తు చేసుకుంటున్నారని, వాటి పరిష్కారం కాంగ్రెస్ పార్టీపై ఉందని, ప్రజల నమ్మకాన్ని ఆ పార్టీ ఎంత వరకు నిలుపుకుంటుదో వేచి ఉండాలని లిఖించారు. ఈ సందర్భంగా సీపీఐ మావోయిస్టు పార్టీ ఈ జిల్లాలో ఉన్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తుందని, దుమ్ముగూడెం సీతమ్మప్రాజెక్టు నిర్మాణాలలో నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కల్పించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ముంపు గ్రామాలకు ప్రజల సమస్యలను పరిష్కారించాలని, ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగా ఉండాలని, పౌర ప్రజాస్వామిక హక్కులను గ్యారెంటీ ఇవ్వాలని, ప్రజలకు సభలు సమావేశాలు జరుపుకునే స్వేచ్ఛ ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్ఐఏ దాడులను, ఉపా చట్టాన్ని, దేశ ద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని, అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన ఉద్యమకారులను బేషరత్తుగా విడుదల చేయాలని, దళితులకు దళిత బంధు అందరికి అందించాలని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేసిందని, కాంగ్రెస్ పాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు పంటను వ్యాపార దళారులకు అమ్మకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే ముందకు ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీల అమలుకు పూనుకోవాలని, ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఇంకా తమ తమ గ్రామాల తండాల్లో ఉన్న వివిధ సమస్యలను ముందు పెట్టి ప్రభుత్వం అమలు చేసే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

గత పాలకుల్లాగే కాంగ్రెస్ పార్టీ కూడా అదే అక్రమాలకు అవినీతికి పాల్పడితే, ప్రజలపై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠాన్ని నేర్పిస్తారని హెచ్చరించారు.

# పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం

### సిఎం రేవంత్‌రెడ్డితో ఆదానీ గ్రూపు ప్రతినిధుల చర్చలు



**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణలో పెట్టుబడులకు తాము సిద్ధంగా ఉన్నామని ఆదానీ గ్రూపు మారోమారు ముందుకు వచ్చింది. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,తో పోర్ట్స్ సెజ్ సిఈఓ గౌతమ్ ఆదాని పెద్దకుమారుడు కరణ్ ఆదానీ, ఆదానీ ఏరోస్పేస్ సిఈఓ ఆశీష్‌రాజ్ వన్షీలతో చర్చలు జరిపారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు కొత్త పరిశ్రమలకు తెలంగాణ ప్రభుత్వం తగినన్ని వసతులు, రాయితీలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆదానీ గ్రూప్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే తలపెట్టిన పాత ప్రాజెక్టులను కొనసాగిస్తామని, కొత్త ప్రాజెక్టుల స్థాపనకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కోరుతున్నామని ఆదానీ గ్రూప్ ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ మారినప్పటికీ తెలంగాణలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనకు తమ కంపెనీ ముందు నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు ఆదానీ గ్రూపు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వీటికి సంబందించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, సిఎం సెక్రటరీ షానవాజ్ ఖాసిం, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసమే రామాలయ అంశాన్ని మోడీ ఉపయోగించుకుంటున్నారు: నారాయణ




**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని అయోధ్య రామాలయ అంశాన్ని ప్రధాని మోడీ ఆయుధంగా ఉపయోగించుకుం టున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. సెంటిమెంట్ వాతావరణాన్ని సృష్టించి, రామాలయం ప్రారంభోత్సవాన్ని ఓట్లు దండుకునే కార్యక్రమంగా మారుస్తున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మార్పులు చోటుచేసుకోబోతున్నా యన్నారు. సీపీఐ శ్రేణులు ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అందరికీ సన్ స్ట్రోక్ వస్తే.. మాజీ సీఎం కేసీఆర్‌కి డాటర్ స్ట్రోక్ వచ్చిందని.. కుమార్తె కోసం కేసీఆర్ బీజేపీతో రాజీపడ్డారని నారాయణ విమర్శించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యవర్గ సమావేశాలు పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌కే సాబీర్ పాషా అధ్యక్షతన బుధవారం ప్రారంభం అయ్యాయి. నేడు(గురువారం) కూడా సమావేశాలు కొనసాగనున్నాయి. సమావేశాల్లో నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనగా రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నివేదికను ప్రవేశ పెట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రమాదకారిగా మారిందని.. సంస్థాగత వ్యవస్థలను నియంత్రిస్తోందని నారాయణ మండిపడ్డారు. దేశావ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ పాలన పట్ల అన్ని వర్గాలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇండియా కూటమికీ అనుకూల వాతా వర ణం ఉందన్నారు. ఎన్నికల కమిషన్‌పై రాజకీయ ఒత్తిడి మరింత పెరిగింద న్నారు. అద్వానీ గ్రాఫ్ పెరుగుతుందనే ఉద్దే శంతోనే అయోధ్య రామాల యం ప్రారంభోత్సవానికి రానివ్వడంలేదని విమర్శించారు. సీపీఐజాతీయ సమితి సమావేశాలు ఫిబ్రవరి 2,3 తేదిల్లో హైద రాబాద్‌లో జరగనున్నాయని నారాయణ చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషామాట్లా డుతూ ప్రధాని మోడీకి ప్రజల కంటే కూడా ఈవీఎం యంత్రాలపైనమ్మకం ఎక్కువగా ఉందన్నారు.


**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద రాజకీయ పార్టీ యొక్క పేరును మార్చుటకు జారీచేయబడిన నోటీసు**
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశములతో ప్రచురించబడింది)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేయబడిన రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీ అయిన నవ ప్రజా రాజ్యం పార్టీ (పార్టీ పేరు) యొక్క అధ్యక్షులు అయిన శ్రీ సత్యరాజు కొత్తూరి గారు తమ పార్టీ పేరును రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి "ప్రజా రాజ్యం పార్టీ" (పార్టీ యొక్క ప్రతిపాధిత క్రొత్త పేరు) గా మార్పు చేయుటకు అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. సదరు పార్టీ యొక్క పేరు మార్పుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, A.C. గార్డ్స్, హైదరాబాద్- 500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమీ రానియెడల, పైన చెప్పబడిన గుర్తుల ఉత్తర్వు నిబంధనల ప్రకారం పార్టీ పేరు మార్చుకొనుటకై సదరు రాజకీయ పార్టీ చేసుకున్న అభ్యర్థనపై తదుపరి ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

తేది : 03-01-2024

అధ్యక్షులు సత్యరాజు కొత్తూరి
నవ ప్రజా రాజ్యం పార్టీ (రాజకీయ పార్టీ పేరు)


# 430 నగరాల నుంచి అయోధ్యకు నేరుగా 72 రైళ్లు



**అయోధ్య, డిసెంబర్ 3:** అయోధ్యలో జనవరి 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన జరుగనుంది. అనంతరం అయోధ్యను సందర్శించేవారి సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని అయోధ్యకు వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనున్నట్లు తెలిపింది. అయోధ్య సందర్శనకు వచ్చే ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఏసీ మొదలుకొని స్లీపర్ క్లాస్, జనరల్ సౌకర్యాలలో కూడిన అన్నిరకాల రైళ్లను నడిపేందుకు సిద్ధమవుతోంది. అయోధ్యవైపు వెళ్లే షెడ్యూల్ త్వరలో విడుదల కానున్నదని సమాచారం. ప్రస్తుతం అయోధ్యకు 35 రైళ్లు నడుస్తున్నాయి. రోజువారీ రైళ్లలోపాటు వీక్లీ రైళ్లు కూడా ఇందులో ఉన్నాయి. ప్రస్తుతం అయోధ్యకు 35 రైళ్లు నడుస్తున్నాయి. రోజువారీ రైళ్లతో పాటు,వీక్లీ రైళ్లు కూడా ఇందులోఉన్నాయి. ప్రస్తుతం ఉన్న రైళ్లతో పాటు జనవరి 22 నుంచి 37 అదనపు రైళ్లను నడపనున్నారు. దీంతో దేశంలోని 430 నగరాల నుంచి మొత్తం 72 రైళ్లు అయోధ్యకు నడపనున్నాయి. దీని గురించి రైల్వే మంత్రిత్వశాఖ సమాచార, ప్రచురణ డైరెక్టర్ శివాజీ మారుతీ సుతార్ మాట్లాడుతూ భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అయోధ్యకు అదనపు రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. మరిన్ని నగరాలను అయోధ్యకు అనుసంధానం చేసేందుకు రైల్వేశాఖ ప్రయత్నిస్తోందని అన్నారు.

# ఇంటర్ బోర్డు డబ్బును దోచుకున్న గత ప్రభుత్వం

### బోర్డుకి చెందిన రూ. 150 కోట్లను వాడుకుంది

### బోర్డు ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డు డబ్బులను గత ప్రభుత్వం అక్రమంగా వాడుకుందని ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి విమర్శిం చారు. ఇంటర్ బోర్డుకి చెందిన రూ. 150 కోట్లను ప్రభుత్వం ఇతర అవసరాల కోసం వాడుకుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం మీడియాకు చెప్పారు. ఉచిత పాఠ్యపుస్తకాల కోసం ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు రూ. 52 కోట్లను కూడా ఇంటర్ బోర్డు నుంచి చెల్లించాలని ఆదేశించిందన్నారు. ప్రభుత్వం ఉచిత విద్యకు గత పదేళ్లల్లో ఖర్చు చేసింది కేవలం రూ. 62 లక్షలు మాత్రమేనని చెప్పారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యను గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఇంటర్ బోర్డు ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. పరీక్షల డ్యూటీలో పాల్గొన్న వారికి, స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న వారికి రెమ్యునరేషన్ ఇవ్వలేని పరిస్థితిలో బోర్డు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 50వేల మందికి సంబంధించిన రెమ్యునరేషన్ పెండింగ్‌లో ఉందన్నారు. 200 మందికి అదనంగా పనిచేసినందుకు ఇవ్వాల్సిన 80 రోజుల వేతనం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. తమ డబ్బులను తమకు ఇవ్వాలని మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యా కమిషనరేట్‌లో నిర్మాణాలు, జూనియర్ కాలేజీల్లో మౌలిక వసతులు వంటి వివిధ పనుల కోసం రూ. 42 కోట్లను అప్పటి ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ దారి మళ్లించారని అన్నారు. 30 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న ఇంటర్ బోర్డు పరీక్షలను నిర్వహించలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇంటర్‌బోర్డు లావాదేవీలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసిన మధుసూదన్‌రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధ్యాపకులకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్‌ను ఇవ్వాలని కోరుతామన్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
| --- |
| E172300300- Procurement of HP make Plotter Cartridges & Printer heads for HP Plotters and Canon make Plotter Cartidges & Print heads for Canon Plotters on Rate contract basis for a period of 2 years - 16.01.2024 - 17:00 Hrs. |
| E092300295- Procurement of Hessian Cloth - 16.01.2024 - 17:00 Hrs. |
| E032300303- Procurement of Surgical Spirit I.P. / B.P. for use at SCCL Hospitals on RC basis for a period of 2 years - 16.01.2024 - 17:00 Hrs. |
| E042300301- Procurement of 8G Wire Chain Link Fence on RC basis for a period of 2 years, to use at all Areas of SCCL, through Tender-Cum-Reverse Auction - 25.01.2024 - 17:00 Hrs. |
| E042300302- Procurement of HFDUD-68 Oil on RC basis for a period of 2 years, through Tender-Cum- Reverse Auction -25.01.2024 -17:00 Hrs. GM (MP) |
| **NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time.** |
| CRP/CVL/KGM/TN-71/2023-24, Dt.29.12.2023- Laying of renewal coat to colony internal roads at Ramavaram, Kothagudem Area, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 1,17,58,875/- - 16.01.2024 - 04.30 P.M. |
| CRP/CVL/YLD/TN-72/2023-24, Dt. 02.01.2024- Laying of DBM and BC as renewal coat on existing damaged portions of coal transport road from Tekulapalli to Koyagudem OCP, Yellandu area, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 1,10,48,957/- - 17.01.2024 - 04.30 P.M. GM (Civil) |
| CW/RD/e-66/2023-24 - Miscellaneous repairs works to community hall, Ramavaram, Kothagudem area, Bhadradri Kothagudem Dist., TS. Rs. 33,90,506/- - 10.01.2024 - 04.30 P.M. GM (KGM) |
| CW/STPP/E-07/T-11 (3rd Call)/2023-24, Date : 29.12.2023 - Miscellaneous civil works in main plant area for a period of one year at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State. Rs. 29,02,118/- - 12.01.2024 - 04.30 P.M.. AGM (Civil)/STPP |
| PR/2023-24/ADVT/MP/CVL/KGM/STPP/70 |
| DIPR.No. 9112-PP/CL/Advt/1/2023-24, Dt: 03.01.2024 |


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# వెంటాడుతున్న వీధికుక్కలు!

కుక్కల గుంపుదాడుల్లో గాయపడేవారు, మృత్యువాతపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రధానంగా చిన్నారులను వెంటపడి దారుణంగా కరచి రక్తం కళ్లచూస్తున్నాయి. మొన్న ఆ మధ్య హైదరాబాద్‌లో శునకాలదాడిలో నాలుగేళ్లబాలుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేసింది. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో జరిగిన కుక్కల దాడిలో బాలుడు మరణించిన సంఘటన ఇప్పటికీ మరచిపోలేక పోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని దంపతులు, కూలీ కోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తస్రావం పెరిగి ప్రాణాలు పోయాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఈ దాడులు పెరిగిపోయాయి. గత యేడాది కుక్కకాట్లతో ఆస్పత్రులను ఆశ్రయించిన వారిసంఖ్య దాదాపు లక్షాడెబ్బైవేలకు చేరింది. ఇది ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎమ్)కు ఒక దశలో రోజుకు నాలుగువందల మంది యాంటి రేబిస్ ఇంజక్షన్ కోసం వచ్చే పరిస్థితికి చేరుకున్నదంటే ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో గత యేడాది దాదాపు లక్షాఎనభైవేల వరకు కుక్కకాటుకు గురైనట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. ప్రైవేట్‌గా చికిత్స పొందిన వారి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉండవచ్చునని అంచనా. రాష్ట్రం మొత్తంలో అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే నమోదు అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ కుక్కకాట్లు పెరుగుతున్నాయని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కుక్కలను నియంత్రించేందుకు శస్త్రచికిత్సలు చేస్తున్నా ఆశించిన మేరకు లక్ష్యానికి చేరుకోలేక పోతున్నారు. దేశంలో 2012 నాటికి కోటిడెబ్బైఒక్క లక్షల వీధి కుక్కలు ఉండగా 2019 నాటికి ఈ సంఖ్య కోటియాభైమూడు లక్షలకు చేరుకుందని కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశవ్యాప్తంగా 2021లో పదిహేడులక్షల మంది కుక్కకాట్లకు గురికాగా 2022 నాటికి ఇరవైలక్షలకు పెరిగింది. దేశంలో సగటున రోజూ ఐదువేల మందికిపైగా శునకాల దాడులో గాయపడుతున్నారు. అత్యధికంగా మహారాష్ట్రలో ఆ తర్వాత తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో కుక్కకాటు కేసులు భారీగానే నమోదు అవుతున్నాయి. శునకాలను పట్టుకొని వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాల్సి ఉన్నా, చేస్తున్నామని అధికారులు రికార్డుల్లో రాసుకుంటున్నా ఆచరణలో అమలులోఅంతగా నోచుకోవడం లేదు. ఒకప్పుడు విషఆహారం పెట్టి కుక్కలను చంపి పూడ్చిపెట్టేవారు. బ్లూక్రాస్ వంటి జీవకారుణ్య సంస్థలు దానిపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో అలా చంపడం ఆపివేశారు. కుక్కకాటు ద్వారా వ్యాపిస్తున్న రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో ముప్పైఆరు శాతం భారత్‌లోనే చోటు చేసుకుంటున్నాయని రెండేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల్లో యాభైఒక్క శాతం మంది పదిహేనేళ్లలోపు పిల్లలేనని రేబిస్ నియంత్రణకు కృషి చేస్తున్న 'గ్లోబల్ అలయెన్స్' సంస్థ ఎన్నడో వెల్లడించింది. దీనికి చికిత్స వ్యయం భారతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రతి సంవత్సరం అదనంగా దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు భారం పడుతున్నది. రేబిస్ ప్రాణాంతకమే అయినా నివారించదగినదే. 2030 నాటికి దేశంలో రేబిస్ పూర్తిగా ఆరికట్టడానికి ప్రభుత్వం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వీధికుక్కల నియంత్రణ ఎంతో కీలకం. కుక్కల నియంత్రణకు సంబంధించి రాష్ట్రాల పంచాయతీ రాజ్ శాఖల నుంచి గ్రామపంచాయతీ కార్యాలయాల వరకు అందుతున్న ఆదేశాలను నిబంధనలను మూడుదశాబ్దాలు దాటిపోవస్తున్నా త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. ఇక జనంపై పడి విచక్షణా రహితంగా కరిచే పిచ్చికుక్కలను పట్టిదూరంగా వదిలి వచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం వల్ల పెరిగిపోతున్నాయి. సీజన్ మారినప్పు డల్లా కొత్తనీరు వచ్చినప్పుడు వాటికి వ్యాధులు ప్రబలి పోతున్నాయి. వీధి కుక్కలకు వచ్చిన జబ్బులకు చికిత్స చేసే విధానం కానీ, సిబ్బంది కానీ చివరకు ప్రక్రియ కూడా లేదనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది బాలలు ఈ కుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. సంతతి నియంత్రణకు శస్త్రచికిత్సలు పెద్దఎత్తున చేపట్టాలి. కుక్కకాటుకు గురైన వారికి తక్షణం వైద్యసహాయం అందించే ఏర్పాటు చేయా లి. రేబిస్ చికిత్సకు అవసరమయ్యే అన్ని మందులు మండల కేంద్రాల్లో ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాటు తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతనిస్తాడు.



సెనెకా

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



మెక్ డొనాల్డ్

## ప్రజావాక్కు



### అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005వ సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో అని పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు కావున వినియోగదారుల కమిషన్అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధసామాగ్రి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైలెన్సర్లరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. ఈ బిల్లును వెంటనే అమలు చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్,జనగామ

### ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు

ఇటీవల కాలంలో కొంత మంది వ్యక్తులు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని విమర్శించడం బాధాకరం. 18 సంవత్సరాలు భారతదేశ ప్రధానిగా పనిచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా మనిషి. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయం, సరిహద్దు దేశాలతో యుద్ధం వచ్చినా వెరవకుండా దేశాన్ని రక్షించిన వనిత. స్త్రీ అయి ఉండి ఆమె ఎంతో పాలనా దక్షతతో పాలించిన స్త్రీమూర్తి. ఎంతోమంది మగవారు ప్రధానులు వచ్చినా ఆమె పరిపాలన ముందు దిగదుడుపే. ఎమర్జెన్సీ, స్వర్ణదేవాలయంపై సైనిక చర్య లాంటి కొన్ని పొరపాట్లు చేసినా ఇవాలా మనదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే ఇందిరాగాంధీ చలవే.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేట జిల్లా

### పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతారం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈ వృత్తిని కొద్దిమంది మానేసి స్వయంకృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచక వృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల

### విద్యావ్యవస్థలో మార్పులు అవసరం

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉగ్రవాద నిర్మూలనే అన్నిదేశాల లక్ష్యం!

*ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్ర వాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమై నా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమా దమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకి స్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది.*

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్

గతంలో ప్రపంచంలో 'ఉగ్రవాదం' ఒక లక్ష్యం కోసం ఏర్పడి ఆ లక్ష్యం నెరవేరగానే ఆ ఉగ్రవాదం, ఆ సంస్థలు అంతరించిపోయేవి. కాని నేడు ఆ ఉగ్రవాద సంస్థలు దేశాల సార్వభౌమాధికారాన్ని దక్కించుకొని పనిచేస్తున్నాయి. వీటిని నేడు నియంత్రించడం ఎలా? మానవాళి మారణ హోమాన్ని తగ్గించేది ఎలా? అనేది పెద్ద ప్రశ్నగా మారిందంటే నమ్మశక్యంకాదు. మొదటి, రెండవ ప్రపంచాల యుద్ధానంతరం ప్రచ్ఛన్న యుద్ధాల వలన ఆయా దేశాల మధ్య తగాదాలు తీరేవి. కాని నేడు చిన్న, పెద్ద దేశాలు ప్రత్యక్ష యుద్ధాలకు తలపడి మానవత్వం లేకుండా దేశాలను, ప్రజలను నరకం లాంటి యుద్ధానికి నెట్టివేసి సంతోషిస్తున్నాయి. ఉగ్రవాదం, ఉగ్రవాదులు నిరుద్యోగం, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ తమ జీవితాలను, కుటుంబాలను కొనసాగించడానికి ఉగ్రవాదాన్ని ఒక ఉద్యోగంగా ఎంచుకొని ఉగ్రవాదానికి తలపడుతున్నారు. అందుకు ఆయా రాజ్యాలు ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయి. ప్రోత్సహిస్తున్నాయి. తద్వారా ఆయా వ్యక్తుల మధ్య, దేశాల మధ్య ఉన్న పొరపచ్చలు, విబేధాలు, సమస్యలు, భూమి, సరిహద్దులు, జలపంపిణీ లాంటి అంశాలు చక్కదిద్దుకుంటున్నాయి. ఈ ఉగ్రవాదాన్ని 1960నుండి ఉన్నా 1990లోను, 2000లోను ఉగ్రవాదం పెచ్చరిల్లిపోయింది. ప్రచ్ఛన్న యుద్ధం స్థానంలో ఉగ్రవాదం చోటు చేసుకొంది. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి అంతర్జాతీయ వ్యవస్థలు, ప్రాంతీయ వ్యవస్థలు, స్థానికంగా దేశాలు ఎన్నో ప్రయత్నాలు చేసినా తగ్గకపోగా మరింత పెరిగిపోయింది. 1949లోనే ఇజ్రాయెల్ అరబ్బు దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో మొస్సాద్ ఇజ్రాయెల్ సీక్రెట్ సంస్థ చేసిన చర్యలకు ఇజ్రాయెల్‌ను యుఎన్ఒ ఉగ్రవాద దేశంగా మొదట గుర్తించింది. 1949 నుండి మధ్య ఆసియా దేశాలలో ఉగ్రవాదం పుట్టి పురుడుపోసుకొని ఆయా దేశాల రక్షణకు సహకరిస్తుంది. 30-40 సంవత్సరాల కాలంలో ఉగ్రవాదంతో ముడిపడిన సంస్థలను ఆయా దేశాలు పెంచిపోషిస్తున్నాయి. అందులో పాకిస్థాన్ ఉగ్రవాదసంస్థలను పెట్టి పోషిస్తుందని అగ్రరాజ్యాలు గుర్తించాయి. అంతేగాక పాకిస్థాన్ దేశాన్ని ఉగ్రవాదానికి డెన్‌లా పనిచేస్తుందని ప్రకటించాయి. ఆ ఉగ్రవాద సంస్థలు తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇ తారిక్, హిజిబుల్లా, ఐఎస్ఐఎస్, హమాస్, తారిక్ -ఇ-అన్వర్, హౌతీలని చెప్పుకోవచ్చు. ఈ సంస్థలలో పని చేయడానికి నిరుద్యోగులను ఆకర్షిస్తాయి. ఈ సంస్థలలో పనిచేయడానికి ధనం, డబ్బు ఆశచూపి యువకులను చేర్చుకొంటాయి. వారికి ఇచ్చే శిక్షణ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు ప్రోత్సహించుతాయి. చేరిన యువతకు డబ్బు రూపేణ చెల్లింపులు అధిక మొత్తంలో ఇస్తాయి. ఇటీవల ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఆయా దేశాలలో ఉండే తమ వ్యతిరేకుల మీద ప్రయోగిస్తాయి. ఉగ్రవాదులలో పేరెన్నికగన్న వారు ఎంతో మంది ఉన్నారు. వారి ఆచూకి తెలుసుకొని వారిని లేకుండా చేస్తాయి.



సైన్యాలు కూడా రహస్యంగా ఆయా దేశాల ఉగ్రవాద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. అమెరికా సిఐఎ సంస్థ పెంచి పోషించిన అఫ్ఘానిస్థాన్‌లోని ఒసామా బిన్‌లాడెన్, తాలిబన్‌కు చెందిన వాడు అమెరికా తనను వాడుకొని వదిలివేసిందని అక్కసుతోనే అమెరికాలో రెండు ప్రపంచ వ్యాపార సంస్థల మీద హమాస్ బాంబు పేరుతో రెండు విమానాలను కూల్చివేశాడు. అంతేకాకుండా ఇజ్రాయెల్ దేశం తన అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించి పాలస్తీనా దేశాన్ని ఆక్రమించి నియంత్రించుతుందనే దానికి విరుద్ధంగా పాలస్తీనాలోని 'హమాస్' ఉగ్రవాద సంస్థ ఇజ్రాయేల్‌ను మధ్య ఆసియా నుండి పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. ఈహమాస్‌కు ఆర్థిక, రక్షణ, రాజకీయ మద్దతును ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశాలు అందిస్తున్నాయి. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఈజిప్టు, ఖతార్, ఇరాన్, ఇరాక్‌లు వీరికి మద్దతును తెలిపే వాటిలో రష్యా కూడా ఆయుధాల రూపేణ సహాయం చేస్తుంది. ఇజ్రాయెల్ రహస్య వ్యవస్థకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ తదితర దేశాలు సైనిక, ఆయుధ యుద్ధ సామాగ్రిని అందించి సహాయపడుతున్నాయి. అమెరికా సైన్యం అఫ్ఘానిస్థాన్‌నుండి వైదొలగగానే అఫ్ఘానిస్థాన్‌ను తాలిబన్ ఉగ్రవాదులు ఆక్రమించుకొని ఉగ్రవాద ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. అంతకుముందున్న ప్రజాస్వామ్య పోకడలు, మహిళా స్వేచ్ఛ, చదువు ఉద్యోగం వంటివి చేయకుండా కట్టడి చేస్తూ పాకిస్థాన్, చైనా ప్రభుత్వాల మద్దతుతో పాలన వ్యవహారాలను నడుపుతుంది. 2001 నుండి అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్‌ల ఉగ్రవాదులు పరిపాలన చేస్తున్నారు. అంతేకాక హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనీయులుగా గాజా, వెస్ట్‌బాంక్‌లో ప్రభుత్వాలను నడుపుతున్నాయి. హమాస్ సంస్థకు పెట్రో డాలర్ లభ్యం కావడంతో భూగర్భంలో బంకర్‌లను నిర్మించి, అండర్‌గ్రౌండ్ రహస్యస్థావరాలను కోట్లాది డాలర్లు వెచ్చించి ఆయుధాలు, రాడార్లు డ్రోన్లు నిర్మించుకొని శత్రుదేశమైన ఇజ్రాయెల్ మీద దాడులుచేస్తుంది. అంతేకాకుండా ఖతార్‌లోని హౌతీ ఉగ్రవాదసంస్థ ఇజ్రాయెలీ ఐ.డి.యస్ స్థావరాల మీద, ఎయిర్‌పోర్టు మీద బాంబుల వర్షం కురిపించి ఎంతో నష్టాన్ని ఇజ్రాయెల్‌కు కలుగ చేసింది. ఇరాన్ తన ఆయుధ సంపత్తి డ్రోన్లు రాకెట్‌ల ద్వారా ఇజ్రాయెల్ మీద దాడులు చేసింది. అయినా ఇజ్రాయెల్ తన ఆత్మవిశ్వాసాన్ని వీడకుండా అన్ని దేశాలు కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇరాన్ రష్యా నుండి ఆయుధాలను తెచ్చుకొని యుద్ధాలకు వాడుతుంది. ఉగ్రవాదాన్ని అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. కాని పూర్తిగా ఏదేశం ఉగ్రవాద నిర్మూలను కోరుకోవడం లేదు. ఇటీవల ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్రవాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమైనా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమాదమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది. ●

# యుద్ధం కోసం ఉబలాటపడుతున్న ఉ.కొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఉత్తర కొరియా అధ్యక్షునికి మతి భ్రమించినట్లు ఉంది. లేకపోతే యుద్ధానికి సిద్ధంగా ఉండండి అని తమ దేశ రక్షణ వ్యవస్థను శాసిస్తాడా! నిజంగా ఇది చాలా బాధాకరం. యుద్ధాలు ఎటువంటి విపత్కర పరిస్థితులు తెస్తాయో, ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా దెబ్బతింటుందో తెలిసినట్లు లేదు. ముఖ్యంగా దేశపౌరులు ఏమనుకుంటారో అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయింది. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్, తెచ్చిన, తెస్తున్న పరిణామాలు, నష్టాలు ఏస్థాయికి చేరుకున్నాయో, మళ్లీ వాటిని గాడిలో పెట్టాలంటే తలకుమించిన భారం అవుతుంది. అసలు దేశ ప్రజలు ఎన్ని ఇక్కట్లకు గురి అవుతారో, ప్రజల సంక్షేమమే పట్టని ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు వస్తాయో తెలియనట్లు లేదు. ఒకపక్క గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులు, మరోపక్క, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీల ఆర్తనాదాలు, వృద్ధుల పాట్లు ఇవన్నీ యుద్ధం తెచ్చే నష్టాలే. ప్రపంచశాంతితో పయనించాలి. చేతనైతే ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపే ప్రయత్నం చేయాలి. తదుపరి గాజాలో కాల్పుల విరమణ జరపాలి. ఆ దిశలో తన ప్రయత్నాలు జరిపితేచాలు. తర్వాత ఏ దేశంపై ముందు కాలుదువ్వుతున్నాడో ఆ ప్రయత్నం చేస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో తెలుస్తుంది. యుద్ధం అంటే మాటలు కాదు. అయినా ఉత్తర కొరియాకు అంత అవసరం ఏమొచ్చింది. ఏమి చూసుకుని యుద్ధానికి సన్నద్ధులు కండి అని పిలుపు ఇస్తుంది. తను బలంగా ఉంది. రష్యాతో స్నేహ సహకారం అదే స్థాయిలో చైనాతో కూడా సహకారం ఉండనే ఉంది. ఎటొచ్చి అమెరికాతో పోరు సల్పాలనే ఆశ ఉంది. అందుకనేమో ఇటీవల కొన్ని క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణి పరీక్షించడం చేసింది. అవి విజయవంతం అయ్యాయి అని చంకలు గుద్దుకుంటుంది. అది చూసే యుద్ధానికి సై అని సంకేతాలు ఇస్తోంది. ముందు దక్షిణ కొరియాను భయపెడితే తద్వారా ఏయే దేశాలు దాని పక్షం నిలుస్తాయో తెలుస్తుంది అనే ఆలోచనలో



ఉంది. అమెరికా, దక్షిణ కొరియా పక్షం ఉంటుందని ఉత్తర కొరియాకు తెలుసు. ఆ నిమిత్తమే కిమ్ ఇటువంటి ప్రకటన చేసి ఉండొచ్చు. ఇక్కడ కిమ్ ఒకటి గుర్తుపెట్టుకోవాలి. అబేధ్యమైన అగ్రదేశం గురించి సరైన అవగాహన కిమ్‌కు తెలుసో లేక రెండు అగ్రదేశాలు (చైనా, రష్యా) తనకు మద్దతు ఇస్తాయో అనే ఆలోచనలో ఉన్నారు. ఇది కిమ్‌కు తగదు. అమెరికాతో పెట్టుకుని ఏమి సాధించలేదు. కేవలం బాలిస్టిక్ క్షిపణి విజయం అయింది అనే అపోహలో ఉన్నాడు. అమెరికా దగ్గర వాటిని మించి, వాటిని నిర్వీర్యం చేసే అస్త్రాలు ఉన్నాయి. అనవసర ప్రకటనలు చేసి అంతర్జాతీయ అశాంతికి కారకుడు కాకూడదు. ముందు ఐక్యరాజ్యసమితి ఇటువంటి ప్రకటనలు చేయకుండా నిరోధించాలి. యుద్ధానికి సంబంధించి ఏ దుకుడు ప్రకటన రాకుండా నిరోధించాలి. రష్యా, ఉక్రెయిన్, యుద్ధం తాజాగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు చూసి ఐక్యరాజ్యసమితి ఎందుకు నిరోధించలేదో కిమ్ గ్రహించినట్లు ఉన్నాడు. సమతి మెతకతనం గ్రహించే దూకుడు ప్రకటనలు, యుద్ధం అన్నీ సమస్యలకు మూలం. రెచ్చగొట్టిన నిబ్బరం ఉండాలి. అది తెలిసే భారత ప్రధాని 'ఇది యుద్ధాల కాలం కాదు' అని చెప్పారు. దేశాలు నిర్మాణాత్మక అభివృద్ధి కోరుకోవాలి. సహనం ఉండాలి. సహకారం ఉండాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలని శాయశక్తుల కృషి చేశారు చేస్తున్నారు. గాజాలో కూడా కాల్పుల విరమణ జరుగుతుంది. ఈ నూతన సంవత్సరంలో అన్ని సర్దుకుంటాయి అనే నమ్మకంతో మోడీ ఉన్నారు. అదే ధోరణి కిమ్ అవలంబించి శాంతి మంత్రం పాటించాలి. కిమ్, మోడీ ఇరువురు కలసి శాంతికి బాటలు వేస్తూ అంతర్జాతీయ వేదికపై 'శాంతి మా లక్ష్యం' అని ప్రకటన చేస్తే విశ్వమంతా సంతోషిస్తుంది. దానికి ఎలాగు అమెరికా సంఘీభావం ప్రకటిస్తుంది. కనుక అంతర్జాతీయ శాంతికొత్తపుంతలు తొక్కుతుంది. చర్చల ద్వారానే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి. విశ్వం శాంతిగా ఉంటుంది. ఆ రోజు కోసం ఎదురుచూద్దాం. ●

# ఏ ఎన్నికల్లోను గెలుపే శాశ్వతం కాదు!

నాదెండ్ల శ్రీనివాస్

నరేంద్రమోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అనుకూలంగా తీర్పులు ఇచ్చే విధంగా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టింగులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. వీటన్నింటినీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్నికలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్లు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదుపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమీ చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. హంగరీలో ప్రజాస్వామ్యవ్యవస్థ కుంగిపోయినప్పుడు అంతర్జాతీయంగా చేసిన హడావుడి కంటే జనాభా ప్రకారం ప్రపంచంలో అతిపెద్ద దేశంగా ఉన్న ఇండియాలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినప్పుడు హాహాకారాలు వినిపించాలి. కానీ ఇండియా భౌగోళికంగా ఉన్న పరిస్థితుల కారణంగా ఆ దేశంపైన ప్రపంచ ప్రజాస్వామికదేశాలు విమర్శలు అంతగా చేయడంలేదు. ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థకు జరుగుతున్న అపకారాన్ని గురించి మాట్లాడటం మోడీకి ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. కాబట్టి మాట్లాడకుండా ఉండటమే మేలని అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న సదానంద ధూమే వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్రమోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తుత నెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి. దాని వెన్నుదన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్ఎస్ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్ఎస్ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారతదేశాన్ని ఆపేక్షిస్తున్నది. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధానమంత్రిగా హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్ని ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షకసంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం. ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంతమంది తన హిందూత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికారపార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి. సమాజంలో సంపన్నులుగా, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటుచేసేవారు. విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాలసంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కులవ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీహయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్లూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీఅధికారంలోకి వచ్చిన అనంతరం హిందూత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇంతవరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే. పౌరసత్వ సవరణచట్టం, కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడంలేదా ఎత్తివేయడంలాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూకాశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజార్టీ ఉన్న రాష్ట్రం. పాకిస్థాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసేవరకూ జమ్మూకాశ్మీర్‌కి ప్రత్యేకప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడంకంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. భారత ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడటం ఇది మొదటిసారి కాదు. అంతర్యుద్ధం పోకడలు స్పష్టంగా కనిపిస్తున్న దశలో మోడీలాగానే ప్రజలలో ప్రాబల్యం కలిగిన కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితి ఎమర్జెన్సీని 1975జూన్‌లో ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ నాయకులతోసహా ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేసి జైల్లోకుక్కించారు. మార్చి1977లో అత్యయిక పరిస్థితిని ఆకస్మాత్తుగా ఎత్తివేశారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ ఓడిపోయింది. ఐచ్ఛికంగానే ఇందిర అధికారం నుంచి తప్పుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యం గల వ్యవస్థ పోయి ఆరోగ్యకరమైన బహుపార్టీల వ్యవస్థ అమలులోకి వచ్చింది. మోడీ కూడా అంతే. భారత ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎందుకంటే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. బిజెపిని ఓడించవచ్చని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో, కర్ణాటకలో ప్రజలు నిరూపించారు. ●

# భారత్‌లో యేటేటా పెరుగుతున్న కేన్సర్ కేసులు

## మూడేళ్లక్రితం 12 లక్షల కొత్తకేసులు, 9.3 లక్షల మరణాలు

### లాన్సెట్ ఆసియా ప్రాంతీయ అధ్యయన నివేదిక వెల్లడి



**న్యూఢిల్లీ,జనవరి 3:** భారత్‌లో కేన్సర్‌కేసులు యేటికేడాది పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సర్వేసంస్థల అధ్యయనంలో కేసులు గణనీయంగాపెరిగినట్లు ప్రకటించాయి. లాన్సెట్ ఆగ్నేయాసియా ప్రాంతీయ హెల్త్‌జర్నల్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ చైనా, జపాన్‌తో పాటు భారత్‌లోకూడా భారీగా కేసులు వస్తున్నట్లు వెల్లడించింది. 2019లో అయితే 12 లక్షల కొత్తకేసులు నమోదుకాగా 9.3 లక్షల మంది మరణించినట్లు ధృవీకరించింది. ఆసియాలోని మూడు అగ్రరాజ్యాల్లో కొత్తకేసులు,మరణాలు కూడా పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. కొత్తకేసుల్లో ఒక్క చైనా దేశంలోనే 48 లక్షల వరకూ వచ్చాయి. 27 లక్షలమంది చనిపోయినట్లు లాన్సెట్‌ప్రకటించింది. జపాన్‌లో కూడా తొమ్మిది లక్షల కొత్తకేసులు రాగా 4.4 లక్షలమంది చనిపోయారని స్పష్టంచేసింది. అంతర్జాతీయంగా నిపుణులైన పరిశోధకులు ఈ సర్వేను నిర్వహించారు. వీరిలో కురుక్షేత్ర నీట్, ఎయిమ్స్ జోధ్‌పూర్ వైద్యనిపుణులు కూడా ఉన్నారు. మొత్తం 29 రకాల కేన్సర్‌లను పరీక్షిస్తే 49 ఆసియాదేశాల్లో గణనీయంగాపెరుగుతున్నాయి. 1990 నుంచి 2019వరకూ కూడా ఈకేసులుపెరుగుతూ వస్తున్నాయని, వారిఅధ్యయననివేదికలో వెల్లడించాచు. కేన్సర్లలోకూడా ఎక్కువగా టిఎబిఎల్ అంటే శ్వాసనాళం, గొంతు, ఊపిరితిత్తులు వంటి మూడు రకాల కేన్సర్లు ఎక్కువగా ఉన్నాయని, వీటిలో ఊపిరితిత్తులకేన్సర్ మరింతగా సోకుతున్నట్లు వెల్లడించింది. మొత్తం 13 లక్షలకేసులు ఈకేటగిరీలో ఉంటే 12 లక్షలమంది చనిపోయినట్లు తెలిపారు. పురుషుల్లోనే తరచూ వస్తోందని, మహిళల్లో కొంత తక్కువగానే ఉందన్నారు. ఇక మహిళలకు సంబంధించి సర్వైకల్ కేన్సర్ ఎక్కువ సోకుతోంది. అనేక ఆసియా దేశాల్లో వ్యాపిస్తున్న వివిధ రకాల కేన్సర్లలో ప్రత్యేకించి సర్వికల్ కేన్సర్ మహిళల్లో ఎక్కువ ఉందన్నారు. టిబిఎల్, రొమ్ముకేన్సర్, పెద్దపేగు, పురీషనాళం కేన్సర్‌లు ఎక్కువస్తున్నాయి. ఒక పొత్తిడుపు, నాన్‌మెలనోమా స్కిన్ కేన్సర్‌కూడా ఇటీవలికాలంలో ఎక్కువ సోకుతున్నది. ఇక ధూమపానం, మద్యపానం ఎక్కువ సేవించేవారిలోనే ఇవి ఎక్కువ వస్తున్నాయి. వీటివల్ల వ్యాపిస్తున్న వాతావరణ కాలుష్యం వంటివి మొత్తం 34 కారణాల్లో కీలకంగా ఉన్నట్లు వైద్యనిపుణులు వెల్లడించారు. ఆసియాలో పెరుగుతున్న వాయుకాలుష్యంకూడా ఒకందుకు కారణమన్నారు. టాప్ పది దేశాల పరంగా ఆసియాలో భారత్,నేపాల్, ఖతార్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లోకూడా ఎక్కువ ఉంది. ప్రపంచ వాయు సూచీ ఆధారంగా చూస్తే కేన్సర్‌కారకాలు ఎక్కువ ఈ దేశాల్లోనే ఉన్నట్లు తెలిపింది. పారిశ్రామిక అనుసంధానిత వాతావరణ కాలుష్యం, పారిశ్రామిక ఆధారిత ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ, గ్రామాలనుంచి పట్టణాలకు వలసరావడం వంటి వాటితోపాటు మోటారు వాహనాల వినియోగంకూడాపెరిగిందని అంచనా వేసారు. అలాగే పొగాకు ఉత్పత్తులు ఖైనీ, ఘుట్కా, వక్కలు వంటివి పాన్‌మషాల వంటి వాటి వినియోగం ఆందోళనకరమేనని ప్రత్యేకించి భారత్, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ఈ అలవాట్లు ఎక్కువ ఉన్నట్లు ప్రస్తావించింది. ప్రపంచ దేశాల్లోని మొత్తంకేసుల్లో 32.9శాతం భారత్‌లోనే కేన్సర్ మరణాలున్నాయని కొత్తకేసుల్లో 28.1 శాతం పెదవి, స్వరపేటిక కేన్సర్‌లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 50శాతం ఈ తరహా కేన్సర్‌కు పొగలేని పొగాకు సేవనం ఎక్కువయిందనిభారత్‌తోపాటు దక్షిణాసియాలో మరింతగాపెరిగిందని అన్నారు. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలపరంగాచూస్తే కేన్సర్‌నుంచి విముక్తి అయ్యేందుకు రోగులకు ఆర్థికభారంకూడా పెరుగుతోందన్నారు. చికిత్స ఆలశ్యంకావడం, కేన్సర్ గుర్తింపులో జాప్యంవంటివి ప్రతికూలంగా ఉన్నాయని లాన్సెట్ నివేదిక తెలిపింది.



# జపాన్‌లో 62కు చేరిన మృతుల సంఖ్య

## పొంచిఉన్న మరో ఉపద్రవం

**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపం ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 62 మంది మృతులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలిపారు. జపాన్‌లో జనవరి 1న రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపానికి ఇషికావా ప్రిఫెక్చర్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా నోటో ద్వీపకల్పం తీవ్రంగా ప్రభావితమైంది. వేలాది భవనాలు కుప్పకూలాయి. మరి కొన్ని ఇళ్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఈ ఘటనల్లో 62 మంది మృతి చెందడంతో పాటు మరో 300 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. దాదాపు 32 వేల మంది నిరాశ్రయులుగా మారారని, వారంతా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలోని సుజు పట్టణంలో దాదాపు 90 శాతం ఇళ్లు ధ్వంసమైనట్లు మేయర్ మషురో ఇజుమియా తెలిపారు. ఇప్పటికీ చాలా మంది సాయం కోసం వేచి చూస్తున్నారని స్వయంగా జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా బుధవారం తెలిపారు. వారందరినీ ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహా స్థానిక యంత్రాంగాలన్నీ క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సహాయక కార్యక్రమాల్లో నిమ్నగమైనట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమన్నారు. మరోవైపు జపాన్‌లో బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది.



# షార్ నుంచి జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సిద్ధం

## ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం కక్ష్యలోకి

**శ్రీహరికోట (తడ), జనవరి 3 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి త్వరలోనే జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతీయ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి చేరితే దేశానికి ఎంతో సమాచార సేవలు అందుతాయి. అయితే రాకెట్ ప్రయోగం ఈ నెలలో ఉంటుందా, ఫిబ్రవరిలో జరుగుతుందా అన్నది స్పష్టం కాలేదు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై రాకెట్‌ను మాత్రం సిద్ధం చేసినట్లు సమాచారం. ఇదిలావుంటే ఈ నెల 1న పిఎస్‌ఎల్‌వి సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పోశాట్‌తోపాటు మరో తొమ్మిదిపేలోడ్లను శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని రెండు కక్ష్యల్లోకి విజయవంతంగా చేర్చారు. మళ్లీ అంతలోనే మరో ప్రయోగానికి సిద్ధం కావడం విశేషం.

# ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్?




**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న తరుణంలో విపక్షపార్టీల కూటమి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో జేడీయూ నేత నితీశ్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. విపక్షాల ఇండియా కూటమిలో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కీలకపాత్ర పోషించనున్నట్లు కనిపిస్తోంది. ఆయన కూటమి కన్వీనర్‌గా నియమితులు కానున్నట్లు సమాచారం. కొద్దిరోజుల్లో విపక్షపార్టీలన్నీ వర్చువల్‌గా సమావేశమై ఈ నిర్ణయాన్ని ఆమోదించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం కాంగ్రెస్ పార్టీ జేడీయూ నేత నితీష్ కుమార్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో చర్చించిందని తెలుస్తోంది. ఈ ప్రతిపాదిత నియామకంపై కూటమిలో మిగతా పార్టీలలో సంప్రదింపులు జరిగాయి. కీలకపార్టీ అయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా తన మద్దదు ప్రకటించారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గద్దె దించే లక్ష్యంతో కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియాకూటమిని ఏర్పాటు చేశాయి. గత నెల కూటమి నాలుగో సమావేశం జరిగింది. ఈ భేటీలో విపక్ష కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మమతా బెనర్జీతో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రతిపాదించారు. ప్రధాని అభ్యర్థిత్వంపై ఇప్పుడే ప్రకటన చేయొద్దని ఖర్గే వారించినట్లు తెలుస్తోంది. 'తొలుత సమిష్టిగా పోరాడదాం..ఆ తర్వాత ప్రధాని అభ్యర్థిని నిర్ణయిద్దాం' అనిచెప్పినట్లు సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# పట్టాభిషేకం ఆశించినా వనవాసం తప్పదు!

## సొంత నియోజకవర్గం ప్రజలతో మాజీ సిఎం చౌహాన్



**భోపాల్, జనవరి 3:** తాను ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటానని, ప్రజలతోనే కొనసాగుతానని, చచ్చేంత వరకూ కూడా ఇక్కడిప్రజలను వీడి వెళ్లలేనని మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. కొన్నిసార్లు పట్టాభిషేకం జరగాల్సిన తరుణంలో ప్రవాసం కూడా వెళ్లాల్సివస్తుందని, కార్యకర్తల మనోధైర్యమే తన బలమని అన్నారు. రాజతిలకం దిద్దుతారని భావించిన తరుణంలో కొన్నిసార్లు వనవాసం కూడా తప్పదని ఆయన పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో భారీ ఎత్తున బిజెపి విజయం సాధించినప్పటికీ పార్టీ మాత్రం మోహన్‌యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. బుద్ని నియోజకవర్గంలోని షాగంజ్ పట్టణంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగంగా మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రజలమధ్యనే కొనసాగుతానని, ప్రత్యేకించి తనను ఎంతగానో ఆదరించిన సోదరీమణుల మధ్యనే గడుపుతానని అన్నారు. అంతేకాకుండా గత నరపభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు కొనసాగేలా చూడటం తన కర్తవ్యమని అన్నారు. లాడ్లీ బెహనా సీనకంతోపాటు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉదోనయగం, రైతుల సంక్షేమం వంటివి ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్త ప్రభుత్వం వీటిని ముందుకు తీసుకెళ్లగలదని ఆయన విశ్వాసం వ్యక్తంచేసారు. బుద్ని అసెంబ్లీ స్థానంనుంచేచౌహాన్ 1.04 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్‌ప్రత్యర్థి విక్రమ్ మస్తాల్‌పై ఆయన భారీ మెజార్టీ సాధించారు. భయ్యా మీరెక్కడికీ వెళ్లవద్దు. మామా మాతోనే ఉండాలి అంటూ పెద్దపెట్టున మహిళలు, యువత నినాదాలు చేయడంతో చౌహాన్ ఒక్కసారిగా ఉద్విగ్నభరితం అయ్యారు.

# హేమంత్ సోరెన్ సన్నిహితుడి ఇంట్లో ఇడి సోదాలు!



**న్యూఢిల్లీ, జనవరి 3:** రాజస్థాన్, ఝార్ఖండ్‌లోని 12 ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం తెల్లవారుఝాము నుంచి సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అక్రమ మైనింగ్, మనీ లాండరింగ్‌కు సంబంధించిన కేసుల్లో తనిఖీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మీడియా సలహాదారు అభిషేక్ ప్రసాద్ ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక వార్తా సంస్థ వెల్లడించింది. హజారీబాగ్ డిఎస్పీ రాజేంద్ర దూబే నివాసంలోనూ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. ఝార్ఖండ్, రాజస్థాన్‌లో సాహిబ్‌గంజ్ జిల్లా కలెక్టర్‌కు చెందిన ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మనీలాండరింగ్ కేసుతో సంబంధముందని ఆరోపిస్తూ హేమంత్ సోరెన్‌కు గతంలోఇడి పలుసార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వీటిని తిరస్కరిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిపై ఝార్ఖండ్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇడి విచారణకు హాజరయ్యేందుకు సోరెన్‌కు మరో అవకాశమిచ్చింది. ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై సోరెన్‌ను 2022 నవంబరులో ఇడి తొమ్మిది గంటలపాటు విచారించింది.

# అశోక్ గెహ్లాట్ కుమారుని ఆస్తులపై ఇడి సోదాలు



**జైపూర్,డిసెంబరు 3:** ఫారెక్స్ ఉల్లంఘటన కేసులో కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గహ్లోత్ ఆస్తులపై ఇడి నేడు సోదాలు నిర్వహిస్తోంది. రాజస్థాన్‌కు చెందిన హాస్పిటాలిటీ గ్రూప్ ట్రిటాన్ హోటల్స్‌అండ్ రిసార్ట్స్‌ప్రైవేట్ లిమిటెడ్,వర్ధ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శివశంకర్ శర్మ, రతన్‌కాంత్ శర్మ కార్ రెంటల్ సర్వీస్‌లో వైభవ్ గెహ్లాట్ వ్యాపార భాగస్వామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. వైభవ్ గెహ్లాట్ మారిషస్‌కు చెందిన 'శివ్నార్ హోల్డింగ్స్' అనే షెల్ కంపెనీ నుంచి అక్రమ నిధులను ముంబయికి చెందిన ట్రిటాన్ హోటల్స్‌కు మళ్లించారని రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులకు ఫిర్యాదు చేశారు. 2,500 షేర్లను కొనుగోలు చేసి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది అక్టోబర్‌లో ఇడి ముందు వైభవ్ హాజరయ్యారు.

# హమాస్ డిప్యూటీ కమాండర్ హతం!



**జెరూసలెం,జనవరి 3:** సలేహ్ అరౌరీపై దాడితో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. కాల్పుల విరమణపై చర్చలు నిలిచిపోయాయి. తమ సంస్థ అగ్రనేత సలేహ్ అరౌని ఇజ్రాయెల్ డ్రోన్ మట్టుపెట్టడంపై హమాస్ ఆగ్రహంగా ఉంది. గాజాలో మిగిలిన బందీల విడుదల, కాల్పు విరమణ కోసం జరుగుతున్న చర్చలను నిలిపివేసింది. ఈ విషయాన్ని ఆల్ ఆరేబియా పేర్కొంది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా స్పందిస్తూ.. అరౌరీ హత్యను ఉగ్రచర్యలో పోల్చారు. లెబనాన్ సార్వభౌత్వాన్ని ఇజ్రాయెల్ ధిక్కరించినందన్నారు. ఈ దాడికి ముందు.. హమాస్ -ఇజ్రాయెల్ మధ్య డీల్ కుదిరే అవకాశం ఉందన్న వాదనలు వినిపించాయి. ఇప్పటికీ హమాస్ చెరలో 129 మంది ఉన్న విషయం తెలిసిందే. బందీల కుటుంబీకులు మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహును కలిసి హమాస్‌తో ఒప్పందం కోసం ఒత్తిడి చేశారు. తాము ఇప్పటికీ చర్చలు కొనసాగిస్తున్నామని.. వీటికి తుది గడువు విధించలేదని ఇజ్రాయెల్ ప్రధాని అన్నారు. సలేహ్ అరౌరీ హమాస్ అల్-కస్సం బ్రిగేడ్ వ్యవస్థాపకుల్లో ఒకడు. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన ఈ డ్రోన్ దాడి.. 2006 తర్వాత అతి పెద్దది. ఇజ్రాయెల్ బయట కూడా హమాస్ నాయకత్వాన్ని వేటాడుతామని నెతన్యాహు ప్రభుత్వం చేసిన ప్రకటనలో భాగంగా ఈ దాడి జరిగింది. దీనిని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి ఖండించారు. తమ దేశాన్ని సంక్షోభంలోకి లాగేందుకు జరిగిన దాడికి అభివర్ణించారు. సలేహ్ అరౌరీ 2010 నుంచి హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఈ సంస్థ ఉపనేతగా 2017లో ఎన్నికయ్యారు. ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిట్ అప్పగింత ఒప్పంద చర్చల్లో కీలకపాత్ర పోషించాడు. ముఖ్యంగా ఇరాన్ హమాస్ మధ్య సంబంధాల బలోపేతంగా అరౌరీ పాత్రే చాలా కీలకం. అతడి మరణం ఒక రకంగా ఇరాన్‌కూ ఇబ్బందికరమే.

2015లో అరౌరీలో అమెరికా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా పేర్కొంది. అతడి సమాచారం అందిస్తే 5 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది. బీరుట్‌లో అరౌరీపై డ్రోన్ దాడి సమాచారాన్ని ఇజ్రాయెల్ గోప్యంగా ఉంచింది. తన మిత్రదేశమైన అమెరికాతో కూడా ఉంది... సంప్రదించుకోలేదు. గాజాలోని అల్-షిఫా హాస్పిటల్‌ను హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు కమాండ్ సెంటర్‌గా వాడుకొన్నాయని అమెరికా ధ్రువీకరించింది. అమెరికా రహస్య ఇంటెలిజెన్స్ సమాచారం దీనిని వెల్లడించింది. హమాస్, సీజేఐ సంస్థలు ఇక్కడ బందీలను దాచినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ దళాలు ఇక్కడకు రావడానికి ముందే వారిని తరలించినట్లు వెల్లడించింది.

# మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన లెఫ్ట్, కాంగ్రెస్

## కేరళలో ప్రధానిమోడీ



**త్రిశూర్,జనవరి 4:** మహిళా రిజర్వేషన్ బిల్లును కావాలనే వామపక్షాల పార్టీలు, కాంగ్రెస్ పార్టీ జాప్యంచేసాయని ప్రధానిమోడీ ఆరోపించారు. అదే భారతీయ జనతాపార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసి తమ కర్తవ్యాన్ని నిరూపించుకున్నదని ప్రధాని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన నారిశక్తి వందన్ అభియాన్ ఇపుడు చట్టరూపంలోకి వచ్చిందని చెప్పిన మోడీకేరళలో భారీ ఎత్తున జరిగిన మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఈ బిల్లు కారణంగానే రిజర్వేషన్లతో మహిళా సాధికారతను మరింత పెంచవచ్చన్న లక్ష్యంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వామపక్ష, కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళా శక్తిని తక్కువ అంచనావేసాయని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు లోక్‌సభలో మహిళా బిల్లును జాప్యంచేసాయని అయినా కూడా ఇపుడు చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. నిరుపేదలు, మహిళ, యువత, రైతుల సంక్షేమం అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, వీరి అభ్యున్నతే దేశ అభివృద్ధి అని మోడీ అన్నారు. కేంద్రం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యకలాపాల వల్లనే దేశంలో ఇపుడు మోడీస్ గ్యారంటీ అన్న నినాదం పెరిగిందన్నారు. ట్రిపుల్‌తలాక్‌నుంచి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ప్రసాదించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఎల్డీఎఫ్, యుడిఎఫ్ కూటమిలు కేరళలో ప్రభుత్వాలు ఏర్పాటుచేసాయని తెలిపారు. మహిళలకోసం ఏకార్యక్రమాలు చేయలేదన్నారు. ట్రిపుల్ తలాక్ పట్ల గతంలోని పార్టీలు పట్టించుకోలేదని, తనను ఆశీర్వదించేందుకు ఇకనకడికి చాలామంది మహిళలు వచ్చారని అన్నారు. వారణాసినుంచి ఎంపి కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాశీని శివ నగరంగా పిలుస్తారన్నారు. మహిళా సదస్సులో పాల్గొనడంద్వారా ప్రధానిమోడీ కమ్యూనిస్టుల కంచుకోటలో కాలుపెట్టినట్లయింది. వాయనాడు నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అందువల్లనే కాంగ్రెస్‌పైనా పరోక్ష విమర్శలు గుప్పించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోడీ కేరళ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మరోసారి ఇడి విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు..

**న్యూఢిల్లీ, జనవరి 3:** మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావడం లేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమాచారం ఇచ్చారు. కేజ్రీవాల్‌కు ఇప్పటివరకు మూడుసార్లు ఇడి నోటీసులు ఇచ్చింది. బుధవారం ఆయన విచారణకు హాజరు కావాల్సిఉంది. కానీ తానురావడంలేదని ఇడికి సిఎం సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆప్ స్పందించింది. 'దర్యాప్తు సంస్థకు సహకరించడానికి కేజ్రీవాల్ సిద్ధంగాఉన్నారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఈనోటీసులుఎందుకుపంపారు? ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం ఇది. ఆయన్ను అరెస్టుచేసే ఉద్దేశంకనిపిస్తోంది' అని పార్టీ ఆరోపించింది. మద్యంకుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారించిన విషయం విదితమే.

# జపాన్ అణుప్లాంట్‌లో పెరిగిన నీటి మట్టం



**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపానికి గురైన ఇషికావా ప్రిఫెక్చర్‌లో తాజాగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. నోటో ప్రాంతంలోని షికా అణువిద్యుత్ ప్లాంట్‌లో నీటిమట్టం పెరిగినట్లు తనిఖీల్లో తేలింది. దీనిని నిర్వహిస్తున్న హోకురికు ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ సిబ్బంది సునామీ హెచ్చరికల అనంతరం తనిఖీలు చేశారు. సముద్రపు జలాలను తీసుకొనే చోట నీటి మట్టం దాదాపు మూడు మీటర్లు పెరిగినట్లు గుర్తించారు. సాధారణంగా ఈ ప్లాంట్‌లోని కూలింగ్ వ్యవస్థ కోసం సముద్ర జలాలను వినియోగిస్తారు. ఈ ప్లాంట్‌లోని 1వ రియాక్టర్ వద్ద నిర్మించిన నాలుగు మీటర్ల రక్షణ గోడ కొన్ని సెంటీమీటర్ల మేరకు ఒరిగిపోయినట్లు సిబ్బంది గుర్తించారు. బయటి నుంచి విద్యుత్తును లోపల రియాక్టర్లకు పంపించే ట్రాన్స్‌ఫార్మర్ పైపులు దెబ్బతిన్నాయి. కొన్ని వ్యవస్థలు పనిచేయడంలేదు. దీంతోపాటు భూకంపం కారణంగా ఏర్పడ్డ పగుళ్ల నుంచి చమురు లీకేజీ అవుతున్నట్లు అనుమానాలున్నాయి. బయటకు వచ్చిన చమురును గుర్తించేందుకు వీలుగా పనులు చేపట్టారు. ఈ ప్లాంట్‌లోని 1,2 నెంబర్ల రియాక్టర్లు చాలా కాలంగా ఉపయోగంలో లేవని చెబుతున్నారు. రియాక్టర్‌లోని సంక్లిష్ట పరికరాలకు ఇతర మార్గాల్లో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో స్వల్ప స్థాయి పేలుడు సంభవించి, ఏదో కాలిపోతున్న వాసన వచ్చిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. భూకంపం వచ్చి 48 గంటలుదాటినా మధ్యజపాన్‌లో వేల కుటుంబాలకు నీరు, విద్యుత్ అందుబాటులోకి రాలేదు. ఇషికావా, వాజిమా, సుజు నగరాల్లో 40 వేల గృహాలకు బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదు. ఇషికావాలో 95 వేల ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది.

# అసోంలో ఘోర ప్రమాదం

## 14 మంది దుర్మరణం

**దిస్‌పూర్(అసోం), జనవరి 3:** అసోంలోని దిస్‌పూర్‌ప్రాంతంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 45 మందితో వెళుతున్న బస్సు ఓ ట్రక్కుని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 14 మంది మరణించారు. 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం తెల్లవారు ఝామున ఈప్రమాదంజరిగింది. తీన్‌సుకియాలోని తిలింగ మందిర్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తీన్‌కతియాలోని తిలింగ్‌మందిర్‌కు వెళ్లడానికి 45 మంది బుధవారం ఉదయం మూడు గంటలకు బయలుదేరారు. మరికొద్దినిమిషాలు అయితే గమ్యస్థానానికి చేరుకుంటారు. ఈ క్రమంలోనే దేర్గావ్‌వదనదకు రాగానే ఎదురుగా వచ్చిన ట్రక్కును ఢీకొట్టింది. మార్గరీటా బొగ్గు క్షేత్రంనుంచి బొగ్గులోడ్‌తోవస్తున్న ట్రక్కును ఈ వాహనం ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో 14మంది అక్కడికక్కడే మరణించారని పోలీసులు తెలిపారు.

మృతదేహాలను పోస్టుమార్టానికి పంపినట్లు వెల్లడించారు. 27 మంది తీవ్రంగా గాయపడానడరని తెలిపారు. క్షతగాత్రులను జోర్హాట్ మెడికల్‌కాలేజికి తరలించినట్లు పేర్కొన్నారు. కొందరిపరిస్థితి విషమంగా ఉందని మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజు గడువు 8 వరకు పెంపు

### అపరాధ రుసుం రూ. 500తో అవకాశం, ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వ పరీక్షల డైరక్టర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 10వతరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు గడువును పెంచారు. అపరాధ రుసుం రూ. 500తో ఈ నెల 8 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుంతో ఈ నెల 3వరకు ఉన్న గడువును కాస్త 8 వరకు పొడిగించారు. నవంబర్ 1నుంచి ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రూ. 500 అపరాధ రుసుంతో ఈ నెల 8 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పెంచిన పరీక్ష ఫీజు గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని కృష్ణారావు సూచించారు.

# హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ వద్దు

### పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్,జనవరి3,ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలో ఫార్మసిటి ఏర్పాటుచేసి పర్యావరణం పై, వ్యవసాయంపై ప్రతికూల పరిస్థితులు కల్పిం చవద్దని జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును బుధవారం ఆయనతో పాటు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్‌సెల్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, పర్యా వరణశాస్త్రవేత్త బాబురావ్‌లలో కలిసి ఆయన కలిసినారు. ఈ సందర్భంగా గత ప్రభు త్వం ప్రతిపాదించిన నిర్ధేశిత స్థలం నుంచి ఫార్మసిటిని మార్పుచేయాలని వారుకోరారు. ఫార్మసిటి ఏర్పాటులో ప్రజాప్రయోజనాలకంటే స్వప్రయోజనాలు అధికంగావున్నాయని కోదండరెడ్డి వినతిపత్రంలో ఎత్తిచూపారు.

# మహిళలు విద్యావంతులు కావాలని ఆశించిన సావిత్రి బాయి పూలే

### గాంధీభవన్‌లో సావిత్రి బాయిపూలే 193వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, జనవరి3,ప్రభాతవార్త:** మహిళలు విద్యావంతులైతేనే సమాజం బాగుపడుతందని, అందుకే వారికి విద్యాబుద్ధులు అందించాలని సావిత్రి బా పూలే సమాజసంస్కరణకు ఉద్యమించిన ఉపాధ్యాయురాలని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం గాంధీభవన్ ప్రకాశంహాల్‌లో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్ మెట్టు సాయికుమార్ బిసి ఫెడరేషన్ సమితి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ మత, కులవివక్ష, అణిచివేత లేని సమాజ నిర్మాణంకు మహిళలు చదువుతో చైతన్యం చేసుకోవాలని అన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలి: లక్ష్మణ్

### రాష్ట్ర కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం మీద విచారణ జరిపించాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిని బయట పెడతామని కాంగ్రెస్ ఎన్నికల ముందు చెప్పిందన్నారు. సిబిఐ విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించి, ఇప్పుడు పదవి విరమణ చేసిన జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సిఎం ఆదేశించారన్నారు. సిబిఐ విచారణ చేపిస్తామని చెప్పి, ఇప్పుడు రిటైర్డ్ సిట్టింగ్ న్యాయవిచారణకు ఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు. మేడిగడ్డ వరకు ఎందుకు అవినీతిని పరిమితం చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం మీద విచారణ జరిపించాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణ కోరాలని, మిగిలిన సొమ్మును కక్కించాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒక్కటే అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మహిళల స్వశక్తికరణ కోసం పూలే పాటు పడ్డారన్నారు. ఆమె తొలి ఉపాధ్యాయురాలిగా పనిచేశారన్నారు. పూలే ఆశయాలను మోడి కొనసాగుతున్నారన్నారు. కేంద్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు మోడి మహిళా బిల్లును తీసుకువచ్చారన్నారు.

# బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయొద్దు

### ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం: ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు, అప్పులతో ప్రజా ధనాన్ని లూటీ చేయకుండా ప్రజలకిచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సూర్యాపేటలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఓటమికి గల కారణాలను, లోటుపాట్లను విశ్లేషిస్తూనే వాటిని సరిదిద్దుకొని అన్ని నియోజవర్గాల్లో పార్టీశ్రేణులు రాబోయ పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పార్టీ క్యాడర్ ధైర్యం కోల్పోవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కొద్దిరోజులే అయినందున విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని అడ్డగోలుగా లూటీచేస్తే బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే భవిష్యత్‌లో కాంగ్రెస్‌కి పడుతుందని హెచ్చరించారు.

# పోలీసుల అదుపులో సైబర్ నేరస్థుడు

### దేశవ్యాప్తంగా 277 కేసుల్లో నిందితుడు

**సంగారెడ్డి టౌన్, జనవరి 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 277 కేసుల్లో నేరగాడయిన కర్ణాటకలో బెంగళూరుకు చెందిన జితేందర్ సింగ్ (30)ను సంగారెడ్డి పోలీసుల అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేస్ చెన్నూరి కథనం ప్రకారం బెంగళూరులోని జెపి నగర్‌కు చెందిన జితేందర్ సింగ్ తెలంగాణతోపాటు భారత దేశంలోని ఆయా రాష్ట్రాలలో సైబర్ నేరాలకు పాల్పడ్డాడన్నారు. అమాయ ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని ఉద్యోగాలు, రుణాలు ఇప్పిస్తానంటూ, ఆన్‌లైన్ ఆటల పేరిట పలు సైబర్ మోసాలకు పాల్పడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 84 కేసులలో నిందితుడిగా ఉన్నాడన్నారు. సైబర్‌నేరాలకు పాల్పడిన జితేందర్ సింగ్ 60ఫోన్ నంబర్లు, 63 ఐఎంఈఏలు, 13బ్యాంక్ ఖాతలు వినియోగించినట్లు గుర్తించామన్నారు. సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల, బిడియల్ భానూర్ పోలీసు ఠాణాలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న జితేందర్ సింగ్‌ను సంగారెడ్డి జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు పిటి వారెంట్‌పై న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టారన్నారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండాలని, ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దన్నారు. సైబర్ నేరాలకు గురయితే వెంటనే 1930కి కాల్ చేయాలని, ఎన్‌సిఆర్‌బి పోర్టల్ నందు అయినా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ సూచించారు.

# ఎఐసిసి తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షితో మల్లు రవి సమావేశం

**హైదరాబాద్, జనవరి3,ప్రభాతవార్త:** కాంగ్రెస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో వుండి వారి సమస్యలను పరిష్కరించేందుకు మార్గనిర్దేశనం చేస్తూ వుండాలని మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రప్రభుత్వానికి సూచనలు సలహాలు కూడా అందించాలని తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షి అన్నారు. బుధవారం దీపాదాస్ మున్షిని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి లాంఛనంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్షిమాట్లాడుతూ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు వాటిని చేరవేసే వారదులగా వుండాలని దీని వల్ల సంస్థగతంగా పార్టీ బలోపేతం కావడానికి వీలవుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రరాజకీయాలపై ప్రజాపాలనపై కార్యకర్తలు అవగాహన కలిగి వుండాలని దీనికి టిపిసిసి కార్యవర్గం కూడా కృషిచేయాలని ఆమె కోరారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సమరోత్సహంగా పనిచేసేలా చూడాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీలో కార్యకర్తలు నాయకులు సమన్వయంతో కలిసి పనిచేశారని ఇదే స్ఫూర్తి కూడా కొనసాగించాలని ఆయన తెలిపారు.

# యాసంగిలో 40 శాతం సన్నాలు వేయండి

### రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో మొత్తం వరి సాగు విస్తీర్ణంలో 40 శాతం సన్న రకాలు వేస్తే మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో పండించిన సన్నాలను మార్కెట్లలో క్వింటా మద్దతు ధరను మించి 2,600 రూపాయల నుండి 3,400 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో సన్నాలపై దృష్టిసారించాలని శాస్త్రవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద దాదాపు 50 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో సన్న రకాలకు సంబంధించి 8 రకాల వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. వీటిలో తెలంగాణ సోనా, కూనారం-1638, వరంగల్-962, జగిత్యాల-24423, కూనారం సన్నాలు, ఆర్ఎస్ఆర్-10754, కాటన్ దొర సన్నాలు, జగిత్యాల సాంబరకాలను ఈ యాసంగి సీజనులో సాగు చేస్తే మేలని చెబుతున్నారు.

# స్త్రీజన సముద్ధరణకు అంకితమైన మహామనిషి సావిత్రిభాయిపూలే: కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** స్త్రీలకు విద్యతో సమాజ ప్రగతిని మహోన్నతంగా సాధించవచ్చుని, ప్రత్యేక పాఠశాలు నెలకొల్పి, విద్యాబుద్ధులు నేర్పిన తొలి భారత ఉపాధ్యాయురాలిగా సావిత్రిభాపూలే సేవలు చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సావిత్రిభాపూలే 193వ జయంతిని తెలంగాణ జనజాగృతి ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వాహక సంస్థ అధినేత కెపి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఎంపి వి.హన్మంతరావు హాజరై సావిత్రిభాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీ జాతి సముద్ధరణకు ఆమె చేసిన సేవలు నిరుపమానమైనవన్నారు. పూలే దంపతుల ఆశయ సాధన దిశగా చట్టసభలలో మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడానికి వీలుగా ప్రత్యేక చట్టంను తీసుకువస్తున్న ఘనత తమదేనని అన్నారు. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయురాలుగానే కాకుండా, సంఘ సంస్కర్తగా, మానవ హక్కుల నేతగా సావిత్రిభాపూలే చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శనీయమైనదే అని అన్నారు. వి.హన్మంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మహిళా విశ్వవిద్యాలయానికి సావిత్రిభాపూలే పేరును పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు నాగ పరిమళ, ఉషశ్రీ, పల్లవి, పద్మావతి పాల్గొన్నారు.



సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# విజయవంతంగా అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం

### టీఎస్ఆర్టీసీకి అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తాం: సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటాం : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. టీఎస్ఆర్టీసీ నిర్వహణకు సంబంధించి అవసరమైన పూర్తి ఆర్థిక సహకారాన్ని అందించాలని అధికారలను ఆదేశించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు చేస్తున్న సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ స్కీం కింద ఇప్పటి వరకు 6.5 కోట్ల మంది మహిళలు ప్రయాణించడం గొప్ప విషయమన్నారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాగే, నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సిసిఎస్, ఇతర సెటిల్మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద సగటున రోజుకు 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారనీ, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా రోజువారీ నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజల సంస్థ అనీ, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

సంస్థను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామనీ, టికెట్ ఆదాయంపైనే కాకుండా లాజిస్టిక్స్, కమర్షియల్ వంటి టికెటేతర ఆదాయంపైన సైతం సంస్థ దృష్టి సారించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకష్ణారావు, ఆర్అండ్‌బి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జన్నార్, ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నకిలీ ఔషధాల రాకెట్‌ను ఛేదించిన డిసిఎ: రూ.22.95 లక్షల నకిలీ మందుల పట్టివేత

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ ఔషధాలను సరఫరా చేస్తున్న ముఠాల భరతం పడుతున్న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) తాజాగా మ రో ముఠా బాగోతాన్ని రట్టు చేసింది. ఈ సందర్భంగా 22.95 లక్షల రూపాయల విలువచేసే నకిలీ మందులను పట్టుకుంది. డిసిఎ డైరక్టర్ కమలాసన్ రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. యుపిలోని ఘజియాబాద్ నుంచి శివార్లలోని ఉప్పల్‌లోని ఓ గోదాముకు భారీగా నకిలీ ఔషధాలు వస్తు న్నాయన్న సమాచారంతో డిసిఎ అధికారులు బుధవారం దాడిచేయగా నకిలీ మందులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా పువ్వాడ లక్ష్మణ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.



# 17 నాటికి అభయహస్తం దరఖాస్తుల డేటాఎంట్రీ పూర్తి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీలను ఈనెల 17వ తేది నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణ, దరఖాస్తుల డాటా ఎంట్రీలపై జిల్లా కలెక్టర్‌లలో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్‌లను సిఎస్ అభినందించారు. ఈనెల 6వ తేదీన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన వెంటనే దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారుల, మండల డెవలప్‌మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్‌వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగానూ జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రైనీ ఆఫ్ ట్రైనర్‌లకు 4వ తేదిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, వీరు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5వ తేదిన శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈనెల 5వ తేది నుంచి 17వ తేది వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తిచేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్భంగా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్‌నెంబర్, వైట్ రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగానూ, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రైవేటు డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. మంగళవారం వరకు 57 లక్షల దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు మరోసారి దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియా, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్‌రోస్, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

# భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థవిజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(భాషలు)గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రెం గౌరీశంకర్‌రావు బుధవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్ స్థాయి వారే పనిచేయాలన్న ప్రభుత్వ నియమాన్ని, సమాన పనికి సమాన వేతనమన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ దశాబ్దాలుగా లాంగ్వేజ్ పండిట్(తెలుగు, హిందీ, ఉర్దూ)లను సెకండరీ గ్రేడ్ స్థాయిలో ఉచి వెట్టిచాకిరీ చేయించుకుంటున్న విధానాన్ని రద్దు పరచి, ఉన్నత తరగతులు బోధించే భాషోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. 2021 ఫిబ్రవరి 5న వచ్చిన జీవో నంబర్ 2, 3 ద్వారా ప్రభుత్వం ఎల్‌పీ భాషాలకు మాత్రమే ఎస్ఏ భాషలుగా పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దానికి వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారిని సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఆ తీర్పును అంగీకరించక పునః సమీక్షకు కోర్టును కోరిందని చెప్పారు. భాషా పండితులు తమ పూర్తి సర్వీసు కాలంలో ఎటువంటి పదోన్నతికి నోచుకోకుండా పదవీ విరమణ పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు కల్పించి న్యాయంచేయాలని వారు ముఖ్యకార్యదర్శిని కోరారు.

# ముసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** మూసినదిపై రూ.52కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో జరుగుతున్న పులు అభివృద్ధి పనులను బుధవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను సమీక్షించారు. ముందుంగా చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఎఫ్‌సిఐ గోడౌన్ వరకు చేపట్టనున్న ఫార్మేషన్ రోడ్డు పనులను రైల్వే, ఫారెస్టు ఎస్ఆర్‌డిపి ఉన్నతాధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రజాపాలన సందర్భంగా భోలక్‌పూర్ అంజుమాన్ స్కూల్‌లో ఏర్పాటు చేసి కౌంటన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. ఆ తరువాత అంబర్‌పేట సర్కిల్ గోల్నాక వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణను పరిశీలించారు. ఆ తరువాత ముసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ నబ్రిడ్జి 29.5 మీటర్ల పొడవు గల బ్రిడ్జి ఆరు లైన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే 3.5 మీటర్ల ఫుట్‌పాత్‌తో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం తొందరగా అందుబాటులోకి తేవడానికి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, దీనికి అవసరమైన భూసేకరణ పూర్తిచేయాలని ఆదేశించారు. కమిషనరన వెంట ఈఎన్‌సి జియాఉద్దిన్, ఎస్ఆర్‌డిపి సిఈ దేవానంద్, ఎస్ఈ రవీందర్‌రాజలు పాల్గొన్నారు.

**కమిషనర్‌ను కలిసి డిప్యూటీ మేయర్:** నూతన సంవత్సరం సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**జిహెచ్ఎంసి పరిధిలో ప్రజాపాలనకు 16,48,369 దరఖాస్తులు:** జిహెచ్ఎంసి పరిధిలోని ఏడు జోనల్ పరిధిలో మొత్తం 16,48,369 దరఖాస్తులు వచ్చాయని అధికారులు ప్రకటించారు. అభయహస్తం పథకానికి 13,49,202 దరఖాస్తులు అందగా, ఇతర వాటికి 2,99,167 దరఖాస్తులు అందాయి. బుధవారం ఒక్కరోజే అభయహస్తం పథకానికి 2,17,812 దరఖాస్తులు అందగా, ఇతరవాటికి 75,756 మొత్తం కలిపి 2,96,568 దరఖాస్తులువచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి దావోస్ పర్యటన ఖరారు: మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగిరతరం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇద్దరు దావోస్‌కు జనవరి 14న వెళ్ళుతున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. గాంధీభవన్‌లో టిపిసిసి కార్యవర్గ సమావేశం అనంతరం అందులో జరిగిన చర్చల సారంశంను విలేఖరులకు వివరిస్తూ దావోస్‌లో నాలుగురోజుల పాటుముఖ్యమంత్రి,పరిశ్రమల మంత్రి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పనిచేసిన నేతలను గుర్తించి వారి స్థాయిని బట్టి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు చేసేందుకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలు తెలుసుకుంటామని పిసిసి కార్యవర్గం నిర్ణయించిందని అన్నారు. 11,12,13 తేదిల్లో పార్లమెంట్ ఇంచార్జీలు మంత్రులు నేతలతో లోకసభ ఎన్నికల పై చర్చలు వుంటాయని వివరించారు. నెలరోజుల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చ జరిగింది,.

# ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలి

### ఇసి వికాస్‌రాజ్‌కు ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ప్రోత్సాహక గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ట్రెసా ప్రతినిధి బృందం అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసి ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే, జిల్లా కలెక్టర్ల ప్రతిపాదనల ప్రకారం అదనపు బడ్జెట్ కేటాయించాలనీ, కోరారు. దీనిపై వికాస్ రాజ్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలో రిటర్నింగ్ అధికారులు, సహాయక రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక వేతనం అందిస్తామని అదనపు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. కాగా, ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన వారిలో ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి నజీమ్ ఖాన్, మునీర్, నిజామాబాదు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి, షకీల్,డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, సభ్యులు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కు.ని వికటించటంతో మహిళ మృతి

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 3 ప్రభాతవార్త :** పాతబస్తీకి చెందిన ఓ మహిళ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫరేషన్ వికటించటంతో మృతి చెందిన సంఘటన కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు కాలాపత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ దాలి నాయుడు కథనం ప్రకారం పాతబస్తీకి చెందిన మహ్మద్ అలీ భార్య రేష్మా బేగంకు డిసెంబరు నెల 17వ తేదీన నవాబ్ సాహెబ్‌కుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యులు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేశారు. ఆఫరేషన్ వికవించటంతో రేష్మా బేగం అనారోగ్యం పాలైంది. తీవ్ర అనారోగ్యానికి గురైన రేష్మా బేగం డిసెంబరు నెల 26వ తేదీన మెరుగైన వైద్యం కోసం ఓవైసీ ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేష్మా బేగం జనవరి నెల 1వ తేదీన మృతి చెందింది. ఆసుపత్రికి చెందిన డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నా భార్య మృతి చెందిందంటూ ఆరోపిస్తూ భర్త మహ్మద్ అలీ కాలాపత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు ఆసుపత్రికి చెందిన వైద్యులపై 304ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జీవో 2ను రద్దు చేసి కొత్త జీవో జారీ చేయాలి

### జనరల్ కేటగిరీ వారిని ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో నింపొద్దు

### డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కకు బీటీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 2 అడిక్వేసీ అనే పదంతో ప్రమోషన్లలో ఇబ్బంది కలుగుతుందని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య కల్పదర్శి, ప్రధాన కార్యదర్శి ఎం గంగరాజు బుధవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 2ను రద్దు చేసి కొత్త జీవోను జారీ చేసేలా చూడాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీలలో ఉన్న అభ్యర్థులను జనరల్ కేటగిరీలో అర్హత కలిగి ఉండిన వారిని జనరల్ కేగటిరీలో ప్రమోషన్లు ఇవ్వడం లేదని వాటిని కూడా రిజర్వేషన్ కోటాలో భర్తీ చేయడం జరుగుతుందని.. అలా చేయడంవలన ప్రమోషన్లు రిజర్వేషన్లకు సంబంధించినటువంటి అంశం పూర్తిగా నిర్వీరమవుతుందని ఇటీవల హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కోర్టులో స్టే వెకేట్ తీసుకోవడం వలన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరిగే ప్రమాదం ఉందని కావున దీనిని తొలగించి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# భారీగా ఐపిఎస్ అధికారుల బదిలీ..పలువురికి పదోన్నతులు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో మరోసారి భారీగా ఐపిఎస్ అధికారులు(23) బదిలీ అయ్యారు. ఈ మేరకు సర్కారు బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అయిన వారి వివరాలు ఇలావున్నాయి. పోలీసు నియామక మండలి ఛైర్మన్‌గా వున్న వివి శ్రీనివాసరావును టెక్నికల్ సర్వీస్ విభాగంలో నియమించగా వెయిటింగ్‌లో వున్న గజరావు భూ పాల్‌ను డిజిపి కార్యాలయంలో కో-ఆర్డినేషన్ డిఐజిగా బదిలీ చేశారు. రామగుండం ఎసిపిగా వున్న రెమా రాజేశ్వరిని పదోన్నతిపై మహిళా భద్రతా విభాగం డిఐజిగా బదిలీ చేయగా గ ద్వాల్ జోగులాంబ జోన్ డిఐజిగా వున్న ఎల్ఎస్ చౌహాన్‌ను ఆమె స్థానంలో నియమించారు. వెయిటింగ్‌లో వున్న ఎన్ జోయల్ డేవిస్‌ను పదోన్నతిపై గద్వాల్ జోగులాంబ జోన్ డిఐజి గా బదిలీ చేయగా ఖమ్మం కమిషనర్‌గా వున్న విష్ణు వారియర్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని తూర్పు మండల డిసిపిగా వున్న సునీల్‌దత్‌ను ఖమ్మం కమిషనర్‌గా బదిలీ చేయగా మహిళా భద్రతా విభాగం ఎస్‌పిగా వున్న పద్మజను రాచకొండలోని మల్కాజిగిరి డిసిపిగా నియమించారు. పోలీసు అకాడమిలో ఎస్‌పిగా వున్న జాన కి షర్మిలను నిర్మల్ ఎస్‌పిగా నియమించగా మల్కాజిగిరి డిసిపిగా వున్న జానకి ధరావత్‌ను నగరంలోని దక్షిణ, తూర్పు మండల డిసిపిగా నియమించారు. వెయిటింగ్‌లో వున్న ఎస్‌పి రా జేంద్ర పసాద్‌ను సిఐడిలో నియమించగా, ఆదిలాబాద్ ఎస్‌పిగా వున్న ఉదయ్‌కుమార్ రెడ్డిని ట్రాన్స్‌కోలో నియమించారు. ఓఎస్‌డిగా వున్న గౌస్ ఆలంను పదోన్నతిపై ఆదిలాబాద్ ఎస్‌పిగా నియమించగా వెయిటింగ్‌లో వున్న వినీతను మాదాపూర్ డిసిపిగా మేడ్చల్ డిసిపిగా వున్న శబరీష్‌ను ములుగు ఎస్‌పిగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న నికిత పంత్‌ను మేడ్చల్ డిసిపిగా నియమించగా రాచకొండలో క్రైం డిసిపిగా వున్న అనురాధను సిద్దిపేట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న ప్రవీణ్ కుమార్‌ను ఎల్‌బి నగర్ డిసిపిగా బదిలీ చేయగా నగరంలోని దక్షిణ, తూర్పు మండల డిసిపిగా వున్న రోహిత్ రాజ్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పిగా నియమించారు. నగరంలోని దక్షిణ, మధ్య మండల డిసిపిగా వున్న బాలస్వామిని మెదక్ ఎస్‌పిగా బదిలీ చేయగా ములుగు ఓఎస్‌డిగా వున్న అశోక్ కుమార్‌ను జయశంకర్ భూపాలపల్లి ఓఎస్‌డిగా నియమించారు. వెయిటింగ్‌లో వున్న నాన్ కేడర్ ఎస్‌పి వెంకటేశ్వర్లును సిటీ ట్రాఫిక్ విభాగంలో సిహెచ్ ప్రవీణ్‌ను రాజేంద్ర నగర్ డిసిపిగా నియమించారు.

**21 మంది నాన్ కేడర్ ఎస్‌పిలకు స్థాన చలనం**

ఇదిలావుండగా వీరితో పాటు 21 మంది నాన్ కేడర్ ఎస్‌పిలను కూడా సర్కారు స్థాన చలనం కలిగించింది. ఎసిబి జెడిగా శ్రీనివాస్ రెడ్డి, టి.నాబ్ ఎస్‌పిలుగా రఘువీర్, భాస్కర్, పోలీసు అకాడమి డైరక్టర్‌గా వెంకటేశ్వర్లు, నిఘా విభాగం ఎస్‌పిగా ప్రసన్న రాణి, హైదరాబాద్ అడ్మిన్ అదనపు డిసిపిగా ఇక్బాల్ సిద్దిఖీ, రాచకొండ ట్రాన్స్‌పోర్ట్ డిసిపిగా చంద్ర మోహన్, రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా కరుణాకర్, ట్రాఫిక్ డిసిపిగా మనోహర్, సైబర్ క్రైం డిసిపిగా శిల్పవల్లి, ఇంటలిజెన్స్ ఎస్‌పిగా రవీందర్ రెడ్డి, సైబరాబాద్ మహిళా భద్రతా విభాగం డిసిపిగా సుజన, సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్‌పిగా దేవేందర్ సింగ్, వెయిటింగ్‌లోవున్న కరుణాకర్‌ను రాచకొండలో నియమించారు.

సైబరాబాద్ క్రైం డిసిపిగా నరసింహను, డిజిపి కార్యాలయం లో ఎఐజిగా రమణ కుమార్‌ను, శ్రీనివాస్‌ను సిఐడిలో నియమించారు. ఆపురేందర్ రెడ్డిని గ్రే హౌండ్స్‌కు సునీతారెడ్డిని మహేశ్వరం డిసిపిగా బదిలీ చేశారు. రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డిని సిఐడిలో నియమించగా ఎల్‌బి నగర్ డిసిపిగా వున్న సాయిశ్రీని సిటీలోని తూర్పు మండల డిసిపిగా బదిలీ చేశారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన మాజీ గవర్నర్ పిఎస్ రామ్మోహన్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి3: రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, తమిళనాడు మాజీ గవర్నర్ పిఎస్ రామ్మోహన్‌రావు ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం సచివాలయంలో ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు.

## నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలపై గవర్నర్ నిర్ణయం అన్యాయం

**హైకోర్టులో బిఆర్ఎస్ పిటిషన్ దాఖలు: నేడు విచారణకు వచ్చే అవకాశం**

హైదరాబాద్, జనవరి3, ప్రభాతవార్త: నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించకుండా తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌లో గవర్నర్ కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది. ఈ పిటిషన్ గురువారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. శాసనమండలిలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను నామినేట్ చేస్తూ గత సెప్టెంబర్‌లో అప్పటి సిఎం కేసిఆర్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి తీర్మానించి ఆమోదం కోసం గవర్నర్‌కు పంపిందని, కేబినెట్ తీర్మాణనానికి వ్యతిరేకంగా గవర్నర్ తిరస్కరించారని పిటిషన్‌లో బిఆర్ఎస్ పార్టీ కోర్టుకు నివేదించింది.

# ఎపి, తెలంగాణ కేడర్ బదలాయింపు వివాదం

## క్యాట్ తీర్పును హైకోర్టు కొట్టి వేయడంతో తెలంగాణలో ఉన్న ఎపి కేడర్ ఐపిఎస్‌లకు ఊరట

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఎనిమిదేళ్లుగా ఉమ్మడి ఎపి క్యాడర్ బ్యూరోక్రాట్లలో దుమారం రేపుతున్న ఎపి, తెలంగాణ కేడర్ బదలాయింపు వివాదంపై తెలంగాణ హైకోర్టు బుధవారం వెలువరించిన తీర్పు తెలంగాణలో పనిచేస్తున్న నలుగురు ఐపిఎస్ అధికారులకు ఊరటనిచ్చింది. 2016 నుంచి ఉమ్మడి ఎపి క్యాడర్ బ్యూరోక్రాట్లలో ఎపి, తెలంగాణ కేడర్ బదలాయింపు వివాదం కొనసాగుతుండడం తెలిసిందే. ఉమ్మడి ఎపి హయాంలో ఎపి కేడర్ పొందిన కొందరు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు 2014లో తెలంగాణ, ఎపికి వేరు వేరుగా కేటాయించబడడం విదితమే. ఇందులో కొందరు స్వచ్ఛందంగానే ఇరు రాష్ట్రాలకు వెళ్లగా మరికొందరు డిఓపిటి (డైరక్టరేట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్) ఆదేశాలను పాటించి తమకు కేటాయించిన రాష్ట్రానికి వెళ్లారు. అయితే కొందరు మాత్రం తాము పలానా రాష్ట్రంలోనే వుంటామని క్యా ట్ (సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్)ను ఆశ్రయించి తమకు అనుకూలంగా ఆదేశాలు పొందారు. ఇలా క్యాట్ నుంచి ఆదేశాలు పొందిన వారు తెలంగాణలో వుండేందు కే ఎక్కువగా మక్కువ చూపారు. అప్పట్లో ఎపిలో ఎలాంటి మౌలిక వసతులు లేక పోవడంతో చాలా మంది బ్యూరోక్రాట్లు అక్కడికి వెళ్లేందుకు అయిష్టత వ్యక్తం చేశారు. అయితే క్యాట్‌ను ఆశ్రయించిన బ్యూరోక్రాట్ల విషయంలో మరికొందరు బ్యూరోక్రాట్లు హైకోర్టులో సవాల్ చేశారు. ఇది సరైన విధానం కాదని, కేంద్ర సర్వీసుల్లో వున్న వా రు ఏ రాష్ట్రంలో పోస్టింగ్ లభిస్తే అక్కడ విధులు నిర్వహించాలని, ఈ మేరకు హైకోర్టు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. దీనిపై హైకోర్టులో 2016 నుంచి కొనసాగిన వాదనలు గత ఏడాది జనవరి నెల వరకు సాగాయి. చివరగా అప్పట్లో తెలంగాణ చీఫ్ సెక్రటరీగా వున్న సోమేశ్వరరావును ఉన్న ఫళంగా ఎపికి బదిలీ చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు సంచలనం రేపాయి. సోమేష్ కుమార్‌ను వెంటనే రిలీవ్ చేయాలని ఎపి కేడర్‌కు చెందిన ఆయన వెంటనే ఎపిలో రిపోర్టు చేయాలని ఆ దేశించింది. చివరగా ఈ విషయంలో సోమేశ్వరరావును డిఓపిటికి వెళ్లేందుకు కూడా హైకోర్టు అవకాశం ఇవ్వలేదు. దీంతో అప్పట్లో తెలంగాణ చీఫ్ సెక్రటరీగా వున్న సోమేశ్వరరావు వె ంటనే రిలీవ్ అయి ఎపిలో రిపోర్టు చేసి అక్కడ కొంతకాలం పనిచేసి విఆర్ఎస్ తీసుకున్నారు. అనంతరం సోమేశ్వరరావును అప్పటి బిఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ సలహా దారుగా నియమించింది.

గత ఏడాది సోమేశ్వరరావు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణలో పనిచేస్తున్న నలుగురు ఐపిఎస్ అధికారుల్లో గుబులు రేపింది. వీ రిలో అప్పటి డిజిపి, ప్రస్తుత రోడ్ సేఫ్టీ డిజి అంజనీ కుమార్‌తో పాటు కేంద్ర సర్వీసులో వున్న సంతోష్ మెహ్రా, ప్రస్తుత కరీంనగర్ కమిషనర్ అభిషే క్ మొహంతి, ప్ర స్తుత తెలంగాణ పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ వున్నారు. సోమేష్ కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇక్కడ పనిచేస్తున్న నలుగురు ఎపి క్యాడర్ ఐపి ఎస్ అధికారులకు వర్తించవని అప్పట్లోనే న్యాయ నిపుణులు తెలిపారు. ఈ విషయంలో హైకోర్టు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటుందని వారు అభిప్రాయపడ్డా రు. చివరకు న్యాయ నిపుణులు చెప్పినట్లుగానే ఉమ్మడి ఎపి క్యాడర్ బ్యూరోక్రాట్ల కేడర్ బదలాయింపులో క్యాట్ ఇష్టానుసారం తీర్పు ఇవ్వడాన్ని హైకో ర్టు తప్పుపట్టి ఈ విషయంలో ఇచ్చిన తీర్పును కొట్టి వేసింది. కేడర్ బదలాయింపులో బ్యూరోక్రాట్ల అభిప్రాయాలను గౌరవించాలని, ఈ విషయంలో డిఓపిటి కూడా వారి వాదనలను వి నాలని, పదేళ్లకు పైగా ఒక ప్రాంతంలో పనిచేసిన వారిని ఏకపక్షంగా బదిలీ చేయడం సరైంది కాదని హైకోర్టు ఈ సందర్భంగా పేర్కొంది.

హైకోర్టు తీర్పుతో తెలంగాణ లో పనిచేస్తున్న ఎపి కేడర్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మొహంతి, కేంద్ర సర్వీసులో వున్న సంతోష్ మెహ్రాలకు ఊరట లభించింది. ఇందు లో సంతోష్ మెహ్రా వచ్చే నెల పదవీ విరమణ పొందుతుండడంతో దీని ప్రభావం ఆయనపై పెద్దగా వుండే వీలులేదు. మిగతా వారిలో అంజనీ కుమార్‌కు ఇంకా మూడేళ్లు, అభిలాస్ బిస్త్‌కు మూడేళ్లకు పైగా సర్వీసు వుంది. అభిషేక్ మొహంతి 2011 బ్యాచ్ అధికారి అవడంతో ఆయనకు 20 ఏళ్లకు పైగా సర్వీసు వుంది.

## పవర్ గ్రిడ్ సిఎండిగా బాధ్యతలు స్వీకరించిన త్యాగి

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఎండిగా రవీంద్రకుమార్ త్యాగి బాధ్యతలు స్వీకరించారు. గురుగ్రామ్‌లోని పవర్ గ్రిడ్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. అంతకు ముందు పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లో ఆపరేషన్స్ విభాగానికి డైరక్టరుగా పనిచేశారు. విద్యుత్‌కు సంబంధించి పలు ప్రభుత్వ రంగ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేసి 33సంవత్సరాలకు పైగా అనుభం సంపాదించారు.

## ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి

**సిపిఐ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజలు కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికి ప్రజలు ఉద్యమించాలని, తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతవారణాన్ని నెలకొల్పి, ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం ఏర్పాటు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వేత పత్రం అంటూ ప్రకటించింది. బిఆర్ఎస్ పార్టీ స్వేద పత్రం అంటూ 10 ఏళ్ల తెలంగాణను భ్రష్టుపట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసిందని, అన్నపు రాసులు ఒకచోట.. ఆకలిదప్పులు మరోకచోట.. తెలంగాణలో కేంద్రీకృతమై ఉన్నాయని, జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు.

## డ్రాగన్ సాగుకు కేంద్ర ఆర్థిక సాయం

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించంది. ఈ నేపథ్యంలో ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండలపరిషత్ అభివృద్ధిఅధికారికి దరికి దరఖాస్తు చేసుకోవచ్చు.

## 2నే జీతాలిచ్చిన కొత్త సర్కార్: నేడు కొన్ని జిల్లాల్లో చెల్లింపులు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు నెల మొదట్లోనే జీతాలు ఇచ్చింది. అయితే కొన్ని జిల్లాల్లో మాత్రం నేడు సర్దుబాటు చేయనుంది. కొత్త సంవత్సరం సందర్భంగా 1వ తేదీన సెలువు కావడంతో 2వ తేదీ ఉదయం ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు పడటంతో వారంతో సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కొన్ని విభాగాలకు చెందిన జిల్లాల్లోని ఉద్యోగులకు మాత్రం పడకపోవడంతో వారికి 3వ తేదీన కొందరికి, 4వ తేదీన చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది.

## మిర్చి క్వింటా రూ.28 వేలు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: రైతులకు మిర్చి పంట పండింది. డిమాండ్ పెరగడంతో రికార్డు స్థాయిలో మిర్చికి ధర పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్ నుండి భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వండర్ హాట్ రకం మిర్చి క్వింటాలు 24 వేల రూపాయల నుండి 28 వేల రూపాయలకు అమ్ముడు పోతోంది.

## టిఎస్ డిస్కంలకు రూ.3 వేల కోట్ల రుణానికి గ్రీన్ సిగ్నల్

**గ్యారంటీ ఇచ్చేందుకు అంగీకరించిన రాష్ట్ర సర్కార్**

**ఆదాయం, వ్యయం మధ్య నెల నెలా రూ.1,390 కోట్ల లోటు**

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త : పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలకు 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు రాష్ట్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ సంస్థల నుండి ఈ రుణాన్ని తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ ఆర్థిక సంస్థల నుండి 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) ప్రతిపాదలను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి మూడు నెలల క్రితమే పంపించాయి. అయితే ఈ రుణం తీసుకునేందుకు అవసరమైన గ్యారంటీ ఇచ్చేందుకు గత ప్రభుత్వం అంతగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండిపోయాయి. అయితే 3 వేల కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు సంబంధించిన ప్రతిపాదనల గూర్చి విద్యుత్ శాఖ అధికారులు రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సుముఖత వ్యక్తం చేసింది. వెను వెంటనే డిస్కంలు తీసుకునే 3 వేల కోట్ల రూపాయల రుణానికి గ్యారంటీ ఇస్తున్నట్లు ఉత్తర్వులను విడుదల చేసింది. కాగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు విద్యుత్ సరఫరా చేసినందుకు గాను బినియోగదారుల నుండి బిల్లుల రూపంలో నెలకు సగటున 2,726 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. వ్యవసాయనికి పూర్తిగాను, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు సరఫరా, ఎత్తిపోతల పథకాలకు వినియోగించే కరెంటు బిల్లులకు కలిపి మొత్తంగా రాయితీ కింద ప్రతీ నెలా తెలంగాణ ప్రభుత్వం 958 కోట్ల రూపాయలను మంజూరు చేస్తోంది. దీంతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు నికరంగా నెలకు సమకూరే రెవెన్యూ 3,684 కోట్ల రూపాయలు వరకూ సమకూరుతోంది. మరోపక్క విద్యుత్ సరఫరా నిమిత్తం విద్యుత్ పంపిణీ సంస్థలు అవసరమైన కరెంటును బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నెలకు 3,805 కోట్ల రూపాయలను విద్యుత్ పంపిణీ సంస్థలు సంబంధిత సంస్థలకు చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా పాత బకాయిలకు నెల వారీగా కిస్తీల కింద 558 కోట్ల రూపాయలు, వడ్డీలకు మరో 246 కోట్ల రూపాయలు, ఉద్యోగుల వేతనాలకు ఇంకో 461 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం దాదాపు 5,075 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఆదాయానికి, చేస్తున్న వ్యయానికి మధ్య పొంతన లేకపోవడంతో ప్రతీ నెలా దాదాపు 1,390 కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతోంది. దీంతో రుణాలు తీసుకురావడం వాటిని పాత బకాయిలు తదితర వాటికి చెల్లించడం,వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులు తీసుకురావడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో రుణానికి ప్రతిపాదనలు చేయగా, రాష్ట్ర సర్కార్ గ్యారంటీ ఉండేందుకు నిర్ణయించింది.

## ఇరాన్‌లో పెద్ద ఎత్తున పేలుళ్లు: 100 మందికిపైగా మృతి

టెహ్రాన్, జనవరి 4: సైనిక ఉన్నతాధికారి ఖాసిం సులేమానీ సంస్మరణ కార్యక్రమంలోపెను విషాదంచోటుచేసుకుంది. కెర్మాన్‌లోని ఆయన సమాధి సమీపంలో సంభవించిన పేలుళ్లలో వందమందికిపైగా మృతిచెందారు. మరో 140 మందికిపైగా గాయపడినట్లు అధికారిక మీడియా తెలిపింది. ఈ పేలుళ్లను ఉగ్రవాద దాడులుగా ఒక ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాల్సి ఉందన్నారు. ఇజ్రాయిల్ హమాస్‌యుద్ధంతోపశినచమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ పేలుళ్లజరిగాయి. గాజాపై దాడులను ఇరాన్‌తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇరకాన్ రివల్యూషనరీ గార్డ్స్‌లోని అత్యంత శక్తిమంతమైన ఖుద్స్ ఫోర్స్‌కు నేతృత్వం వహించినఖాసిం సులేమానీ 2020 జనవరి 3న అమెరికా డ్రోన్ దాడిలోమృతిచెందాడు. ఇరాక్‌రాజధాని బాగ్దాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలోజరిగిన ఈ దాడికి అప్పటి అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆదేశాలు ఇచ్చారు. దానిపై అప్పటిల్లో ఇరాన్ ప్రతీకార దాడులుచేసింది తాజాగా సులేమానీ నాలుగో వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పేలుళ్లు సంభవించాయి. ఇదిలా ఉండగా 2020లో ఆయన అంత్యక్రియల సమయంలోనూ తొక్కిసలాటజరిగి 56 మందిప్రాణాలు కోల్పోయారు. ఖాసిం హత్యతర్వాత టెహ్రాన్ కోర్టులో 3300 దావాలు దాఖలయ్యాయి. వాటిని విచారించిన న్యాయస్థానం ఇరాన్‌కు అమెరికా ప్రభుత్వం 50 బిలియన్ డాలర్లుపరిహారంచెల్లించాలని గత ఏడాది డిసెంబరులో ఆదేశాలు ఇచ్చింది. ట్రంప్, యుఎస్‌తోపాటు 42 మంది వ్యక్తులను దోషులుగా గుర్తించిందని స్థానిక వార్తాసంస్థ పేరొనకంది. తమ పౌరులను కాపాడుకోవడంకోసమే అమెరికా ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లోనే ట్రంప్‌ప్రకటించారు. అగ్రరాజ్య దౌత్యాధికారులు సైనికులే లక్ష్యంగా సులేమానీ దాడులకు సన్నాహాలుచేస్తున్నట్లు గుర్తించామన్నారు. అందుకే ఆయన్ను హతమార్చాల్సి వచ్చిందని తెలిపారు.

# షాద్‌నగర్ నియోజకవర్గంలో జమ్మికుంట లొల్లి

**వై.ఎం తాండా వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల ఘర్షణ**

**అమాయకులపై ఎంపీపీ రవీందర్‌యాదవ్ దూషించి దాడిచేశారన్న కాంగ్రెస్ నేతలు**

**సీఎం సొంత ఉమ్మడి జిల్లాలో ఇదేం ప్రజాపాలన అంటున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

**కేశంపేట ఎంపీపీ వై రవీందర్‌యాదవ్ జోక్యంతోనే ఘర్షణ అంటున్న కాంగ్రెస్ నేతలు**

**తనపై శ్యాంసుందర్‌రెడ్డి హత్యాప్రయత్నం చేశారన్న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వర్‌రావు....**

**కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి మరో 7మందిపై ఫిర్యాదు**



ఉధృతంగా మారిన ఏనుగుల మడుగు తండా

కొత్తూర్, జనవరి 3, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపాలిటీ అవిశ్వాస రగడతో కొత్తూర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. జమ్మికుంటకు చెందిన మున్సిపల్ చైర్మెన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్‌రావుపై కొత్తూర్ మండల మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి సుపారీ తీసుకుని ఆయన అనుచరులు దాడి, హత్య ప్రయత్నం చేశారంటూ కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు తదితరులు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. అయితే ఓ ఫాంహౌస్ వద్ద పతకం ప్రకారం కేశంపేట్ ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్ కుట్రపన్ని కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లను బలవంతంగా కిడ్నాప్ చేసేందుకు వందలాది మందితో అక్కడికి చేరుకుని ఘర్షణ వాతావరణానికి కారణమయ్యాడని అడ్డుకోబోయిన వారిని కొట్టడం తిట్టడం చేశారనే ఫిర్యాదుపై కేశంపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఎంపీపీ రవీందర్‌యాదవ్‌పై మరికొందరు ఫిర్యాదు చేశారు. దీంతో జమ్మికుంట మున్సిపాలిటీ వ్యవహారం షాద్‌నగర్ నియోజకవర్గం రాజకీయాలను వేడెక్కించాయి. ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఈమొత్తం వ్యవహారాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌కు స్వయంగా తరలిరావడం ఇక్కడి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆయన కుమారుడు రవీందర్‌యాదవ్ వారికి మద్దతుగా నిలబడడం రాజకీయ చర్చకు దారితీసింది. కొత్తూర్ మండలం వైఎం తాండ వద్ద ఓ ఫాంహౌస్‌లో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన మల్లయ్య వెంట మరో 14మంది కౌన్సిలర్లు ఉన్నారు. వారందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. అయితే అవిశ్వాస తీర్మానం కోసం ఇక్కడ తలదాచుకున్న వీరి విషయం బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వరరావుకు తెలియడంతో ఆయన కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ పరిసర ప్రాంతాల్లో వారి కోసం వచ్చారు. అయితే స్థానిక బీఆర్ఎస్ నాయకుల సహకారం తీసుకోవడం అనివార్యం కావడంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆయన కుమారుడు కేశంపేట ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్ ద్వారా బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫాంహౌస్ వద్ద శ్యాంసుందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఉన్నారని తెలుసుకున్నారు. ఈసందర్భంగా వందలాది మందితో ఎంపీపీ రవీందర్‌యాదవ్ ఫాంహౌస్ వద్దకు చేరుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న శ్యాంసుందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ వర్గీయులు కాంగ్రెస్ కౌన్సిలర్లకు మద్దతు ఇచ్చే క్రమంలో వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు కూడా నడిచాయి. మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వర్‌రావుపై హత్యయత్నం చేశారంటూ ఎంపీపీ రవీందర్ యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డితో వివాదం పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మాటకు మాట పెరగడంతో కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పోలీసులు తమ లాఠీలకు పని చెప్పాల్సి వచ్చింది.

## మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా సావిత్రిబాయి జయంతి: మంత్రి సీతక్క

**ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు**



సావిత్రిబాయి జయంతి వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, మణిమంజరి, శ్రీనివాస్‌గౌడ్ తదితర అతిథులు

హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 3 ప్రభాతవార్త : ఎంతోమంది మహిళలు దేశంలో అత్యున్నతస్థాయిలో ఉన్నారంటే కారణం కేవలం చదువులతల్లి, చదువు, కుల వివక్ష, అణచివేతల నుండి విచ్చన విజ్ఞానపు వెలుగురేఖ, మహానాయకురాలు, సత్యశోధకురాలు, చదువే మనకు సమస్త జీవితమని బోధించిన మహానుభావురాలే కారణమన్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనుసూయ సీతక్క సమాజాన్ని సంస్కరించేందుకు చదువు అవసరమని జ్యోతిరావుపూలే తన భార్య సావిత్రిబాయికి విద్యను బోధించి, ప్రోత్సహించి తొలి మహిళా టీచర్‌గా తీర్చిదిద్దారని, సమాజంలోని నేటి భర్తలు తమ భార్యలను చదువుపట్ల ప్రోత్సహించాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయరాలు, ప్రఖ్యాతసామాజిక, సంఘ సేవావేత్త, మహిళా విద్యాప్రదాయిని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం, సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రవీంద్రభారతి ప్రదానం మందిరంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, ఉత్సవ కమిటీ ఛైర్‌పర్సన్ బి.మణిమంజరి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ధనసరి అనుసూయ సీతక్క విశిష్ట అతిథులు విద్యా, బిసి సంక్షేమశాఖల ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఆత్మీయ అతిథులు కుందారం గణేష్‌చారి, ఉప్పరి శేఖరసగర, శ్యామల హేమ, తాటికొండ విక్రంగౌడ్, బాలచారి, రమ, జయలక్ష్మి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగిం చిన అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖ మహిళలను ఘనంగా సత్కరించి సావిత్రిబాయి పూలే అవార్డులను ప్రధానంచేసి ఎంతగానో అభినందించారు.

## హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకు జీవితసాఫల్య పురస్కారం స్వర్ణకంకణం ప్రదానం



సత్కారగ్రహీతలు బ్రహ్మానందం, సుజాతలతో మంత్రి కృష్ణారావు, రామకృష్ణరాజు, మురళీమోహన్, రాజ్యలక్ష్మీ

హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 3 ప్రభాతవార్త : గత పదేళ్లుగా రాష్ట్రంలో నంది అవార్డులను ఇవ్వకపోవడం బాధాకరమని, మా కొత్త ప్రభుత్వం, ఈ కొత్త సంవత్సరంలో నంది అవార్డులను అందజేసేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పునరుద్ధరిస్తానని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హామీనిచ్చారు. బ్రహ్మానందలాంటి కళాకారుల వల్ల పైసా ఖర్చులేకుండా వాళ్ల హాస్య సినిమాలు చూస్తూ మానసిక ఉల్లాసాన్ని, గొప్ప ఔషదంగా ఆరోగ్యాన్ని పొందగలుగుతున్నామని అభిప్రాయపడ్డారు. కళలకు ఎల్లప్పుడు తమ ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని, మన కళాసంపదను ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు సాధించిందని, ప్రజలు కూడా కళల ప్రోత్సాహానికి తమవంతు సహకరించాలని సూచించారు. ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ రాగసప్తస్వరం 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ నటుడు, హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకు జీవిత సాఫల్య పురస్కారంతో స్వర్ణకంకణ ప్రదానం, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ నాట్యగురువు జమైకా ట్రేడ్ కమిషనర్ వింజమూరి సుజాతకు ఆత్మీయ సత్కారాలు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు పార్లమెంటు సభ్యుడు రామకృష్ణరాజు,ఎం.మురళీమోహన్, టర్కీ కాన్సలేట్ జనరల్ ఎల్మన్ ఒకన్, ఐటో ప్రెసిడెంట్ డా. అసఫ్ ఇక్బాల్ తదితరులతో కలిసి ముందుగా బహ్మానందంను ఘనంగా జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించి స్వర్ణకంకణం, హాస్యవిరంచి బిరుదు ప్రదానం చేసిన అనంతరం వింజమూరి సుజాతకు ఘనంగా నాట్యకౌముది బిరుదుతో ఆత్మీయ సత్కారం గావించారు.


తెలంగాణ ప్రభుత్వం
భూపాలపల్లి మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
కొటేషన్ ప్రకటన
Roc నెం. E1/999/MCBHPL/2024 తేది: 03.01.2024
MRO కార్యాలయ ప్రాంగణంలో వున్న ప్రస్తుత ఓల్డ్ ట్యాంక్ (ట్యాంక్ సామర్థ్యం 200KL, ఎత్తు : 15 మీటర్లు) పడగొట్టే నిర్మూలనకు ఆసక్తిగల ఏజెన్సీల నుండి దిగువ సంతకందారునిచే సీల్డు కొటేషన్ కోరబడుతోంది. కొటేషన్ 06.01.2024న మ.3.00గం.లోగా దిగువ సంతకందారునికి చేరవలెను. తదుపరి వివరాలకు వెబ్‌సైట్ bhupalapallymunicipality.telangana.gov.in ను దయచేసి దర్శించండి.
సం/-. కమిషనర్, భూపాలపల్లి మునిసిపాలిటీ.
DIPR.No.9133-PP/CL/Advt/1/2023-24 తేదీ: 03.01.2024

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద రాజకీయ పార్టీ యొక్క పేరును మార్చుటకు జారీచేయబడిన నోటీసు
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశములతో ప్రచురించబడింది)
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేయబడిన రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీ అయిన నవ ప్రజా రాజ్యం పార్టీ (పార్టీ పేరు) యొక్క అధ్యక్షులు అయిన శ్రీ సత్యరాజు కొత్తూరి గారు తమ పార్టీ పేరును రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి "ప్రజా రాజ్యం పార్టీ" (పార్టీ యొక్క ప్రతిపాదిత క్రొత్త పేరు) గా మార్పు చేయుటకు అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. సదరు పార్టీ యొక్క పేరు మార్పుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, A.C. గార్డ్స్, హైదరాబాద్- 500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్దీత గడువులోగా అభ్యంతరాలేమీ రానియెడల, పైన చెప్పబడిన గుర్తుల ఉత్తర్వు నిబంధనల ప్రకారం పార్టీ పేరు మార్చుకొనుటకై సదరు రాజకీయ పార్టీ చేసుకున్న అభ్యర్థనపై తదుపరి ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.
అధ్యక్షులు సత్యరాజు కొత్తూరి
నవ ప్రజా రాజ్యం పార్టీ (రాజకీయ పార్టీ పేరు)
తేది : 03-01-2024

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com
NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)
E1723O0300- Procurement of HP make Plotter Cartridges & Printer heads for HP Plotters and Canon make Plotter Cartidges & Print heads for Canon Plotters on Rate contract basis for a period of 2 years - 16.01.2024 - 17:00 Hrs.
E0923O0295- Procurement of Hessian Cloth - 16.01.2024 - 17:00 Hrs.
E0323O0303- Procurement of Surgical Spirit I.P. / B.P. for use at SCCL Hospitals on RC basis for a period of 2 years - 16.01.2024 - 17:00 Hrs.
E0423O0301- Procurement of 8G Wire Chain Link Fence on RC basis for a period of 2 years, to use at all Areas of SCCL, through Tender-Cum-Reverse Auction - 25.01.2024 - 17:00 Hrs.
E0423O0302- Procurement of HFDUD-68 Oil on RC basis for a period of 2 years, through Tender-Cum- Reverse Auction -25.01.2024 -17:00 Hrs. GM (MP)
NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time.
CRP/CVL/KGM/TN-71/2023-24, Dt.29.12.2023- Laying of renewal coat to colony internal roads at Ramavaram, Kothagudem Area, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 1,17,58,875/- - 16.01.2024 - 04.30 P.M.
CRP/CVL/YLD/TN-72/2023-24, Dt. 02.01.2024- Laying of DBM and BC as renewal coat on existing damaged portions of coal transport road from Tekulapalli to Koyagudem OCP, Yellandu area, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 1,10,48,957/- - 17.01.2024 - 04.30 P.M. GM (Civil)
CW/RD/e-66/2023-24 - Miscellaneous repairs works to community hall, Ramavaram, Kothagudem area, Bhadradri Kothagudem Dist., TS. Rs. 33,90,506/- - 10.01.2024 - 04.30 P.M. GM (KGM)
CW/STPP/E-07/T-11 (3rd Call)/2023-24, Date : 29.12.2023 - Miscellaneous civil works in main plant area for a period of one year at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State. Rs. 29,02,118/- - 12.01.2024 - 04.30 P.M.. AGM (Civil)/STPP
PR/2023-24/ADVT/MP/CVL/KGM/STPP/70
DIPR.No. 9112-PP/CL/Advt/1/2023-24, Dt: 03.01.2024

# ప్రశాంత్ వర్మ 'హను-మాన్' నుంచి అదిరేటి సాంగ్...

డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ టీం హనుమాన్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై ఆసక్తిపెంచుతోంది.. తేజ సజ్జ నటించిన ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌కు మంచి స్పందన రావటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. మేకర్స్ ఇపుడు మూడు పాటలను విడుదల చేశారు.. అవన్నీ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి... జానర్, కంపోజిషన్ పరంగా దేనికవే ప్రత్యేకమైన పాటలుగా అలరించాయి.. తాజాగా బుధవారం మేకర్స్ నాలుగోపాటను విడుదల చేశారు. శ్రీఆంజనేయ స్తోత్రం థండర్స్‌తో కూడిన బీట్స్‌కి అనుగుణంగా గౌరి హరి అద్భుతంగా కంపోజ్ చేశారు. సాయి చరణ్ భాస్కరుని, లోకేశ్వర్ , హర్షవర్ధన్ చావలి ఎనర్జిటిక్ వాయిస్‌పాట థీమ్‌తో ఇంటెన్స్‌ను జోడిస్తుంది.. ఈ లిరికల్ వీడియో 3డి ప్రజంటేషన్ చాలా అమేజింగ్‌గా ఉంది.. విజువల్స్‌తో చూసినపుడు ఇది గూస్‌బంప్స్‌ను కల్గించింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్‌ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూర్‌గా కుశాల్ రెడ్డి వ్యవ హరిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యానివర్స్ నుంచి వస్తున్న మొదటి సినిమా హనుమాన్ సినిమా ముఖ్యంగా అంజనాద్రి అనే ఇమాజనరీ ప్లేస్‌లో సెట్ చేయబడింది.. సినిమా కాన్సెప్ట్ యూనివర్సలగా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఇది... హనుమాన్ జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ సహాపలు భారతీయ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..





లేటెస్ట్ ఫొటో షూట్ కపూర్ సిస్టర్స్

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'టైసన్ నాయుడు'


ప్రామిసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె.చంద్ర దర్శకత్వంలో ఓ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తునానరు.. బిఎస్ఎస్10 తాత్కాలిక టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది..రామ్ ఆచంట, గోపీఆచంట నిర్మాతలు హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. హైబడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రం టైటిల్‌ను బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్‌చేశారు. ఈచిత్రానికి టైసన్ నాయుడు అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టారు.



ఈసినిమా ఫస్ట్‌లుక్ అద్భుతంగా ఉంది.. బెల్లంకొండ శ్రీనివాస్‌ను బాక్సిగ్ ఎక్స్‌పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడసింది.. బాక్సింగ్ రింగ్‌లో నిలబమడి తనను తాను శక్తివంతుడిగా నిరూపించుకోవటానికి తాను ఎగురుతూ ఎద్దును కొట్టగలనని గొప్పలు చెప్పుకునే సర్దార్ వాయిస్ ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది.. సర్దార్ మాటతో కథానాయకుడు పగలబడి నవ్వి యాక్షన్‌లోకి దిగుగాడు. హీరో డిఎస్పీగా పరిచయం అవు తాడు.. బ్యాగ్రౌండ్‌లో మైక్‌టైసన్ మెరుస్తున్న పోస్టర్‌తో అతను బాక్సింగ్ రింగ్‌లోకి ప్రవేశించిన చివరి ఎపిసోడ్ ఆడియెన్స్‌కు మాస్‌స్టఫ్ అందించింది... బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మజల్డ్ బాడీ, గడ్డంతో మాస్‌గా కన్పించి ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్ బ్లాక్ ఇంటెన్స్ ఫెరోషియస్‌గా ఉన్నాయి. సాగర్ కె.చంద్ర తన హీరోను అద్భుతంగా చూపించారు.. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌ను మును పెన్నడూ లేని మాస్, యాక్షన్ అవతార్‌లో చూపించారు..

# ప్రణం దేవరాజ్ కొత్త చిత్రం ప్రారంభం

ప్రణం దేవరాజ్ ప్రధాన పాత్రలో శంకర్ దర్శకత్వంలో పి.హరికృష్ణ గౌడ నిర్మాణంలో ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తెలుగు, కన్నడ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కనున్న ఈచిత్రం పూజా కార్యక్రమాలతో తాజాగా ప్రారంభమైంది.. తొలిసన్నివేశానికి ఆకాష్ పూరి క్లాప్ కొట్టగా, దేవరాజ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. తనికెళ్ల భరణి మేకర్స్‌కు స్క్రిప్ట అందించారు. తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. బాల సరస్వతి డిఓపిగా పనిచేస్తున్నారు. సినిమా లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు శంకర్




మాట్లాడారు.. ఇది నా మొదటి సినిమా అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత హరిగౌడ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నారు. తెలుగు, కన్నడ, ఏకకాలంలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామన్నారు. మొదటి షెడ్యూల్ జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందన్నారు.. తనికెళ్ల భరణి మాట్లాడుతూ, సినిమా నిర్మాణం అంటే చాలా ప్యాషన్ ఉండాలన్నారు. అలాంటి ప్యాషన్‌తో నిర్మాత హరిగౌడ్, హరి క్రియేషన్స్ బ్యానర్‌ను స్థాపించి నిర్మాణ రంగంలోకి రావటం ఆనందంగా ఉందన్నారు. హీరో ప్రణం దేవరాజ్ మాట్లాడుతూ, ఇది తెలుగులో నాకు మూడో చిత్రం అన్నారు. చాలా బాగా వచ్చిందన్నారు. మంచి లవ్‌స్టోరీ, యాక్షన్ ఉందన్నారు. అందరి ప్రోత్సాహం కావాలన్నారు. కార్యక్రమంలో దేవరాజ్ మాట్లాడుతూ, శంకర్ చాలా అద్భుతమైన కథను రాసుకున్నారన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఇది మా మొదటి ప్రొడక్షన్ అన్నారు.

# నా కెరీర్‌లో ఇదొక బెస్ట్ ఫిల్మ్: విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ససంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పాప డ్యాన్స్ చేస్తూ తన తండ్రిని అనుకరిస్తూ చాలా ప్లజెంట్‌గా ట్రైలర్ ప్రారంభమైంది.. ఓపెనింగ్ సీక్వెన్స్ తండ్రీ కూతుళ్ల బంధాన్ని అద్భుతంగా ఎస్టాబ్లిష్ చేసింది. తండ్రికి తన కూతురే సర్వస్వం.. కూతురుకి తండ్రి సూపర్‌హీరో, దురదృష్టవ శాత్తూ ఆమెకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే వ్యాధి ఉన్నట్టు నిర్ధారణ అవుతుంది.. వ్యాధిని నయం చేస్తే ఇంజక్షన్ ధర రూ.17కోట్లు.. దీంతో కథానాయకుడు తన పాత్ర స్నేహితులను ప్రత్యర్థులను తిరిగి కలవాలని నిర్ణయించుకుంటాడు.. అతని గతం ఏంటి? అనే అంశాలను ఆసక్తికంగా మలిచారు.. సైకోగా వెంకటేష్ ఈచిత్రాన్ని తన భుజాలపై మోశారు.. అతని స్క్రీన్ ప్రజెన్స్ క్లాస్,మాస్ అభిమానులకు ఆనందాన్ని కల్గిస్తుంది...అతను సాధారణ మధ్య తరగతి తండ్రిగా కన్పించినప్పటికీ తన శత్రువలతో పోరాడినపుడు వైల్డ్‌గా కన్పించారు., వెంకటేష్‌మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా వచ్చిందన్నారు.. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. సంక్రాంతి రోజు సినిమా రిలీజ్ చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగే మీ అభిమానం ప్రోత్సాహం కావాలన్నారు. 75వ చిత్రంగా సైంధవ్ లాంటి సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.. దర్శకుడు, డిఓపి , మ్యూజిక్ డైరెక్టర్ మా టీం అతా అద్భుతంగా వర్క్‌చేశారన్నారు. మా నిర్మాతలు సినిమాకు కావాల్సిన ప్రతిది సమకూర్చారన్నారు.. న్యూఏజ్ యాక్షన్‌థ్రిల్లర్ చేయాలని ఎప్పటి నుంచో ఉండేదని, సైంధవ్‌మంచి ఎమోషన్‌తో న్యూఏజ్ యాక్షన్ చిత్రమన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. దర్శ కుడు శైలేష్ కొలను మాట్లాడుతూ, వెంకటేష్‌గారి 75వ చిత్రం చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వెంకటేష్‌గారికి ఎన్ని సార్లు



థాంక్స్ చెప్పినా సరిపోదన్నారు.. ట్రైలర్‌లో కథ చెప్పేశానని, ఇంత ధైర్యంగా కథ చెప్పానంటే సినిమా లోపల ఎంత ఉందో మీ ఇమాజినేషన్‌కే వదిలేస్తున్నానని అన్నారు. వెంకీగారు నాలుగు అడుగులు వేస్తేనే ఆడియెన్స్ అరుస్తున్నారని అన్నారు. థియేటర్‌లో ఇంకేం చేస్తారేమో అన భయం వేస్తోంది అని (నవ్వుతూ) అన్నారు. ఇది నా బెస్ట్ ఫిల్మ్ అని అన్నారు. నాకు వచ్చిన ఫిల్మ్ మేకింగ్ అంతా వాడేశానని, హాలీవుడ్‌లో ఈక్వెలైజర్, టేకెన్ లాంటి సినిమా లుచూస్తున్నపుడు మన తెలుగులో కూడ ఆ ఏజ్ గ్రూప్ హీరోలు, ఆ తరహా సినిమాలుచేస్తే యంగర్ ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారు కదా అన్పించేదని, అలాంటి సమయంలో వెంకీగారు పిలిచి ఈ అవకాశం ఇచ్చారన్నారు. వెంకటేష్‌గారు ప్రాణం పెట్టి సినిమా చేశారన్నారు.. నిర్మాత వెంకట్ బోయనపల్లి మాట్లాడుతూ, వెంకటేష్‌గారంటే చాలా ఇష్టం, గౌరవం అన్నారు.. అంత పెద్దస్టార్‌తోసినిమా చేసే అవకాశం రావటం నా అదృష్టం అన్నారు.. ఆయన ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేదని అన్నారు.. వెంకటేష్‌గారుమాకు స్ఫూర్తి అన్నారు.. ఆయనతోసినిమా చేయటం కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.

# ఊహించని ట్విస్టులతో 'శశివదనే'

పలాస ఫేం 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శశివదనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎన్‌విఎన్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల నిర్మిస్తున్నారు.. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు.. చిత్రీకరణను ముగించుకునన ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమలను పూర్తిచేసుకుంది.. శశివదనే సినిమా



టీజర్‌ను మేకర్స్ బుధవారం విడుదల చేశారు.. టీజర్‌ను గమనిస్తే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథలా ఉంది.. హీరో హీరోయిన్ కోసం ఆమె ఇంటి దగ్గర వెయిట్ చేయటం, ఆమె కనపడకపోయేసరికి ఆమెకు డిఫరెంట్‌గా సిగ్నల్ పంపటం వంటి సన్నివేశాలు వైవిధ్యంగా ఉన్నాయి.. అలాగే హీరో, హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమ సన్నివేశాలు హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి.. ఇక టీజర్ ఎండింగ్‌లో హీరో రక్షిత్ లుక్ చూస్తుంటే కథలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉండబోతోందని తెలుస్తోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన మూవీ టైటిల్ సాంగ్ శశివదనే..డీజో పిల్లా అనే సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు విడుదలైన టీజర్ ఈ అంచనాలను పెంచేసింది.. నిర్మాణానంతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న శశివదనే చిత్రంట్రైలర్, రిలీజ్ డేట్‌పై మేకర్స్ త్వరలో క్లారిటీ ఇవ్వబోతున్నారు.

# 'రాఘవరెడ్డి' మూవీ అందరినీ మెప్పిస్తుంది..

శివ కంఠమనేని హీరోగా రాశీ, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం రాఘవరెడ్డి. స్పేస్ విజన్ నరసింహారెడ్డి సమర్పణలో లైట్ హైస్ సినీ మ్యూజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్ రావ్, జి.రాంబాబుయాదవ్, ఆర్ వెంకటేశ్వరరావు ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈమూవీ జనవరి 5న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. సీనియర్ నిర్మాత కళ్యాణ్ మాట్లాడుతూ శివ కంఠమనేని సినిమా సినిమాకు పరిధిని పెంచుకుంటూ వస్తున్నాడని అన్నారు. చక్కటి కమర్షియల్ మూవీని ఇపుడు చేశారన్నారు. రాఘవరెడి సినిమా సాంగ్స్ బాగున్నాయని తెలిపారు. డైరెక్టర్ సినిమాను



చక్కగా తెరకెక్కించారని, శ్రీహరి ఎలా మంచి స్టార్‌గా ఎదిగారో శివ కంఠమనేని అలాగే ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. జనవరి 5న రిలీజ్ అవుతున్న ఈ మూవీకి థియేటర్స్ దొరికాయన్నారు.. ఈసినిమాను హిట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. తుమ్మల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, శివ కంఠమనేని చక్కటి ప్లానింగ్‌తో మంచి సినిమాలు చేస్తున్నారన్నారు. దర్శకుడు మంచి కథతో రాఘవరెడ్డిని రూపొందించారని అన్నారు. యాక్షన్, ఫ్యాక్షన్, లవ్‌స్టోరీ , ఎమో షన్స్, ఫ్యామిలీ స్టోరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను చక్కగా ప్రజెంట్ చేసి ప్రేక్షకులకు ఏది కావాలో ఆ ఎలిమెంట్స్ అన్నీ ఉండేలా చేశారన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు విషయానికొస్తే 33 ఏళ్లుగా అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారన్నారు. ఘంటా శ్రీనివాస్‌గారు కూడ ప్రొడక్షనలో భాగం కావలం ఎంతో ప్లస్ అయ్యిందన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మా బ్యానర్‌లో వస్తున్న మూడవ సినిమా అన్నారు. కల్యాణ్‌గారు, ప్రసన్నగారు సపోర్టగా నిలుస్తూ వచ్చారన్నారు. రాఘవరెడి జనవరి 5న రిలీజ్ అవుతుందన్నారు. దీన్ని పెద్ద సక్సెస్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు సంజీవ్ మేగోటి తదితరులు మాట్లాడారు.. శివ కంఠమనేని మాట్లాడుతూ, జనవరి 5న రిలీజ్ అవుతున్న మా సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు.

# లావణ్య త్రిపాఠి, అభిజీత్ లీడ్‌రోల్స్‌లో 'మిస్ పర్ఫెక్ట్'

గత ఏడాది అతిథి, దయా, వధువు వంటి సూపర్‌హిట్ వెబ్‌సిరీస్‌లు అందించిన డిస్నీప్లస్ హాట్‌స్టార్ కొత్త ఏడాదిలో మిస్ పర్ఫెక్ట్.. అనే మరో సరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ప్రతి పని పర్ఫెక్ట్ గా చేసే మిస్టర్ పర్ఫెక్ట్‌ల గురించి .. ఆలోచిస్తే ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్‌గా వర్క్‌చేసింది... చేయించింది.. అనేది ఈ వెబ్‌సిరీస్‌లో హిలేరియస్‌గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్..లావణ్య త్రిపాఠి, అభిజీత్ దుద్దాల , అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటించారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.. మిస్ ఫర్ఫెక్ట్



ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈసందర ంగా లావణ్య త్రిపాటి స్పందిస్తూ న్యూఇయర్ పర్ఫెక్ట్‌గా మొదలుపెట్టబోతున్నామని ట్వీట్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్ హాట్‌స్టార్ స్పెషల్స్‌గా త్వరలో స్ట్రీమింగ్ కాబోతోంది, ఈసందర్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ, మిస్ ఫర్ఫెక్ట్ లాంటి ఒక యూనిక్ స్టోరిని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్లు ఎలాంటి మలుపులు తీసుకుంటాయి... అనే కథతో ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీగా రూపొందించామన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులు ఈ వెబ్‌సిరీస్‌తో కనెక్ట్ అవుతారని అన్నారు.. ప్రేక్షకులందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాని అన్నారు.




# పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని..

పుట్టిన ఊరిపై మమకారంతో తన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించుకుంటుంది శ్రీమంతుడు సినిమాలో చారుశీల. ఈ క్రమంలోనే గ్రామ అభివృద్ధికి సంబంధించిన కోర్సు కూడా చేస్తుంది. అయితే అలాంటి కోర్సేమీ చేయకపోయినా.. తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనుకుంది ఛవీ రాజావత్. ఇందుకోసం లక్షలు సంపాదించే కార్పొరేట్ ఉద్యోగాన్ని సైతం వదులుకొని.. సర్పంచ్‌గా పోటీ చేసింది. రెండు పర్యాయాలు గెలిచి.. తన గ్రామంలో ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరించింది. అయితే మూడోసారి మరొకరికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేయకపోయినా.. ప్రస్తుతం పరోక్షంగానే తన గ్రామాభి వృద్ధికై పాటుపడుతూ ఎంతోమంది మన్ననలందుకుంటోంది. దేశంలోనే ఎంబిఎ విద్యార్హతతో సర్పంచ్‌గా పనిచేసిన తొలి మహిళగా ఘనత సాధించిన ఛవీ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

రాజస్థాన్ మాల్‌పురాలోని సోడా అనే చిన్న గ్రామమది. కొన్నేళ్ల క్రితం వరకు అక్కడ నీటి సమస్యలు ఎక్కువ. మూడు నాలుగ్గంటలకు మించి కరెంట్ ఉండేది కాదు. రోడ్డు మురుగు నీటి వ్యవస్థ అంతంతమాత్రమే! ఇదే ప్రాంతానికి చెందిన రాజపుత్రుల కుటుంబంలో పుట్టిన ఛవీ రాజావత్ తన గ్రామంలో ఉన్న ఈ సమస్యలన్నింటినీ చూస్తూ పెరిగింది. తన తాతగారు బ్రిగేడియర్ రఘువీర్ సింగ్ రాజావత్ గతంలో ఆ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ఆయన సారథ్యంలోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. అయితే తానూ తన తాతగారి బాటలోనే నడిచి గ్రామాభివృద్ధికై పాటు పడాలనుకుంది ఛవీ.

**కార్పొరేట్ కొలువు వదిలి...** పై చదువుల కోసం కొన్నాళ్లు బెంగళూరు వెళ్లిన ఛవీ.. మధ్యమధ్యలో సెలవులున్నప్పుడు తిరిగి సొంతూరుకు వచ్చేది. ఈ క్రమలోనే అక్కడి ప్రజలతో కలవడానికి, మాట్లాడడానికి ఆసక్తి చూపేదామె. దీంతో అక్కడి సమస్యలపై ఆమెకు మరింత అవగాహన పెరిగింది. ఇక మరోవైపు చదువుపై దృష్టి పెట్టి ఛవీ. ఢిల్లీలోని 'లేడీ శ్రీరాం కాలేజీ'లో డిగ్రీ పుణేలోని 'బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మోడ్రన్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేసింది. ఆపై కొన్నేళ్ల పాటు ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పనిచేసిన ఆమె. వ్యాపారవేత్తగానూ రాణించింది. ఇలా తన కెరీర్‌లో ఎంత బిజీగా ఉన్నా. ఊరిపై తనకున్న మమకారాన్ని మాత్రం వదులుకోలేదామె. ఈ మక్కువే 2010లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనని పోటీ పడేలా చేసిందంటోంది ఛవీ.

కార్పొరేట్ కొలువు. లక్షల్లో జీతం. ఇవేవీ నాకు సంతృప్తినివ్వలేదు. కెరీర్‌లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డా నా మనసెప్పుడూ ఊరు గురించే ఆలోచించేది. అనుక్షణం గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలే నా మదిలో మెదిలేవి. దీంతో ఉద్యోగంలో కొనసాగలేకపోయా. 2010లో సోడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు అవకాశమివ్వడంతో ఊరి పెద్దలంతా నన్ను పోటీ చేయాల్సిందిగా కోరారు. అలా ఆ ఏడాది సర్పంచ్‌గా గెలిచాను. దేశంలోనే ఎంబిఎ విద్యార్హతతో సర్పంచ్‌గా ఎన్నికైన తొలి మహిళగా నిలిచాను. అప్పటివరకు ఊర్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాకు అవగాహన ఉంది. కానీ గ్రామ సభ ఎలా పనిచేస్తుంది? పంచాయతీలకు నిధులెలా వస్తాయి? పంచాయతీ సమావేశాల నిర్వహణ ఎలా? తదితర విషయాలన్నింటి గురించి సర్పంచ్‌గా పనిచేసే క్రమలోనే తెలుసుకున్నా. మా గ్రామంలో నీటి కరువు ఎక్కువ. నీటి వనరులున్నా అందులో మెత్తటి మట్టే పేరుకుపోయేది. ఈ నీటితో పంటలు సాగు చేయం కూడా కష్టంగా మారేది. అయితే ఏళ్లకేళ్లుగా ఉన్న ఈ సమస్యను తక్కువ కాలంలో పరిష్కరించాలంటే కాస్త సవాలుగానే అనిపించింది. ఈ క్రమంలో వర్షపు నీటి నిల్వ గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూనే.. మరోవైపు నీటి వనరుల్లోని మెత్తటి మట్టిని తొలగించడానికి లక్షల కొద్దీ నిధులు సమీకరించాను. అలాగే వారం లేదా పదిహేను రోజులకోసారి మీటింగ్స్ ఏర్పాటుచేస్తూ ప్రజల అభిప్రాయాలు కూడా తెలుసుకునేదాన్ని. నీటి శుద్ధి. ఇంకుడు గుంతల నిర్మాణంతో తొలుత నీటి సమస్యను పరిష్కరించాక. గ్రామంలో ఇంటింటికీ మరుగుదొడ్డి సదుపాయం కల్పించడం, 24 గంటలు విద్యుత్ అందేలా చూడడం, బాలికల కోసం పాఠశాలను పునరుద్ధరించడం, స్వం సహాయక బృందాల్ని ఏర్పాటుచేసి.. మహిళలకు కుట్లు అల్లికలు, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్, వంటి అంశాల్లో నైపుణ్యాలు నేర్పించడం, గ్రామంలో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్లు తెరిపించడం.. వంటి పలు అభివృద్ధి పనులు చేశా. అంటోంది మహిళా సర్పంచ్.



**అదో పెద్ద సవాలు !....** సర్పంచ్‌గా మారాక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో మమేకమవుతూ తన గ్రామంలో పలు అభివృద్ధి పనులకు అంకురార్పణ చేసింది. ఛవీ. ఈ క్రమంలోనే మంచి నీళ్ల. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా. రోడ్ల పునరుద్ధరణే ప్రత్యేక అజెండాగా పెట్టుకున్న ఆమె. అన్నింటికంటే భూగర్భ జలాల్ని పెంచడం అతి పెద్ద సవాలుగా అనిపించిందంటోంది. అంటోంది ఛవీ. ఇలా 2010-20 దాకా రెండు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన ఆమె తాను చేసిన అభివృద్ధి పనులతో ఆ గ్రామ రూపురేఖల్నే మార్చేసింది. ❑

# 19వ పాశురం



కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్మార్ పా! వాయ్ తిఱవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్॥


## తిరుప్పావై

**పంతొమ్మిదవ పాట**

నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన
ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప కలుగచేయుమమ్మ!

**భావం:** ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్లు గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది. ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు. ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడ బాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు **ఫలం:** పరమాత్మతత్వం. ❑

# చలికాలంలో చర్మానికి !



చలికాలం రాగానే చర్మం పొడిబారడం, నిర్జీవంగా మారడం, పగుళ్లు రావడం.. వంటి సమస్యలు సహజం. అయితే ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో తయారు చేసుకునే ఫేస్ ప్యాక్స్ ద్వారా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చంటు న్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**అరటి, పెరుగుతో...** బాగా పండిన అరటిపండు తీసుకొని మెత్తని గుజ్జుగా చేసుకోవాలి. దానికి చెంచా చొప్పున తేనె, పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని నిర్జీవమైపోయిన చర్మంపై అప్లై చేసుకొని 20 నుంచి 30 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. పెరుగు, తేనె చర్మానికి తేమని అందిస్తే, అరటిపండు నిర్జీవంగా మారిన చర్మానికి తిరిగి జీవం పోస్తుంది.

**బాదంతో...** బాదంపై ఉండే పొట్టు తొలగించి కొద్దిగా పాలు జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలిజ ఈ మిశ్రమాన్ని రోజూ ముఖం, మెడకి ప్యాక్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే చాలు.. ప్రకాశవంతమైన చర్మం మన సొంతమవుతుంది. అలాగే శీతాకాలంలో ఎదురయ్యే చర్మయ సమస్యల్నీ ఈ ప్యాక్ దూరం చేస్తుంది.

**శనగపిండి టొమాటోతో...** కొద్దిగా శెనగపిండి తీసుకొని అందులో తగినంత టొమాటో రసం వేసి మెత్తని పేస్ట్‌లా కలుపుకోవాలి. కావాలనుకుంటే ఇందులో కాస్త రోజ్‌వాటర్ కూడా జత చేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా అప్లై చేసుకొని 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేసి చర్మంపై ఉన్న మృతకణాల్ని తొలగిస్తుంది. అలాగే నిర్జీవమైన చర్మానికి తిరిగి జీవం పోసి తాజాగా కనిపించేలా చేస్తుంది. చలికాలంలో నిర్జీవమైపోయిన చర్మాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు.. గులాబీ రేకుల పేస్ట్, పచ్చిపాలు, రోజ్‌వాటర్, తేనె, చక్కెర, ఓట్స్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ, క్యారట్స్, చాక్లెట్, వాల్‌నట్స్, కొబ్బరినూనె మొదలైన పదార్థాలు ఉపయోగించి కూడా ప్యాక్స్ తయారుచేసుకొని ఉపయోగించవచ్చు. వీటి వల్ల కూడ ఆ చలికాలంలో చర్మ సమస్యలన్నీ తొలగి పోయి ప్రకాశవంతంగా కనిపించేయచ్చు. ❑



# కోడిగుడ్డు సొనతో నిగనిగలాడే కురులు..

నిగ నిగలాడే నల్లటి వాలు కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్‌ప్యాక్‌ను ప్రయత్నించి చూడండి.



**కావాల్సినవి :** కోడిగుడ్డు సొన-1, తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,

**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా ఏవసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచుకుంటే సరి. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి. ❑

# ఈ కాలంలో చిన్నారి జాగ్రత్త

శీతకాలం వచ్చిందంటే చాలు.. జలుబు, దగ్గు, ఫ్లూ, జీర్ణ సంబంధిత సమస్యలు పిల్లల్ని వేధిస్తాయి. వీటి బారిన పడకూడదంటే చలికి చిక్కకూడదు. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి.

చలికాలంలో చిన్నారులను వెచ్చగా ఉంచే మందంగా ఉండే దుస్తుల్ని ఎంచుకోవాలి. వీటిల్లో కొన్ని గరుకుగా ఉండి అసౌకర్యం కలిగిస్తాయి. అందుకే, వీటిని వేసుకోవడానికి ఇష్టపడరు. బదులుగా మెత్తటి ఉన్నిరకాలైతే మేలు. ఈ కాలంలో పాదాలకూ, చేతులకూ మాయిశ్చరైజర్ రాసి గ్లవుజులు, సాక్సులూ వేయండి టోపీ కూడా తప్పనిసరి. మరీ తక్కువ ఉష్ణోగ్రతల మధ్య ఉండాల్సి వస్తే రూమ్ హీటర్‌ని వాడండి. బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వారి పాకెట్లలో, సాక్సుల్లో బాడీవార్మర్ పౌచెస్ పెట్టండి. ఇవి చల్లదనాన్ని అడ్డుకుని వెచ్చగా ఉంచుతాయి.



❖. ఈ కాలంలో పిల్లలకి నువ్వులూ, అవిసెగింజల నూనెలతో మర్దనా చేయడం మంచిది. ఇవి శరీర ఉష్ణోగ్రతల్ని పెంచి జీర్ణ ప్రక్రియ వేగాన్ని పెంచుతాయి. మనసునీ ఉల్లాసంగా ఉంచుతాయి. శరీరానికి వసరమైన పోషకాలు అందించి చర్మం నిగనిగలాడేలా చేస్తాయి.

❖. చలి చిక్కుల్ని తప్పించు కోవడానికి పైపై జాగ్రత్తలు తీసుకుంటే సరిపోదు. పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా పసిపిల్లలైతే తప్పక తల్లిపాల ఇవ్వడం కాస్త ఎదిగినవారైతే పసుపు పాలు, అల్లం, నీళ్లు, పప్పుల సూపు, దుంప కూరలు, మొక్కజొన్న వంటివన్నీ ఆహారలో భాగం చేస్తే చాలు. ఇవన్నీ ఒంటికి పోషకాలు అందించి చలి చిక్కుల్ని తప్పిస్తాయి. ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

# అతినిద్రకు అనేక కారణాలు

**ప్రశ్న :** నాకు అతినిద్ర ఒక సమస్యగా పరిణమించింది. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ నిద్రవస్తోంది. నేను ఒక కంపెనీలో అనలిస్టుగా పనిచేస్తున్నాను. అతి నిద్రవల్ల సకాలంలో చేయాల్సిన పని చేయలేకపోతున్నాను. ఇంటి నుంచి మా ఆఫీసు 15 కిలో మీటర్ల దూరం ఉంటుంది. రోజు బస్సులు ఆటోలలో వెళ్లడం వల్ల ఆలస్యం అవుతున్నది. దీనివల్ల స్కూటీ కొనుక్కున్నాను. అయితే పది కిలోమీటర్లు ప్రయాణం చేయడం కూడ కష్టంగా ఉంటోంది. అంతలో నిద్ర వస్తోంది. బండి ఆపి కొంతసేపు ఎక్కడైనా కూర్చుని కునుకుతీయాల్సి వస్తోంది. దీంతో బస్సులోనే శ్రేయస్సు అనుకుని ప్రయాణం సాగించడం ప్రారంభించాను. అయితే నిద్రవల్ల దిగాల్సిన స్టేజి దాటి పోతున్నాను. ముందుకు వెళ్లిన తరువాత మేల్కొని బస్సుదికి వెనక్కి ఆటోలో వెళ్ళాల్సి వస్తోంది. అందుకని ఆటో మాట్లాడుకుని వెళ్తున్నాను. దీనివల్ల ఖర్చు పెరుగుతున్నది. ఇక ఆఫీసులోను నా పరిస్థితి అలాగే ఉంటోంది. పని చేస్తూ, చేస్తూ నిద్రలోకి జారుకుంటున్నాను. నా వయస్సు 31 సంవత్సారాలు బి.టెక్‌చదివాను నాకు ఆరోగ్య సమస్యలు లేవు. ఇంకా పెళ్ళి కాలేదు. ప్రభుత్వ ఉద్యోగం చేయాలని ఉంది. గ్రూప్ ఒన్ పరీక్షలకు సిద్ధం అవుతున్నాను. ఉన్నతమైన స్థితికి వెళ్ళాలన్న లక్ష్యంతో ఉన్నాను. రోజు శారీరక వ్యాయామాలు ధ్యానం చేస్తాను. ఎత్తు అయిదడుగులా మూడు అంగుళాలు ఉన్నాను. బరువు 5.4 కిలోలు ఉన్నాను. పని చేసినంత సేపు చలాకీగానే ఉంటాను. అయితే పని చేస్తూ చేస్తూ ఉండగానే నిద్రలోకి జారుకుంటున్నాను. ఇటీవల ఒక డాక్టరును సంప్రదించాను. ఆయన సంప్రదించాను. ఆయన ప్రాథమిక పరీక్షలు చేసారు. బిఎంఐ రక్తపోటు, నాడీస్పందన ఆకలి, జీర్ణం ప్రక్రియ లాంటివి అన్ని సాధారణంగా ఉన్నాయని చెప్పారు. ఏదైనా మానసిక ఆందోళన, ఒత్తిడి లేదా డిప్రెషన్ ఉండవచ్చుని అసమానం వ్యక్తం చేశారు. ఒకసారి సైకియాట్రిస్టు లేదా సైకాలజిస్టును కలవమని సలహా ఇచ్చారు. నాకు అలాంటి మానసిక సమస్యలు ఏవీ లేవు. యే సమస్య లేకుండా అతి నిద్ర సమస్య ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. దీనికి తగిన పరిష్కార మార్గం చెప్పగలరు.

- ఒక సోదరి, వెంకటగిరి



**జావాబు :** అమ్మా యే సమస్యా లేకుండా నిద్ర సమస్యలు తలెత్తవు. మీలో తప్పకుండా ఏవో శారీరక, మానసిక సమస్యలు ఉంటాయి. పూర్తి స్థాయి పరీక్షలు చేస్తేకాని స్పష్టంగా చెప్పలేరు. మీ సమస్యను హైపర్ సోమ్నియా అంటారు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. రాత్రులలో తగినంత నిద్ర లేకపోతే పగటి నిద్రవచ్చే అవకాశం ఉంది. రాత్రుల్లో ఎక్కువ సేపు మేల్కోవడం లేదా కలత నిద్రవల్ల నిద్ర సరిపోదు. కనీసం ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే ఆందోళన ఒత్తిడి, గురక, ఇతర సమస్యలవల్ల తగినంత హాయిగా లేదా ఘాఢంగా నిద్రపట్టదు. దీనితో రోజంతా నిద్రలేమి వెంటాడుతుంది. అలాగే అతిగా శ్రమించడం వల్ల కూడ శరీరం నీరసం నిస్సత్తువకు గురై నిద్ర ఆవహిస్తుంది కొందరిలో తక్కువ రక్తపోటు వల్ల కళ్ళుతిరగడం, నీరసం ఆవహించి పడుకోవాలనిపిస్తుంది. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత సాధారణ స్థితికి వస్తారు. చెవిలో హోరు (టినటస్) సమస్య ఉన్న వారికి కూడ వేళాపాల లేకుండా నిద్రవచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే థైరాయిడ్, ఇతర హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడ అతినిద్ర సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నాయి. పర్యావరణ, కాలుష్య సమస్యలు కూడ శరీరం, మనసుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. కొంతమందిలో షిఫ్ట్ మార్పుల సమస్యగా పరిగణమించవచ్చు. దీనివల్ల జీవ గడియారం దెబ్బతింటుంది. మత్తు పదార్థాలు నిద్రమాత్రలు, యాంటి హిస్టమిన్ లాంటి మందులు వాడే వారిలోను నిద్ర మత్తు కలుగుతుంది. అలాగే తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్ ఉన్న వారిలో అతినిద్ర లేదా నిద్ర పట్టకపోవడం జరుగవచ్చు. సాధారణంగా రోజులో తొమ్మిది గంటల కంటే ఎక్కువ నిద్రపోయే వారిలో డిప్రెషన్ లేదా ఏదైనా శారీరక లోపం ఉంటుంది. కాబట్టి ఒకసారి పూర్తి పరీక్షలు చేసుకుంటే కాని సమస్య అర్థం కాదు. ఇక మీ విషయానికి వస్తే మీరు శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉన్నారని భావించాలి. ఏదైనా అనుమానం ఉంటే డాక్టరు ఇతర పరీక్షలు చేయించుకోమని సలహా ఇచ్చేవారు. కాబట్టి మీరు మానసిక సమస్యల కోణంలో ఆలోచించండి. మీరు చేస్తున్న ఉద్యోగం పట్ల అసంతృప్తితో ఉన్నారా? అధికంగా పనిచేయవలసి వస్తోందా? దీనివల్ల ఒత్తడికి గురవుతున్నారా విశ్లేషించుకోండి. అలాగే గ్రూప్ ఒన్ పరీక్షల పట్ల ఆందోళన చెంది ఒత్తిడి పెంచుకుంటున్నారా అన్నది పరిశీలించండి. ఉద్యోగం, పెళ్ళి ఆలస్యం కావడం లాంటి అంశాల వల్ల అంతర్లీనంగా డిప్రెషన్‌కు గురి అవుతున్నారేమో పరిశీలించండి. ముందు సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. తరువాత అవసరం అనిపిస్తే సైకియాట్రిస్టును కలవవచ్చు. ❑

**వ్యథ**

# ముత్యాల ముగ్గు



21 చుక్కలు1 వచ్చేవరకు సరిచుక్క



జె. శివాని
హైద్రాబాద్



21 చుక్కలు 1 వచ్చేవరకు సరి చుక్క



కామిడి శ్రీదేవిరెడ్డి
పరకాల, వరంగల్

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# 153 పరుగులకే భారత్ ఆలౌట్

## రెండో టెస్ట్‌లో చెలరేగిన భారత్ పేసర్లు

ఆట



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 34.5 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌట్ అయింది. ఈక్రమంలో భారత్ 98 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 55 పరుగులకేచేతులెత్తేసిన సంగతి తెలిసిందే. టీ విరామసమయానికి 111/4 స్కోరుతో నిలిచిన టీమిండియా చివరి సెషన్‌లో అనూహ్యంగా కుప్పకూలింది. భారత్ తన చివరి ఆరువికెట్లను 11 బంతుల వ్యవధిలో 153 పరుగులవద్దనే కోల్పోవడం విశేషం. లుంగి ఎంగిడి, రబాడ వరుసగా వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పారు. ఎంగిడి ఒకే ఓవర్‌లో కెఎల్‌రాహుల్‌ను 8 పరుగులవద్ద, రవీంద్రజడేజా, జస్‌ప్రీత్ బుమ్రాలను పరుగులు లేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. రాహుల్ వికెట్‌కీపర్ వెరినేకు క్యాచ్ ఇవ్వగా జడేజా, బుమ్రా స్లిప్‌లో మార్కో జాన్‌సెన్‌కు చిక్కారు. రబాడా వేసిన తర్వాతి ఓ వర్‌లో కోహ్లీ 46 పరుగులుచేసాడు. 59 బంతుల్లో ఆరుఫోర్లు ఒకసిక్స్‌చేసి మార్క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. అదే ఓవర్‌లో సిరాజ్ పరుగులు లేకుండా రనౌట్ అయ్యాడు. ప్రసిద్‌కృష్ణ చివరి వికెట్‌గా క్రీజును వీడాడు. భారత బ్యాటర్లలో కోహ్లీతోపాటురోహిత్‌శర్మ 39 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 36 పరుగులుచేసాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా, ఎంగిడి, నంద్రీ బర్గర్ మూడేసి వికెట్లుతీసారు. కాగా ఆతిథ్య జట్టు 55 పరుగులకే చేతులెత్తేసింది. 135ఏళ్ల కిందటి చెత్తరికార్డును తిరగరాసుకుంది. 1889లో ఇంగ్లండ్‌పై 84 పరుగులు తర్వాత స్వదేశంలో టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేస్తూ స్వల్ప స్కోర్‌చేసిన ఘనత దక్షిణాఫ్రికాదే. భారత్‌పేసర్లు మహనమద్‌సిరాజ్ వికెట్ల పరంపరను కొనసాగించారు. ముకేష్‌కుమార్, జస్ప్రీత్ బుమ్రా నిప్పులు చెరుగుతూ టెస్ట్‌క్రికెట్‌ను అవమానించినందుకు సఫారీలపై ప్రతీకారం తీర్చుకున్నారు. భారతపేస్‌త్రయం ధాటికి సఫారీలు లంచ్‌విరామంలోపే కుప్పకూలారు. ఇప్పటివరకూ పటిష్టంగా కనిపించిన సౌతాఫ్రికా టెస్ట్‌లను అవమానించిన తర్వాత ఇలా కుప్పకూలడంతో టెస్ట్‌క్రికెట్ ఫ్యాన్స్ ఆనందంతో ఉన్నారు. టెస్ట్‌లంటే గౌరవం లేనివారికి లాంటి శాస్తి జరగాల్సిందేనని చురకలువేసారు. తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే ఆలౌట్ చేసిన తర్వాత భారత్ 153 పరుగులకు ఆలౌట్ అయింది.



## టీమిండియా చెత్తరికార్డు

### ఆరుగురు బ్యాటర్లు డకౌట్

**కేప్‌టౌన్:** ప్రొటీస్‌జట్టుతోజరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా చెత్తరికార్డు నమోదుచేసింది. ఆరుగురు బ్యాటర్లు ఒకే టెస్ట్‌లో డకౌట్ కావడంతో 153 పరుగులకే టీమిండియా ఆలౌట్ అయింది. పేస్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై బౌలర్లు చెలరేగడంతో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. కగిసో రబాడా 3/38, లుంగి ఎంగిడి 3/30, సంద్రే బర్గర్ 3/42 మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు. టీమిండియాలో కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46 చేస్తే శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36 చేసాడు. రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 రెండంకెల స్కోరుచేసాడు. మిగిలినవారంతాకూడా దారుణంగా విఫలం అయానయరు. కెఎల్‌రాహుల్ ఒక్కడే ఎనిమిది పరుగులుచేసాడు. మిగిలిన వారంతా కూడా ఖాతా తెరవలేదు. మొత్తం ఆరుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. 153పరుగులతో పటిష్టంగానేకనిపించిన భారత్ తర్వా 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లునష్టపోయింది. ఇలా ఒకేస్కోర్‌వద్ద ఆరువికెట్లు కోల్పోవడం ఇదే మొదటిసారి. వీరిలో రవీంద్రజడేజా, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలు అసలు ఖాతా తెరవలేకపోయారు.

## బిగ్‌బాష్ లీగ్‌లో లారీ ఇవాన్స్ తూఫాన్!



**లండన్:** బిగ్‌బాష్ లీగ్ 2023-24లో మరో మెరుపు ఇన్నింగ్స్ నమోదయింది. అడిలైడ్ స్ట్రైకర్స్‌తో ఈరోజు జరిగిన మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ ఆటగాడు లారీ ఇవాన్స్ సుడిగాలిఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 289 బంతులు ఎదుర్కొన్న ఈవాన్స్ ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో అజేయమైన 85 పరుగులుచేసాడు. ఇవాన్స్ తన అర్థసెంచరీని కేవలం 18 బంతుల్లోనే పూర్తిచేసాడు. బిబిఎల్‌లో పెర్త్ స్కార్చర్స్ తరపున ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ కావడం విశేషం.ఇవాన్స్ విధ్వంసానికి తొలుత బ్యాటింగ్‌చేసిన స్కార్చర్స్ నిర్ణీత 20ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 211 పరుగులు భారీ స్కోర్‌చేసింది. ఈవాన్స్‌తోపాటు వైట్‌మాన్ 31, ఆరోన్ హార్డీ34, జోస్‌ఇంగ్లఇస్ 26లు ఒకమోస్తరు స్కోర్లుచేసారు. స్ట్రైకర్స్ బౌలర్లలో థార్టన్ ఓవర్టన్ తలో 2వికెట్లుతీసారు. తర్వాత భారీ లక్ష్యఛేదనలో స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ 74పరుగులు చేసాడు. షార్ట్ ఔట్ అయిన తర్వాత వరుసక్రమంలో జట్టు వికెట్లునష్టపోయింది. 19.2 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయి 42 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. లాన్స్ మోరిస్ ఐదు వికెట్లతో స్ట్రైకర్స్ పతనం శాసించాడు. జైరిచర్డ్సన్ రెండువికెట్లు, ఆండ్రూ టై రెండు వికెట్లు, బెహ్రెన్‌డబార్స్ ఒక వికెట్ తీసి స్ట్రైకర్స్‌ను దెబ్బతీసారు. స్ట్రైకర్స్ ఇన్నింగ్స్‌లో క్రిస్ లిన్27, థామస్ కెల్లీ29,చ ఆడమ్ హోస్ 13 పరుగులు మాత్రమే చేయలిగారు.



## కేప్‌టౌన్‌లో చెలరేగిన సిరాజ్

### 15 పరుగులిచ్చి 6 వికెట్లు డౌన్

**కేప్‌టౌన్:** కొత్తఏడాదిలో టీమిండియాకి అదిరే బోణీ దక్కింది. 2023లో ఆడిన చివరిటెస్టు మ్యాచ్‌లో చిత్తుగా ఓడించిన దక్షిణాఫ్రికాకు రెండో టెస్టు ఆటలో తొలిరోజే చుక్కలుచూపించింది. మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బంతులు వేయడంతో దక్షిణాఫ్రికాను 55 పరుగులకే ఆలౌట్‌చేసింది. కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా డీన్ ఎల్గార్ ఏమాత్రం సంకోచించకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత మ్యాచ్‌లో ఆడినట్లే భారీ స్కోరు టార్గెట్ అయినా టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ కకావికలంచేసాడు. ప్రొటీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూకట్టించాడు. రెండో ఓవర్‌లోనే ఎయిడెన్‌మార్క్రమ్‌ను ఔట్‌చేసాడు. తర్వాత మరో ఓవర్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. సిరాజ్‌తో జతకలిసిన బుమ్రాకూడా డెబ్యూ ప్లేయర్‌ట్రిస్టన్ స్టబ్స్‌ను మూడు పరుగులకే ఔట్‌చేసాడు. తర్వాత వెంటనే సిరాజ్ టోనీ డీజోర్జిని రెండుపరుగులవద్ద ఔట్‌చేయడంతో దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడిపోయింది. తర్వాత బెడింగ్ హామ్‌ను 12 పరుగులవదనద పెవిలియన్‌కు చేర్చాడు. మార్కోజాన్సెన్‌సైతం అదే ఓవర్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 16 ఓవర్లుముగిసేసరికి దక్షిణాఫ్రికా ఆరువికెట్లనష్టానికి 34 పరుగులుచేసింది. ఏకధాటిగా 9 ఓవర్లు వేసిన సిరాజ్ మొత్తంగా 15 పరుగులు ఇచ్చి ఆరువికెట్లుతీసాడు.

## జంతర్‌మంతర్‌లో ముగ్గురు రెజ్లర్లపై నిరసన




**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద అనూహ్యనిరసన మొదలైంది. తమ కెరీర్‌లోకీలకమైన ఒకేడాదినికోల్పోయామంటూ వందల సంఖ్యలో జూనియర్ రెజ్లర్లు ఆందోళనచేసారు. దిగ్గజ కుస్తీయోధులయిన భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేశ్‌పొగాట్లే కారణమని వారు ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, హరియాణా, ఢిల్లీకి చెందిన జూనియర్ రెజ్లర్లు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు చేరుకున్నారు. వారంతా పూనియా, సాక్షి, వినేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ముగ్గురు రెజ్లర్ల నుంచి మారెజ్లింగ్‌ను కాపాడండి అనియునైటడ్ వరల్డ్ రెజ్లింగ్‌ను అభ్యర్థిస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. ఏడాదిక్రితం స్టార్ రెజ్లర్లు ఇదే వేదిక వదనద నిరసనకు దిగారు. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలుచేస్తూ ఆందోళన చేపట్టారు. ఫలితంగా సమాఖ్య కార్యకలాపాలు తాత్కాలిక కమిటీచేతిలోకి వెళ్లిపోయాయి. బ్రిజ్‌భూషణ్ రెజ్లింగ్ రాజకీయాలకు దూరం అయ్యాడు. ఏడాది తర్వాత ఆముగ్గురిపై జూనియర్ రెజ్లర్లు ఇపుడు నిరసనకు దిగారు.



## టాప్ టెన్‌లోకి విరాట్ కోహ్లీ!

**దుబాయి:** ఐసిసి టెస్ట్‌ర్యాంకులు విడుదలచేసింది. భారత స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ టాప్10లోకి అడుగుపెట్టాడు. దాదాపు రెండేళ్ల తర్వాత తొలి పదిస్థానాల్లోకి రావడం విశేషం. చివరిసారిగా 2022మార్చిలో టాప్10లో ఉన్నాడు. ప్రస్తుతం విడుదలచేసిన ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమ్మిదోస్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38 పరుగులు రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులు చేయ దంతో నాలుగు స్థానాలను మెరుగుపరిచాడు. టాప్ పదిలో ఉన్న ఏకైకభారత బ్యాటర్ విరాట్‌కోహ్లీకావడం గమనార్హం. కెప్టెన్ రోహిత్‌శర్మ పదినుంచి 14వ ర్యాంకుకు పడిపోయాడు. గత సంవత్సరంనుంచి క్రికెట్‌కు దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 15వ స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాపై సెంచరీసాధించిన కెఎల్‌రాహుల్ 11 స్థానాలు మెరుగుపరుచుకుని 51వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక టెస్టు బౌలింగ్ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 872 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌పై తొలతి టెస్టులో ఐదు వికెట్లప్రదర్శనచేసిన దక్షిణానరఫికా పేసర్‌కగిసో రబాడా 854 రెండోస్థానానికి చేరాడు. పాక్‌పై అద్భుతప్రదర్శనచేసిన పాట్‌కమ్మిన్స్ 841 మూడోస్థానంలో ఉన్నాడు. టెస్టు క్రికెట్ ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా 774పాయింట్లుతో అగ్రస్థానంలో ఉండగా అశ్విన్ 348 పాయింట్లతో రెండోస్థానంలోకొనసాగుతున్నాడు. యువ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 291 పాయింట్లతోఐదోస్థానంలోకి వచ్చాడు.

## చమురు ధరల తగ్గింపు పుకార్లే: కేంద్ర మంత్రి క్లారిటీ

**న్యూఢిల్లీ, జనవరి 3:** సార్వత్రిక ఎన్నికల ముందు చమురు ధరలను కేంద్రం తగ్గిస్తుందంటూ వస్తున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. చమురు ధరల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారం అనేది పూర్తిగా ఊహాజనితమని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీ పేర్కొన్నారు. చమురు ధరల తగ్గింపుపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఎలాంటి చర్చలూ జరగలేదని బుధవారం విలేకరుల సమావేశంలో స్పష్టతనిచ్చారు. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, మరోవైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తుందంటూ వార్తలు వచ్చాయి. లీటరుకు రూ.6 మేర తగ్గే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఒకప్పటితో పోలిస్తే చమురు ధరలు గరిష్టాల నుంచి భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆ మేర వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ ప్రచారానికి పురీ చెక్ పెట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు



ఒడుదుడుకుల కారణంగా అటు అభివృద్ధి చెందిన పొరుగు దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగాయని అన్నారు. భారత్‌లో మాత్రం ధరలు స్థిరంగా ఉన్నాయని గుర్తుచేశారు. దక్షిణాసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-80 శాతం మేర పెరిగాయని, పశ్చిమ దేశాల్లోనూ ధరలు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో భారత్‌లో 2021 నవంబర్, 2022 మే నెలలో రెండుసార్లు చమురు ధరలు తగ్గాయని మంత్రి గుర్తు చేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు, ఎల్‌పిజి దిగుమతిదారుగా ఉందని పురీ చెప్పారు. ఎల్ఎన్‌జి దిగుమతి, రిఫైనరీ, ఆటోమొబైల్ మార్కెట్‌పరంగా నాలుగో స్థానంలో ఉందన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఎప్పటికప్పుడు చమురు ధరలు తీవ్రమైన ఒడుదుడుకులు ఎదుర్కొంటూ ఉంటాయని చెప్పారు. అలాంటి స్థితిలో ఏ ప్రభుత్వానికి అయినా చమురు ధరలు తగ్గించడం కష్టంతో కూడుకున్న వ్యవహార మన్నారు.

## సెబి దర్యాప్తులో జోక్యం చేసుకోలేం: అదానీ-హిండెన్ బర్గ్ కేసులో సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 3:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో అదానీ గ్రూపునకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్ నేతృత్వంలోని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ నివేదిక ఆధారంగా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి దర్యాప్తును అనుమానించలేమని బుధవారం కోర్టు వెల్లడించింది. ఈ మేరకు సెబి చేస్తోన్న దర్యాప్తులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ కేసు విచారణను సెబి నుంచి సిట్‌కు బదిలీ చేయడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. మిగిలిన దర్యాప్తును మూడు నెలల్లోగా పూర్తి చేయాలని నియంత్రణ సంస్థను ఆదేశించింది. హిండెన్‌బర్గ్ వివాదానికి సంబంధించి 24 కేసుల్లో 22 కేసుల విచారణను సెబి పూర్తి చేసింది. మిగతా రెండు కేసుల్లో మూడు నెలల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీం ఆదేశాలు జారీచేసింది. అలాగే షార్టింగ్ విషయంలో హిండెన్‌బర్గ్ మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందా? లేదా? అని తనిఖీ చేయాలని ప్రభుత్వాన్ని, సెబిని ఆదేశించింది. 'వార్తా పత్రికలు, థర్డ్ పార్టీ నివేదిక ఆధారంగా సెబీని ప్రశ్నించలేం. వాటిని ఇన్‌పుట్స్‌గా పరిగణించవచ్చు. సెబి దర్యాప్తును అనుమానించడానికి అవి ఆధారాలు కావు అని కోర్టు వ్యాఖ్యానించింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం విదితమే. దీనికి సంబంధించి దాఖలన పలు పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, నాలుగు పిటిషన్లపై తీర్పును వెలువరించింది. తీర్పుపై అదానీ గ్రూప్ స్పందించింది. చివరకు సత్యమే గెలిచిందంటూ చైర్మన్ గౌతమ్ అదానీ సంతోషం వ్యస్తం చేశారు. అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గ్రూప్‌లోని నమోదిత కంపెనీల షేర్ల విలువ బుధవారం గణనీయంగా పెరిగింది. అత్యధికంగా అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు ధర ఓ దశలో 18శాతం వరకు లాభపడింది. గ్రూప్‌లోని ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9శాతానికిపైగా పుంజుకుంది. ఈ ఒక్కరోజు 10 నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఓ దశలో రూ.1.18లక్షల కోట్ల వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

## భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్యం భేష్: గోల్డ్‌మన్ శాక్స్

**ముంబై, జనవరి 3:** భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్య పరిస్థితులు పటిష్ఠంగా ఉన్నాయని వాల్‌స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. మార్చితో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్) ఒక శాతానికి పరిమితం అయ్యే అవకాశాలు, దేశంలోకి భారీగా విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారకద్రవ్య నిల్వలు, తక్కువ స్థాయి రుణభారం తమ అంచనాలకు కారణంగా పేర్కొంది. ఆయా అంశాల నేపథ్యంలో చెల్లింపుల సమతౌల్య మిగులు 39బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఐదుసార్లు అమెరికా ఫెడ్ ఫండ్ రేటును తగ్గించే అవకాశం ఉందని అంచనా. ఇది డాలర్ బలహీనతకు దారితీస్తుంది. దేశీయ విదేశీ సమతౌల్య పరిస్థితులకు ఇది మంచి పరిణామం. పలు సానుకూల అంశాల నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం భారత్ క్యాడ్ అంచనాను ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చే విదేశీ మారకద్రవ్యం-దేశం నుంచి వెళ్లే విదేశీ మారకద్రవ్యం విలువల మధ్య నికర వ్యత్యాసం క్రితం 1.3శాతం నుంచి 1 శాతానికి తగ్గిస్తున్నాం. 2024-25 అంచనాలను 1.9శాతం నుంచి 1.3శాతానికి తగ్గిస్తున్నాం. 2024లో క్రూడ్ బ్యారల్ ఆయిల్ 90డాలర్ల పైన ఉంటుందన్న తొలి అంచనాలను 81 డాలర్లకు తగ్గిస్తున్నాం. 2023 జనవరి-నవంబరు కాలంలో చమురు దిగుమతుల విలువ 164 బిలియన్ డాలర్లు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 189 బిలియన్ డాలర్లు. తాజా సమీక్షాకాలంలో క్రూడాయిల్ ధరలు 18శాతం తక్కువగా ఉండడం విశేషం. సేవల ఎగుమతులు కూడా క్రితం అంచనాల కన్నా ఎంతో బాగున్నాయి. ఆయా అంశాలు ఎకానమీ విదేశీ చెల్లింపుల పటిష్టతకు దోహదపడే అంశాలు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సరళతర ద్రవ్య విధానానికి శ్రీకారం చుట్టినప్పుడు, భారత్‌లోని బలమైన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో ప్రవాహాలు జరుగుతాయి. జూన్ 2024 నుంచి జెపి మోర్గాన్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ ఇండెక్స్‌లో బాండ్‌లు చేర్చినందున, బలమైన రుణ ప్రవాహాలకూ అవకాశం ఉంది. ప్రాంతీయ సప్లై చైన్ వైవిధ్యం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగుతుంది. దీని వల్ల దేశంలోకి అధిక విదేశీ ప్రత్యక్ష ప్రవాహాలు కొనసాగుతాయి. బంగారం దిగుమతులు 2022-23లో 37 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో 44 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. నవంబరు వరకూ ఈ విలువ 39.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే క్రూడాయిల్ ధరలు తగ్గుదల, సేవల ఎగుమతుల కారణంగా బంగారం దిగుమతుల భారం సర్దుబాటు కానుంది. మొత్తంగా ఎగుమతుల పరిస్థితులు స్థిరంగా ఉండే వీలుంది. చమురు, బంగారం యేతర దిగుమతులు మునుపటి అంచనాల కంటే స్వల్పంగా ఎక్కువగానే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్రాల దిగుమతుల ఇందులో ప్రధానమైనవి. భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. కొవిడ్‌కు ముందు కన్నా పరిస్థితి మెరుగుపడింది. 550 బిలియన్ డాలర్ల పైగా 10 సంవత్సరాల కనిష్టస్థాయి



లో దేశీయ విదేశీ నిల్వలు కొనసాగడం హర్షణీయ పరిణామం. రూపాయితక్కువ అస్థిరతఉన్న కరెన్సీగా భావించవచ్చు. అయితే 'గోల్డిలాక్స్' పరిస్థితులు ఉన్నప్పటికీ, రూపాయి పలు ఆసియా కరెన్సీలతో పోలిస్తే దిగువ స్థాయి పనితీరును ప్రదర్శించే అవకాశం ఉంది. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో డాలర్‌లో రూపాయి మారకపు విలువ 83-82 శ్రేణిలో ఉండే అవకాశం ఉంది.

## వాణిజ్యం

## శ్రీ బాలాజీ వాల్వ్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జనవరి 3:** శ్రీ బాలాజీ వాల్వ్ కాంపోనెంట్స్ సంస్థ కొత్త సంవత్సరంలో వచ్చిన ఎస్ఎంఇ ఐపిఒ బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. దీంతో ఇన్వెస్టర్లకు విపరీతమైన రాబడులను అందించింది. షేర్లు బిఎస్ఇలో 90శాతం ప్రీమియం ధరతో రూ.190 వద్ద జాబితాఅయింది. అయితే లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్ ధర రూ.199.50కి చేరుకుంది. దీంతో పెట్టుబడిదారులు డబ్బు కొన్ని క్షణాల్లోనే 100శాతం లాభాన్ని అందించింది. బిఎస్ఇఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒను కంపెనీ గరిష్ట ప్రైస్ బ్యాండ్ దర రూ.100 వద్ద అలాట్ చేసింది. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ డిసెంబరు 27న తెరవబడి డిసెంబరు 29న ముగిసింది. ఈక్రమంలో బుధవారం బిఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో షేర్లు జాబితా అయ్యాయి. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, రిటైల్ కేటగిరీలో 169.95 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 70.04 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగంలో 799.70రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ నుంచి రూ.21.60 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేసింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, అదనపు ప్లాంట్ యంత్రాల ఏర్పాటు కోసం ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోంది.

## మస్క్ టేకోవర్‌పై వొడాఫోన్ క్లారిటీ

**వాషింగ్టన్, జనవరి 3:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా సంస్థలో వాటాను కొనుగోలు చేస్తుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలు, క్లిప్‌లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దాంతో టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా స్పందించింది. స్టార్‌లింగ్ తమ కంపెనీలో వాటా కొనుగోలు చేయడానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగడం లేదని టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. వాటా కొనుగోలుకు అవకాశం ఉందంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. తాము కంపెనీకి సంబంధించిన అన్ని వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియచేస్తామని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు నమ్మకూడదని చెప్పింది. ఏ సమాచారమైన అధికారిక వెబ్‌సైట్‌లో సరిచేసుకోవాలని తెలిపింది.



దేశంలో తొలిసారి టెలికం రంగంలో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ వొడాఫోన్ ఐడియాతో జతకట్టవచ్చనే ప్రచారం వల్ల విఐ షేర్లు ఇటీవల భారీగా ర్యాలీ అయ్యాయి. స్టార్‌లింక్ భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వీలుగా ప్రభుత్వం విఐలో తన 33.1 శాతం వాటాను మస్క్‌కు విక్రయించవచ్చని ఊహాగానాలు వచ్చాయి. మస్క్ వచ్చే వారం వైబ్రెంట్ గుజరాత్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు భారత్ రానున్న నేపథ్యంలో ఈ వార్తలకు ప్రాధాన్యం సంతరించుకుంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. మరోవైపు సుప్రీం తీర్పు నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు పుంజుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.88 పాయింట్లు నష్టపోయి 71,356.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 148.45 పాయింట్లు నష్టపోయి 21,517.35 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు స్వల్పంగా పుంజుకున్నాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. బ్యారెల్ బ్రెంట్‌చమురు ధర 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు 11శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2.45శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 6.08శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 1.53శాతం, అదానీ పవర్ 4.99శాతం, అదానీ విల్మర్ 4.02శాతం, అంబుజా సిమెంట్ 0.76శాతం లాభపడ్డాయి. ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ చేపట్టే యోచనలో ఉంది. జనవరి 8న జరిగే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు బజాజ్ ఆటో తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బైబ్యాక్ ప్రతిపాదన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఒకే రోజు రూ.302 చొప్పున లాభంతో రూ.6,968 వద్ద స్థిరపడ్డాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.